# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

23.9.2025 మంగళవారం Tuesday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 99 | పేజీలు : 12 Pages : 12 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana



రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింద నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.



9119949944

7897222788 - 7897222789


# జాప్యం చేయొద్దు

- రహదారుల నిర్మాణానికి భూసేకరణ
- రహదారుల నిర్మాణంపై రైతులకు వివరించాలి
- రైతులకు తక్షణమే పరిహారం అందేలా చేయాలి
- చిన్నచిన్న కారణాలతో పనులు ఆసల్యం కారాదు
- ఉన్నత స్థాయి సమీక్షలో సీఎం రేవంత్



**హైదరాబాద్, సెప్టెంబర్ 22:** తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ, పరిహారం పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. భూ సేకరణ విషయంలో మానవీయ కోణంలో వ్యవరించాలని.. అదే సమయంలోరహదారుల నిర్మాణంతో కలిగే లాభాలను రైతులకు వివరించి ప్రక్రియను వేగవంతంచేయాలని కలెక్టర్లను సీఎం ఆదేశించారు. ఆర్బిట్రేషన్ కేసులను త్వరగాపరిష్కరించాలని సూచించారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణం.. అనుమతుల జారీ, నూతన ప్రతిపాదనలకు ఆమోదం తదితర అంశాలపైప్రత్యేక దృష్టి సారించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ), జాతీయ రహదారుల విభాగం (ఎన్‌హెచ్), జాతీయ రహదారులు, రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ (మోర్త్), రహదారులు, భవనాల శాఖ, అటవీ శాఖ అధికారులతోసచివాలయంలో సోమవారం సమీక్ష నిర్వహించారు. జాతీయ రహదారులకునెంబర్ల కేటాయింపు... సూత్రపాయ అంగీకారం తెలుపుతున్నా..

మిగతా 2 లో



## నగరంలో మరోమారు కుంభవృష్టి

- భారీ వర్షంతో తల్లడిల్లిచన రాజధాని
- భారీ వర్షంతో రోడ్లపైనిలిచిన వాననీరు
- పలుచోట్ల ట్రాఫిక్ ఇబ్బందులు

02



## కేటీఆర్‌కు బండి కౌంటర్

ఫోన్ ట్యాపింగ్ నిందితుల వాంగ్మూలం ఆధారంగా ఆరోపణలు క్షమాపణలు చెప్పడం కూడా అనవసరం

.. వివరాలు 2లో

## తెలంగాణ సాధనలో సింగరేణిది ప్రత్యేక పాత్ర

- బొగ్గు ఉత్పత్తిని ఆపి నాటి ప్రభుత్వంపై ఒత్తిడి
- బోనస్ ప్రకటన సందర్భంగా సీఎం వెల్లడి

02



## వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక వెండింగ్ జోన్స్

- వీధి దీపాలకు సోలార్ విద్యుత్ వినియోగం
- చెరువుల వద్ద సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు

02

## స్థానిక ఎన్నికలు బహిష్కరించండి

- నిర్వాసితులు పోరాటం చేయాలి
- ట్రిపుల్ ఆర్ బాధితులకు కేటీఆర్‌పిలుపు



ట్రిపుల్ ఆర్ కారణంగా అన్యాయం జరిగితే నిలదీయాలని, స్థానిక ఎన్నికలను బహిష్కరించాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు.

03





## మావోయిస్టులకు బిగ్ షాక్

ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌లో తెలంగాణకు చెందిన ఇద్దరు కీలక నేతలు హతం

.. వివరాలు 2లో

## ఆక్రమణల తొలగింపులో వెనక్కి తగ్గం

- ఆక్రమణల నుంచి మొత్తం 923 ఎకరాల రక్షణ
- హైడ్రాకమిషనర్ రంగనాథ్ వెల్లడి



ఆక్రమణలను తొలగించడంలో వెనక్కి తగ్గేది లేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ మరోమారు స్పష్టం చేశారు. ఇప్పటివరకు మొత్తం 923 ఎకరాలను ఆక్రమణల నుంచి రక్షించామని హైడ్రా (ఐ÷ూసశ) కమిషనర్ రంగనాథ్ తెలిపారు. హైదరాబాద్‌లో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సుమారు రూ.50 వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములు రక్షించినట్లు- తెలిపారు.

.. వివరాలు 2లో



## సమ్మక్కసాగర్ ప్రాజెక్ట్‌కు ఛత్తీస్‌గఢ్ సుముఖత

- నీటమునిగే భూమికి పరిహారం చెల్లింపునకు ఉత్తమ్ అంగీకారం

.. వివరాలు 2లో

## పేదలను రోడ్డున పడేస్తారా

- దమ్ముంటే బిల్డర్లు.. నాయకులు ఆక్రమణలు కూల్చండి
- ఇందిరమ్మ రాజ్యం అంటూ పేదల గూడును కూలుస్తారా
- పేదల జోలికి వస్తే మాడి మసి అవుతారు జాగ్రత్త
- గాజుల రామారంలో పర్యటించి బాధితులను పరామర్శించిన ఈటెల

03





## నళినికి అండగా ఉంటాం

రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ డీఎస్పీని యాదాద్రిభువనగిరి కలెక్టర్ హనుమంత రావు కలిశారు. నళినిని కలెక్టర్ కలిసి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సాయం కావాలన్నా..ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్టు కలెక్టర్ ఆమెకు వివరించారు.

03



## స్వదేశీ ఉత్పత్తులు వాడండి

దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహిద్దాం.. ప్రజలకు మోడీ బహిరంగ లేఖ

04



## కెనెడాలో ఖలిస్తానీ ఉగ్రవాది అరెస్ట్

పన్నూకు అత్యంత సన్నిహితుడుగా పేరు గోసల్ కెనడాలో ఎస్ఎఫ్‌జే కార్యకలాపాలు

04

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు...





# నళినికి అండగా ఉంటాం

## సీఎం రేవంత్ ఆదేశాలతో కలెక్టర్ పరామర్శ

**హైదరాబాద్,సెప్టెంబర్ 22:** మాజీ డీఎస్పీ నళిని తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు సోషల్ మీడియా ద్వారా వెల్లడించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావును నళిని ఇంటికి పంపించారు. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ డీఎస్పీని యాదాద్రిభువనగిరి కలెక్టర్ హనుమంతరావు కలిశారు. నళినిని కలెక్టర్ కలిసి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సాయం కావాలన్నా..ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్టు– కలెక్టర్ ఆమెకు వివరించారు. సర్వీసు ఇష్యూలు ఏం ఉన్నా నిబంధనల మేరకు త్వరలోనే పరిష్కరిస్తామన్న సీఎం సందేశాన్ని నళినికి తెలియజేశారు కలెక్టర్ హనుమంతరావు. సోషల్ మీడియా పోస్టులో నళిని ఇలా రాసుకొచ్చారు.. ఒక అధికారిణిగా, ఉద్యమకారిణిగా, రాజకీయవేత్తగా, ఆయుర్వేద ఆరోగ్య సేవిక గా, ఆధ్యాత్మిక వేత్తగా సాగిన నా జీవితం ముగియబోతోంది. నాఆరోగ్య పరిస్థితి నెల రోజులుగా సీరియస్‌గా ఉంది. ప్రస్తుతం క్రిటికల్ పొజిషన్ లో ఉన్నాను. మూడురోజుల నుండి నిద్ర లేదు. రాత్రంతా మహా మృత్యుంజయ మంత్రాన్ని జపిస్తూ గడుపుతున్నాను. ఎనిమిది ఏండ్ల క్రితం సోకిన విలక్షణ కీళ్ల జబ్బు గత రెండు నెలలుగా టైఫాయిడ్ , డెంగ్యూ, చికెన్ గున్యా వైరస్ల వల్ల తీవ్ర స్థాయికి చేరింది. కనకణం పేలిపోతున్నట్లు–, ఏ కీలుకా కీలు విరిచేసినట్లు నొప్పి. తట్టుకోలేక పోతున్నాను అంటూ తన బాధను వెల్లడించింది.

# సింగరేణి దసరా బొనాంజా

## కార్మికులకు 34శాతం బోనస్ ప్రకటించిన ప్రభుత్వం

## ఒక్కో కారమికుడికి రూ.1,95,610 చెల్లింపు

**హైదరాబాద్,సెప్టెంబర్22:** దసరా సందర్భంగా సింగరేణి కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు అందించింది. ముందుగానే బోనస్ ప్రకటించింది. లాభాల్లో 34 శాతం కార్మికులకు పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఒక్కో కార్మికుడికి బోనస్‌గా రూ. 1,95,610 ఇవ్వనున్నట్లు– తెలిపారు. హైదరాబాద్‌లో పలువురు మంత్రులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ మేరకు వెల్లడించారు. కాంట్రాక్ట్ కార్మికులకూ బోనస్ చెల్లిస్తామని భట్టి తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్ ఇవ్వడం దేశ చరిత్రలోనే తొలిసారని చెప్పారు. సింగరేణి సంస్థలోని 41వేల మంది శాశ్వత ఉద్యోగులకు మొత్తంగా రూ. 819 కోట్లు– బోనస్‌గా పంపిణీ చేస్తాం. 30వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులకూ రూ. 5,500 చొప్పున అందజేస్తాం. కోల్ ఇండియా నుంచి వచ్చే బోనస్‌ను దీపావళికి పంపిణీ చేస్తాం. భవిష్యత్‌లోనూ సింగరేణి కార్మికులకు అండగా ఉంటాం. జీఎస్టీ మార్పుల వల్ల రాష్ట్రాలు ఆదాయం కోల్పోతున్నాయి. కోల్పోతున్న ఆదాయాన్ని కేంద్రం భర్తీ చేయాలి. ఏకపక్షంగా నిర్ణయం తీసుకుని రాష్ట్రాలపై భారం వేయడం సరికాదు. వచ్చే ఐదేళ్లపాటు– కేంద్రం వయబులిటీ గ్యాప్ ఫండ్ ఇవ్వాలని రేవంత్‌రెడ్డి అన్నారు.

# ఆక్రమణల తొలగింపులో వెనక్కి తగ్గం

## ఆక్రమణల నుంచి మొత్తం 923 ఎకరాల రక్షణ


## హైడ్రాకమిషనర్ రంగనాథ్ వెల్లడి

**హైదరాబాద్, సెప్టెంబర్ 22:** ఆక్రమణలను తొలగించడంలో వెనక్కి తగ్గేది లేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ మరోమారు స్పష్టం చేశారు. ఇప్పటివరకు మొత్తం 923 ఎకరాలను ఆక్రమణల నుంచి రక్షించామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. హైదరాబాద్‌లో ఏర్పాటు– చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సుమారు రూ. 50 వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములు రక్షించినట్లు– తెలిపారు. హైదరాబాద్ నగరంలో దాదాపు 60 చెరువులు కనుమరుగయ్యాయని చెప్పారు. ఆరు చెరువులకు పూర్తిగా పునరుజ్జీవం కల్పించినట్లు– వివరించారు. గాజులరామారంలో కొందరు రౌడీషీటర్లు ప్రభుత్వ భూమిని ఆక్రమించారు. ఆదివారం అక్కడి ప్రభుత్వ భూమిలోని ఆక్రమణలనే తొలగించాం. ఇందులో నకిలీ పట్టాలు తీసుకుని నిర్మాణాలు చేపట్టారు. ప్రభుత్వ భూమిలోని 260 నిర్మాణాలను తొలగించాం. ప్రస్తుతం 51 డీఆర్ఎఫ్ బృందాలు ఉన్నాయి. త్వరలోనే 72కు పెంచుతాం. నగరంలో 150 మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీ–మ్స్ ఉన్నాయి. నాలాల వద్ద ఆక్రమణలు గుర్తించి తొలగిస్తున్నాం. వాటిలో పూడిక తొలగింపును ముమ్మరం చేశాం. వర్షం నీరు చెరువుల్లోకి వెళ్లే పరిస్థితి, నీరు నిల్వ చేసే పరిస్థితి లేదు. కాంక్రీ–టైజేషన్ వల్ల వర్షపు నీరు భూమిలోకి ఇంకడం లేదు. అధిక కాలుష్యం వల్ల నగరాల్లోనే వర్షాలు ఎక్కువగా కురుస్తున్నాయి. భవిష్యత్ అంతా యువతరానిదే కాబట్టి పార్కులు, చెరువుల గురించి జన్ జడ్ ఆలోచించాలని రంగనాథ్ సూచించారు.

### 26న బతుకమ్మ కుంట ప్రారంభం

హైదరాబాద్ అంబర్ పేటలోని బతుకమ్మ కుంటను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని హైడ్రా కమిషనర్ రంగనాథ్ చెప్పారు. సెప్టెంబర్ 26న బతుకమ్మ కుంటను ప్రారంభిస్తారని తెలిపారు. కోర్టు ఆదేశాల మేరకే చెరువును పునరుద్ధరిస్తున్నామని చెప్పిన ఆయన.. ఎక్కడా కోర్టులను దిక్కరించడం లేదని చెప్పారు.

# ఎన్‌కౌంటర్‌లో మరో ఇద్దరు అగ్రనేతల హతం



**రాయపూర్,సెప్టెంబర్22 :** ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో మరో ఎన్‌కౌంటర్ జరిగింది. ఇందులో ఇద్దరు అగ్రనేతలు హతమయ్యారు. ఎదురు కాల్పుల్లో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ– సభ్యులు ఇద్దరు మృతిచెందారు. మృతులను మావోయిస్టు కేంద్ర కమిటీ– సభ్యులు కట్టా రామచంద్రారెడ్డి అలియాస్ రాజు, కడారి సత్యానారాయణ రెడ్డి అలియాస్ కోసాగా గుర్తించారు. ఘటనా స్థలిలో ఏకే 47, ఆయుధాలు, పేలుడు పదార్థాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌ను బస్తర్ ఐజీ సుందర్ రాజ్ ధ్రువీకరించారు.

# జాప్యాన్ని సహించం

మొదటి పేజీ తరువాయి

తర్వాత ప్రక్రియలో ఆలస్యంపై ముఖ్యమంత్రి ఆరా తీశారు.. చిన్న చిన్నకారణాలతో పలురహదారుల పనుల్లో జాప్యం వాటిల్లుతుండడం సరికాదని.. వెంటనే ఆయా సమస్యలనుపరిష్కరించాలని సంబంధిత శాఖాధికారులకు సీఎం సూచించారు. భూ సేకరణను వేగవంతం చేసి పరిహారం తక్షణమే అందేలా చూడాలని సీఎం అధికారులను ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల పనులు వేగ వంతం చేయాలని సూచించారు. రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) నార్త్ నిర్మాణానికి సంబంధించి కేంద్రం లేవనెత్తిన పలు అంశాలపై ఆరా తీసారు. సందేహాలన్నింటిని ఒకేసారి పంపాలనిఅధికారులకు సూచించారు. ఆ అంశం పై తాము చర్చించుకున్నామని.. ఎటువంటి సందేహాలు లేవని, ఏవైనా ఉంటే వెంటనేపంపుతామని ఎన్‌హెచ్ఏఐ అధికారులు సీఎంకు తెలియజేశారు. ఆర్ఆర్ఆర్ నార్త్.. సౌత్‌ను రెండు వేర్వురు ప్రాజెక్టులుగా చూడవద్దని... సౌత్‌కు కూడా నార్త్‌కు ఇచ్చిన నెంబర్‌ను కొనసాగించాలని.. వెంటనే అనుమతులు మంజూరు చేసి ఏకకాలంలో రెండింటి పనులు ప్రారంభమయ్యేందుకు సహకరించాలని ఎన్‌హెచ్ఏఐ అధికారులకు సీఎం సూచించారు. అందుకు ఎన్‌హెచ్ఏఐ అధికారులు సుముఖతవ్యక్తం చేశారు. ఆర్ఆర్ఆర్ సౌత్ అలైన్‌మెంట్‌కు వెంటనే ఆమోద ముద్ర వేయాని సీఎం కోరారు. రహదారులకు సంబంధించి భూ సేకరణ.. పరిహారం పంపిణీలో జాప్యంపై ఆయా జిల్లాల కలెక్టర్లను వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. పలుచోట్ల కోర్టు కేసులు పెండింగ్‌లో ఉన్నాయని కలెక్టర్లు ముఖ్యమంత్రిౌేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. అన్ని జిల్లాల్లో ఉన్న కేసులన్నింటిపై నివేదిక రూపొందించి వారంలోపు అడ్వకేట్ జనరల్‌తో చర్చించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. పరిహారం పంపిణీలో ఆలస్యంపై సీఎం ప్రశ్నించగా, కాలా నుంచి నిధుల విడుదలలో జాప్యం ఉందని కలెక్టర్లు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయమై ఎన్‌హెచ్ఏఐ అధికారులు స్పందిస్తూ జాబితాలు అప్‌లోడ్ అయిన వెంటనే నిధులు విడుదల చేస్తున్నామని, కలెక్టర్లు ఆ పనులు త్వరగా చేయాలన్నారు. ఈ విషయంలో ఏమాత్రం జాప్యాన్ని సహించమని సీఎం కలెక్టర్లను హెచ్చరించారు. భూ సేకరణలో ఆర్బిట్రేషన్ కేసులు పెండింగ్‌లో ఉంచడం సరికాదని.. వెంటనే వాటిని పూర్తి చేయడంతో పాటు కాలాకుజాబితాలను అప్‌లోడ్ చేయాలని కలెక్టర్లను సీఎం ఆదేశించారు. భూసేకరణ, పరిహారం పంపిణీని అక్టోబరు నెలాఖరుకు కచ్చితంగా పూర్తి చేయాల్సిందేనని సీఎం కలెక్టర్లను ఆదేశించారు. భూ సేకరణ, పరిహారంనిర్ణయం, పంపిణీ విషయంలో అలసత్వం చూపే కలెక్టర్లు, ఆర్డీవోలు, తహశీల్దార్లపై వేటు వేస్తామని సీఎం హెచ్చరించారు. జాతీయ రహదారుల నిర్మాణంలో అటవీ, పర్యావరణ శాఖ పెడుతున్న కొర్రీలపైనా సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. 2002 నుంచి 2022వరకు రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో అటవీ, పర్యావరణ నిబంధనలను ఉల్లంఘించారని... దాంతో ప్రస్తుతం అనుమతులు ఇవ్వడం లేదని ఫారెస్ట్ సౌత్ రీజియన్ ఐజీ త్రినాధ్ కుమార్ తెలిపారు. దానిపై ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి అసహనంవ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో పని చేసిన అధికారులు ఇప్పుడు లేరన్నారు. ఉల్లంఘనలకు సంబంధించి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. అవసరమైనచోట ప్రత్యామ్నాయ భూమిని అటవీ పెంపకానికి ఇస్తామని సీఎం తెలిపారు. ఈ విషయంలోఅవసరమైతే జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్యాదవ్‌లతో తాను స్వయంగా భేటీ అవుతానని సీఎం తెలిపారు. వన్యప్రాణులు లేని అటవీ ప్రాంతాల్లోనూ వన్య ప్రాణుల చట్టంఅమలుచేస్తున్నారని సీఎం అన్నారు. సమావేశంలో రాష్ట్ర ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డివెంకట్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేంనరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీలు వి. శేషాద్రి, కె.ఎస్. శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రిఓఎస్డీ వేముల శ్రీనివాసులు, ఆర్ అండ్ బీ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్, రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శివినయ్ కుమార్ రజావత్, ఎన్‌హెచ్ఏఐ సభ్యుడు (ప్రాజెక్ట్స్) అనిల్ చౌదరి, మోర్త్ రీజినల్ ఆఫీసర్ కృష్ణ ప్రసాద్, ఎన్‌హెచ్ఏఐ రీజినల్ ఆఫీసర్ వశంకర్, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, అటవీ, పర్యావరణ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీం తదితరులు పాల్గొన్నారు.



# వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక వెండింగ్ జోన్స్

## వీధి దీపాలకు సోలార్ విద్యుత్ వినియోగం

## చెరువుల వద్ద పైలట్ ప్రాజెక్టుగా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు

## అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి సూచన

హైదరాబాద్,సెప్టెంబర్ 22: వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక వెండింగ్ జోన్స్‌ను ఏర్పాటు చేయాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులకు దిశానిర్దేశం చేశారు. మల్టీ స్టోరేజ్ బిల్డింగ్స్, ఫైర్ సేఫ్టీ అంశాలపై పలు సూచనలు చేశారు ముఖ్యమంత్రి. వీధి దీపాలకు సోలార్ విద్యుత్ వినియోగం, కొత్తగా పునరుద్ధరిస్తున్న చెరువుల వద్ద పైలట్ ప్రాజెక్టుగా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు అంశాన్ని పరిశీలించాలని సీఎం సూచించారు. తెలంగాణ రైజింగ్ కోర్ అర్బన్ ఏరియా అభివృద్ధిపై సంబంధిత అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రతిపాదనలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి అధికారులు తీసుకువచ్చారు . ఐదు ప్రధాన అంశాల ప్రాతిపదికన అభివృద్ధి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. కోర్ అర్బన్ రీజియన్‌లో వీధుల ఆధునీకరణ, సుందరీకరణ చేపట్టాలని మార్గనిర్దేశర చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు– చేయాలని సూచించారు ముఖ్యమంత్రి. విద్యుత్ సబ్ స్టేషన్ల అప్ గ్రేడేషన్‌తో పాటు–, విచ్చలవిడిగా ఉన్న ట్రాన్స్ ఫార్మర్లను స్ట్రీమ్ లైన్ చేసి రీలొకేట్ చేయాలని దిశానిర్దేశం చేశారు సీఎం. మంచినీటి, మురుగునీటి వ్యవస్థపై నిర్వహణ వేర్వేరుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనుమతుల విషయంలో వివిధ విభాగాల మధ్య సమన్వయం ఉండేలా చూసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.



# తెలంగాణ సాధనలో సింగరేణిది ప్రత్యేక పాత్ర

## బొగ్గు ఉత్పత్తిని ఆపి నాటి ప్రభుత్వంపై ఒత్తిడి

## బోనస్ ప్రకటన సందర్భంగా సీఎం వెల్లడి

**హైదరాబాద్, సెప్టెంబర్ 22:** తెలంగాణ సాధనలో సింగరేణి కార్మికులు ప్రత్యేక పాత్ర పోషించారని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. సింగరేణి కార్మికుల భాగస్వామ్యాన్ని ప్రభుత్వం ఎప్పటికి గుర్తుంచు కుంటుందని అన్నారు. సింగరేణి కార్మికులకు గుడ్ న్యూస్ చెప్పింది ప్రభుత్వం. దసరా సందర్భంగా సింగరేణి కార్మికులకు బోనస్ ప్రకటించింది సర్కార్. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మూతపడుతుం దన్న దశలో సింగరేణిని కాకా వెంకటస్వామి ఆదుకున్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమం ఉధృతంగా సాగుతున్న సమయంలో బొగ్గు ఉత్పత్తి మొత్తని స్తంభింపచేసి అప్పటి ప్రభుత్వాల మీద ఒత్తిడి తెచ్చినట్లు గుర్తు చేశారు. దేశంలో వెలుగులు విరాజిల్లుతున్నాయంటే.. సింగరేణి కార్మికులు ఉత్పత్తి చేసిన బొగ్గు కారణమని అన్నారు సీఎం రేవంత్. నిరంతరం కష్టపడి రాష్ట్ర ఆదాయంలో, దేశ ఆదాయంలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులను సంస్థకు వచ్చిన లాభాల్లో భాగస్వామ్యం చేస్తోందని అన్నారు. ఒకప్పుడు సింగరేణి సంస్థ నష్టాల్లో కూరుకుపోయి మూతపడే దశలో ఉన్నప్పుడు కాకా వెంకటస్వామి కేంద్రంతో మాట్లాడి సంస్థను ఆదుకున్నారని అన్నారు. అప్పటి నుంచి వెనక్కి తిరిగి చూడకుండా లాభాల్లో నడుస్తుందని అన్నారు సీఎం రేవంత్.ఇప్పుడు సంస్థకు వచ్చిన లాభాల్లో కార్మికులకు వాటా ఇస్తూనే.. కార్మికుల భవిష్యత్తు కోసం చర్యలు చేపట్టామని అన్నారు. కార్మికులకు పండగ బోనస్ తో పాటు– భవిష్యత్ పెట్టు–బడుల కోసం కూడా నిధులు కేటాయిస్తున్నామని అన్నారు. కాంట్రాక్టు కార్మికులకు కూడా పండగ బోనస్ ఇస్తున్నామని తెలిపారు సీఎం రేవంత్. సింగరేణి సంస్థ కార్పొరేట్ సంస్థలతో పోటీ పడి ఎదగాలని ఆకాంక్షించారు సీఎం రేవంత్.



# సమ్మక్కసాగర్ ప్రాజెక్ట్‌కు సుముఖత

## నీటమునిగే భూమికి పరిహారం చెల్లింపునకు ఉత్తమ్ అంగీకారం

**రాయ్‌పూర్,సెప్టెంబర్ 22:** తెలంగాణ రాష్ట్రంలోని సమ్మక్కసాగర్ ప్రాజెక్ట్‌కు ఎన్‌ఓసీ ఇచ్చేందుకు ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం ముందుకు వచ్చింది. రాయ్‌పూర్‌లో సీఎం విష్ణు దేవ్ సాయిని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ కలిశారు. నీట మునిగే భూభాగం పరిహారం భరించేందుకు తెలంగాణ అంగీకారం తెలిపింది. ములుగు జిల్లాలో 6.7 టీఎంసీ సామర్థ్యంతో ఈ సమ్మక్క సాగర్ డ్యామ్ నిర్మాణం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్టు వల్ల నల్గొండ, వరంగల్‌లో తాగునీటి సమస్యలకు పరిష్కారం లభించనుంది. రామప్ప–పాఖాల లింక్ కెనాల్ కింద కొత్తగా 12,146 ఎకరాలకు నీరు అందుతుంది. వరంగల్, సూర్యాపేట, మహబూబాబాద్, జనగాం, ఖమ్మం జిల్లాలకు లబ్ధి చేకూరుతుంది. నల్గొండ, వరంగల్‌లో తాగునీటి సమస్యలకు సమ్మక్కసాగర్ పరిష్కారం దక్కుతుంది. 90 కిలోమీటర్ల టన్నెల్ నెట్‌వర్క్‌తో భారీ ఇంజనీరింగ్ డిజైన్ కింద మూడు పంప్‌హౌసులు, క్రాస్ డ్రెయినేజ్ వర్క్స్ ప్రాజెక్ట్‌లో భాగంగా నిర్మించ నున్నారు. ఛత్తీస్‌గఢ్‌లో 73 హెక్టార్ల భూభాగం నీట మునిగే అవకాశం ఉంది. పరిహారం, పునరావాసం భరించేందుకు తెలంగాణ సిద్ధం అని ఛత్తీస్ఘడ్ సిఎంకు మంత్రి ఉత్తమ్ హామీ ఇచ్చారు. ఐఐటీ ఖరగ్‌పూర్ సబ్‌మెర్జెన్స్ స్టడీ ఫైండింగ్స్ అమలు చేస్తామని ఉత్తమ్ తెలిపారు. ఎన్‌ఓసీ జారీకి ముందే అడ్వాన్స్ చెల్లింపులు ఇవ్వడానికి తెలంగాణ సిద్ధంగా ఉందన్నారు.

# కేటీఆర్ పరువు నష్టంపై బండి కౌంటర్ దాఖలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 22:** కేటీఆర్ వేసిన పరువు నష్టం దావాపై కేంద్రమంత్రి బండి సంజయ్ కౌంటర్ దాఖలు చేశారు. బండి సంజయ్ కుమార్ కౌంటర్ అఫిడవిట్‌లో పేర్కొన్న ప్రధాన అంశాలు.. తాను చేసిన వ్యాఖ్యలు ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టయిన నిందితులు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా ఉన్నాయని బండి పేర్కొన్నారు. కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యుల కోసం ఫోన్‌లు ట్యాప్ చేయబడ్డాయని నిందితులు ఒప్పుకున్నారని అఫిడవిట్‌లో తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో కేటీఆర్ పాత్ర గురించి తనకు తెలియదని బండి సంజయ్ పేర్కొన్నారు. కేటీఆర్ తెలంగాణను అత్యంత సంపన్న రాష్ట్రంగా మార్చారన్న పిటిషనర్ వాదనను ఆయన తోసిపుచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో వ్యవసాయం, విద్య, ఆరోగ్యం వంటి రంగాల్లో అవకతవకలు జరిగాయని బండి సంజయ్ ఆరోపించారు. ఈ కేసులో కోర్టు ఇంజంక్షన్ మంజూరు చేస్తే, అది వాక్ స్వాతంత్ర్యానికి భంగం కలిగిస్తుందని బండి సంజయ్ పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన కుమారుడు కేటీ–ఆర్ ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేసి ప్రతిపక్ష నాయకులు, న్యాయమూర్తులు, వ్యాపారవేత్తల ఫోన్‌లను ట్యాప్ చేయడానికి ఆదేశించారని బండి సంజయ్ ఆరోపించారు. కేటీ–ఆర్ కోరిన రూ. 10 కోట్లు– చెల్లించాల్సిన అవసరం లేదని బండి సంజయ్ అన్నారు. తాను చేసిన వ్యాఖ్యలు నిందితుల వాంగ్మూలం, ప్రభుత్వ పబ్లిక్ డాక్యుమెంట్ల ఆధారంగా ఉన్నందున క్షమాపణలు చెప్పడానికి కూడా నిరాకరించారు.

# పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు మరో ముగ్గురు సభ్యులు

**హైదరాబాద్, సెప్టెంబర్ 22:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు కొత్తగా మరో ముగ్గురు సభ్యులు నియమితులయ్యారు. సి. చంద్రకాంత్ రెడ్డి, ఐపీఎస్ అధికారి విశ్వప్రసాద్, ప్రొఫెసర్ ఎల్‌బి లక్ష్మీకాంత్ రాథోడ్‌ను టీజీపీఎస్సీ నూతన సభ్యులుగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వీరి నియామకానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపినట్లు సీఎస్ రామకృష్ణారావు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ముగ్గురు సభ్యులు ఆరేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగుతారని తెలిపారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..
మంగళవారం 23 సెప్టెంబర్ 2025 కరీంనగర్


# పేదల ఇళ్లను కూల్చి రోడ్డున పడేస్తారా

- దమ్ముంటే బిల్డర్లు...నాయకులు ఆక్రమణలు కూల్చండి
- పేదల ఇళ్లను కూల్చి వారిని రోడ్డున పడేస్తారా
- ఇందిరమ్మ రాజ్యం అంటూ పేదల గూడును కూలుస్తారా
- పేదల జోలికి వస్తే మాడి మసి అవుతారు జాగ్రత్త
- గాజుల రామారంలో పర్యటించి బాధితులను పరామర్శించిన ఈటెల



**మేడ్చల్, సెప్టెంబర్ 22:** హైడ్రా అధికారులకు దమ్ముంటే ప్రభుత్వ స్థలంలో బిల్డర్లు, నాయకుల ఆక్రమణలు తొలగించాలని బీజేపీ మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ సవాల్ విసిరారు. హైడ్రా అధికారులు పేదల ఇల్లు కూలగొట్టి వారి జీవితాలతో చెలగాటమాడవద్దని హితవు పలికారు. కూడు, గూడు, గుడ్డ ఇవ్వాలని రాజ్యాంగం చెప్పిందని.. కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం పేదల జోలికి రావడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న డబుల్ బెడ్ రూం ఏమోకానీ.. 40 ఏళ్లుగా ఇక్కడే బతుకుతున్న పేదల ఇళ్లు కూల్చారని ధ్వజమెత్తారు.గాజుల రామారంలో బ్రోకర్లు ఉంటే అరెస్ట్ చేయండి.. డబ్బులు రికవరీ చేయండి... కానీ పేదల జీవితాలతో ఆడుకోవద్దని కోరారు. పేదల మీద కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతాపం చూపొద్దని హితవు పలికారు. సోమవారం ఈటెల కూలిన ఇళ్లను పరిశీలించి బాధితులను పరామర్శించారు. బస్తీలన్నీ కలియ తిరిగి బాధితులతో మాట్లాడి ధైర్య చెప్పారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే బాధితులకు కరెంటు-, నీళ్లు అందించాలని డిమాండ్ చేశారు.ఇందిరమ్మ రాజ్యం అంటే పేదల జోలికెళ్లడమేనా అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్నా రూ.2500, డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వలేదు కానీ పేదల గూడును మాత్రం చెదరగొడుతున్నారని మండిపడ్డారు. పేదల జోలికి వస్తే మాడి మసి అవుతారని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరి మీదనో కోపంతోని పేదల ఇళ్లను కూల్చవద్దని హితవు పలికారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే కూలగొట్టిన వారికి ఇళ్లు కట్టించి ఇవ్వాలని ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని గాజులరామారంలోని ఐదు బస్తీల్లో ఉన్న పేదల ఇళ్లను హైడ్రా కూలగొట్టింది. 300 ఎకరాల ప్రభుత్వ భూమిలో తాతలు, తండ్రులు, ఇప్పుడు పిల్లలు ఉంటు-న్నారని చెప్పుకొచ్చారు. గుట్టలు, పుట్టలు ఉండి మనిషి ఉండే దిక్కులేనప్పుడు రూ. 5 వేలకు ఎకరం ఉన్న దగ్గరి నుంచి వీరు ఇక్కడ ఉంటు-న్నారని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా కంకర మిషన్ ఫ్యాక్టరీల్లో పనిచేయడానికి వడ్డెరలు వచ్చారని ఎంపీ ఈటల రాజేందర్ చెప్పుకొచ్చారు. కంకర మిషన్ ఫ్యాక్టరీల్లో పనిచేసి కాళ్లు, చేతులు పొగొట్టు-కొని మరీ పేదలు ఇక్కడ బతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 60 గజాల గుడిసెల్లో ఉండే వారి మీదనా హైడ్రా ప్రతాపమని హెచ్చరించారు. దేశం ఇంకో దేశం మీద దాడి చేసినట్లుగా.. దొంగ దెబ్బ తీసినట్లు-.. పదుల సంఖ్యలో జేసీబీలు పెట్టి ఆదివారం వచ్చి పేదల ఇళ్లను కూలగొట్టారని ఫైర్ అయ్యారు. ఇళ్లను కూలగొట్టడంతో నిన్న రాత్రి అంతా ఆ పిల్లలతో వర్షంలోనే తడుస్తూ ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు- స్తంభాలు కూలగొట్టి, కరెంటు లేకుండా, తాగడానికి నీళ్లు లేకుండా చేశారని మండిపడ్డారు. ఇక్కడి పేదల దీనాస్థితి చూసైనా కాంగ్రెస్ ప్రభుత్వం కనికరించాలని హితవు పలికారు. బ్రోకర్లను ఉరి తీయండి, అరెస్ట్ చేయండి.. కానీ 40 ఏళ్ల నుంచి ఇక్కడ ఉంటు-న్న పేదల ఇళ్లను కూలగొట్టి ఆడబిడ్డలకు బతుకమ్మ సంబరాలు లేకుండా చేసి వారి కన్నీటిని చూశారని ధ్వజమెత్తారు. రూ. 15 వేల కోట్ల స్థలాలు కాపాడామని హైడ్రా అధికారులు అంటు-న్నారని.. కానీ ఇక్కడ ఉంది 300 గుడిసెలు, పేదల ఇళ్లని చెప్పుకొచ్చారు. పేదల ఇళ్లని కూలగొట్టి రూ.15 వేల కోట్ల స్థలాలు కాపాడామని సోషల్ మీడియాలో ప్రచారం చేసుకోవడానికి సిగ్గు ఉందా అని ఫైర్ అయ్యారు. ఇప్పటికైనా బస్తీ వాళ్లతో ప్రభుత్వం మాట్లాడాలని సూచించారు. నరసింహ బస్తీ, బాలయ్య బస్తీ, గాలిపోచమ్మ బస్తీలో ఉన్నవారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పిల్లల పుస్తకాలు, ఇంట్లో సామాన్లను సైతం తొక్కించడంతో కన్నీరు మున్నీరవుతున్నాహైడ్రా అధికారులు కనీసం కనికరించడం లేదని మండిపడ్డారు. నిజాంలు, రాజులు కూడా ఇంత మూర్ఖంగా హైడ్రా అధికారుల మాదిరిగా ప్రవర్తించలేదని ఫైర్ అయ్యారు ఎంపీ ఈటల రాజేందర్. శంకర్ హిల్స్ లాంటి ప్రాంతాల్లో వంద కోట్ల ఎకరాల ఉన్న భూములను కబ్జా చేస్తే హైడ్రా అధికారులు ఎందుకు పట్టించుకోరని ప్రశ్నల వర్షం కురిపించారు. నోరు లేని వారిని, దిక్కు లేని వారిని, పేదరికంలో మగ్గుతున్న వారికి కన్నీళ్లు పెట్టిస్తే హైడ్రా అధికారులకు మంచి జరుగదని హితవు పలికారు. గాజుల రామారంలోని పేదలు పరాయి వారు కాదని... పాకిస్థాన్, బంగ్లాదేశ్ వాళ్లా..?.. భారతమాత బిడ్డలు కాదా..? అని నిలదీశారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా పేదల ఇళ్లను కూలగొట్టడం ఆపాలని ఎంపీ ఈటల రాజేందర్ సూచించారు.

# జీఎస్టీ సంస్కరణలతో అనూహ్య పరిణామం

**అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరణ**

**భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు**



**భువనగిరి, సెప్టెంబర్ 22:** జీఎస్టీలో తీసుకువచ్చిన సంస్కరణలతో ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించబోతోందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. మోడీ సాహసోపేత నిర్ణయానికి ఇది నిదర్శనమన్నారు. దీంతో పేదలకు గణనీయంగా భారం తగ్గగలదని అన్నారు. జీఎస్టీ సంస్కరణలను అమలు చేసినందుకు కృతజ్ఞతగా భువనగిరి పట్టణంలోని వర్తకులు స్థానిక గంజి మార్కెట్ యార్డులో ప్రధాని మోదీకి కృతజ్ఞతగా ఏర్పాటు-చేసిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆర్థిక సంస్కరణలు చేపట్టిన ఏ దేశంలోనూ ఆ ప్రభుత్వం రెండోసారి అధికారంలో లేదని, ప్రజా ఆమోదయోగ్యంగా జీఎస్టీని అమలు చేసిన మోదీ రెండోసారి అధికారంలోకి వచ్చిన విషయాన్ని రామచందర్‌రావు గుర్తు చేశారు. పన్నులు తగ్గించడం ద్వారా ఉత్పత్తులు పెరగడంతోపాటు సామాన్య ప్రజలకు భారం తగ్గుతుందని తద్వారా కొనుగోలు శక్తి పెరిగి ఎక్కువ స్థాయిలో పన్నులు వసూలు అవుతాయని ఆయన అన్నారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తాము కొనుగోలు చేసిన వస్తువులకు రసీదు తీసుకోవాలని అప్పుడే బ్లాక్ మార్కెటింగ్‌ను నిరోధించిన వారమవుతామన్నారు. స్వదేశీ వస్తువులను వినియోగించి దేశ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరిచేందుకు కృషి చేయాలన్నారు. భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి చంద మహేందర్ గుప్తా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్, కాసం వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్, స్థానిక వ్యాపారులు పాల్గొన్నారు. ఇదిలావుంటే అనారోగ్యంతో బాధపడుతూ 'మరణ వాంగ్మూలం' పేరుతో బహిరంగ లేఖ రాసిన మాజీ డీఎస్పీ దొనకొండ నళినిని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు సోమవారం సాయంత్రం పరామర్శించారు. భువనగిరిలోని ఆమె నివాసానికి వెళ్లారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పార్టీ రాష్ట్ర నాయకులు వేముల అశోక్, డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు, డాక్టర్ బూర నరసయ్య గౌడ్, పీఎస్ రవీందర్, ఊట్కూరి అశోక్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# నగరంలో మరోమారు కుంభవృష్టి

**భారీ వర్షంతో తల్లడిల్లిచన రాజధాని**

**భారీ వర్షంతో రోడ్లపైనిలిచిన వాననీరు**

**పలుచోట్ల ట్రాఫిక్ ఇబ్బందులు**



**హైదరాబాద్, సెప్టెంబర్ 22:** రాజధాని హైదరాబాద్ నగరవ్యాప్తంగా క్యూమిలో నింబస్ మేఘాలు అలుము కున్నాయి. దీంతో నగరంలో మరోమారు భారీ వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో మధ్యాహ్నం మూడు గంటల నుంచి తేలికపాటి జల్లులు పడుతుండగా.. ఆ తర్వాత అవి జోరువానగా మారాయి. దీంతో ఎక్కడిక్కడ నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ట్రాఫిక్ చిక్కుల్లో పడ్డారు. నగరంలో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలతోపాటు- అక్కడక్కడా జోరు వాన కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. బేగంపేట, సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. వర్షాల నేపథ్యంలో ముందస్తు హెచ్చరికలతోపాటు- జీహెచ్ఎంసీ, హైడ్రా, ట్రాఫిక్ సిబ్బందిని ప్రభుత్వం అప్రమత్తం చేసింది. ఎల్బీనగర్, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్‌లో భారీగా వర్షం పడింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్‌నగర్, మణికొండ, గచ్చిబౌలి, హైటెక్ సిటీ, నానక్ రామ్ గూడలో జోరువాన కురిసింది. రాంనగర్, అమీర్ పేట్, ఎర్రగడ్డ, బోరబండ, యూసఫ్‌గూడ, సనత్‌నగర్, మూసాపేట్‌లోనూ వర్షం దంచికొట్టింది. కూకట్‌పల్లి, కేబీహెచ్‌బీ, మియాపూర్‌లోనూ ఇదే పరిస్థితి. దీంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి. వాహనదారులు తీవ్ర ఇక్కట్లు- పడ్డారు. పలు చోట్ల మ్యాన్ హోల్స్ పొంగిపొర్లాయి. అల్పపీడనం ప్రభావంతో హైదరాబాద్‌లో పలుచోట్ల భారీ వర్షం కురిసింది. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, అమీర్‌పేట, ఖైరతాబాద్, ఎల్బీనగర్, పెద్దఅంబర్‌పేట తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రహదారులపై నీరు నిలిచింది. ఖైరతాబాద్-రాజ్‌భవన్ రోడ్డులో మోకాలి లోతు నీరు నిలిచి పోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అమీర్‌పేట, పంజాగుట్ట, ఖైరతాబాద్ ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ అయింది. వరద నీరు నిలిచిన ప్రాంతాల్లో హైడ్రా, జీహెచ్ఎంసీ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ఉత్తర ఈశాన్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తన ప్రభావంతో ఉదయం అదే ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడినట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. రాగల 24 గంటల్లో ఈ అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశలో కదిలి వాయువ్య బంగాళాఖాతం ప్రాంతానికి చేరుకునే అవకాశం ఉందని వెల్లడించింది. అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో సోమవారం, మంగళవారం ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారి తెలిపారు. పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశామన్నారు. ఈనెల 25న ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని.. దీని ప్రభావంతో 25, 26 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. తెలంగాణలో మరో రెండురోజులు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడుతాయని హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఈశాన్య బంగాళాఖాతాన్ని ఆనుకొని ఉన్న మయన్మార్-దక్షిణ బంగ్లాదేశ్ తీర ప్రాంతాల్లోనున్న తమిళనాడును ఆనుకొని ఉన్న దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాల వరకు సముద్రమట్టానికి 3.1 నుంచి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు ద్రోణి కొనసాగుతుందని తెలిపింది. ఈ క్రమంలో సోమవారం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భూపాలపల్లి, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ తెలిపింది. మంగళశారం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడే సూచనలున్నాయని వివరించింది.



# పేదల ఇళ్లపై బుల్డోజర్లు

**కాంగ్రెస్‌ను నమ్మినందుకు నిండా మునిగారు**

**బిఆర్ఎస్ అధ్యక్షుడు కేటీఆర్**

**హైదరాబాద్, సెప్టెంబర్ 22:** కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇళ్లను కూల్చివేస్తోందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. పేదలు కట్టుకున్న గూళ్లను కూల్చేస్తే వారు ఎక్కడికి పోతారని ప్రశ్నించారు. తాజా కూల్చివేతలపై ఆయన మండిపడ్డారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సెలవు రోజుల్లో కూల్చివేతలు వద్దని హైకోర్టు స్పష్టంగా చెప్పిందన్నారు. కానీ ఆదివారం సెలవురోజునే గాజులరామారంలో పేదల ఇళ్లు కూల్చారని విమర్శించారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే.. బుల్డోజర్ రాజ్యానికి లైసెన్స్ ఇచ్చినట్లే అని వ్యాఖ్యానించారు. హైడ్రా బుల్డోజర్ పేదల ఇళ్లపైకే వెళ్తుందని.. పెద్దల ఇళ్లకు వెళ్లదన్నారు. భారత రాష్ట్ర సమితి కార్యకర్త సర్దార్ ఇంటిని ప్రభుత్వం కూల్చివేసింది. ఆయనకు మళ్లీ ఇల్లు నిర్మించి ఇచ్చే బాధ్యత నాది. నిన్న మోదీ హెచ్1బీ వీసా గురించి మాట్లాడతారని ఆశించాం. దాని గురించి మాట్లాడకుండా జీఎస్టీ పండగ అని చెప్పారు. నిన్నటి వరకు రక్తం తాగి.. ఇప్పుడు పండగ చేసుకో అంటున్నారు. జీఎస్టీ పేరు మీద 8 ఏళ్ల పాటు- ప్రజల నుంచి ఎంతో భారం వేశారు. మోదీ గతంలో చెప్పినట్లు ప్రజలందరికీ రూ.15 లక్షలు ఇస్తే పండగ చేసుకుంటామని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

# స్థానిక ఎన్నికలు బహిష్కరించండి

**ట్రిపుల్ ఆర్ బాధితులకు కేటీఆర్ పిలుపు**

**హైదరాబాద్, సెప్టెంబర్ 22:** ట్రిపుల్ ఆర్ కారణంగా అన్యాయం జరిగితే నిలదీయాలని, స్థానిక ఎన్నికలను బహిష్కరించాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ సూచించారు. నల్గొండ, సూర్యాపేట జిల్లాకు చెందిన ఆర్ఆర్ఆర్ బాధితులంతా ఐకమత్యంగా ఉండాలని కేటీఆర్ సూచించారు. నల్గొండ, సూర్యాపేట జిల్లాల ట్రిపుల్ ఆర్ బాధితులు సోమవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిసి సమస్యలు విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మీ సమస్య పరిష్కరించకపోతే త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలు బహిష్కరించాలని సూచించారు. స్థానిక ఎన్నికలు బహిష్కరించడం వల్ల మీ సమస్య ఢిల్లీకి వెళ్తుంది. అసెంబ్లీలో మాకు మైక్ ఇవ్వట్లేదు. మైక్ ఇచ్చేందుకు కూడా ప్రభుత్వం భయపడుతోంది. కత్తి వాళ్ల చేతిలో పెట్టారు.. మమ్మల్ని యుద్ధం చేయమంటున్నారు. కాంగ్రెస్ నేతల భూముల్లో రోడ్డు వెళ్లకుండా అలైన్‌మెంట్ మార్చడం కొత్తేంకాదు. గతంలో ఔటర్ రింగ్ రోడ్డు వేసినప్పుడు కూడా అష్ట వంకర్లు తిప్పారు. గతంలో ఓఆర్ఆర్‌కు భూసేకరణ సమయంలో భూమికి బదులు భూమి ఇచ్చారు. ట్రిపుల్ ఆర్ వల్ల భూమి కోల్పోతున్న రైతులకు భూమి కావాలంటే పోరాటం చేయొచ్చు. అలైన్‌మెంట్ శాస్త్రీయంగా ఉండాలని ఉద్యమం చేద్దాం అని కేటీఆర్ అన్నారు. ఈ సమావేశంలో పార్టీ నేతలు జగదీశ్‌రెడ్డి, కర్నె ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఆర్‌పై స్పష్టత ఇవ్వండి

**లేకుంటు ప్రతిఘటన తప్పదు: సీపీఎం**

**హైదరాబాద్, సెప్టెంబర్ 22:** రీజినల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ మార్పు, నిర్వాసితులకు పరిహారంపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టతనివ్వాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదలచేశారు. రైతులతో మాట్లాడకుండా, గ్రామసభలు నిర్వహించకుండా, భూసేకరణలో స్పష్టతలేకుండా బలవంతంగా భూములను తీసుకోవాలని ప్రయత్నిస్తే రైతుల నుంచి ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. 8 జిల్లాలు, 33 మండలాలు, 163 గ్రామాల పరిధిలో ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ కోసం 100 మీటర్ల వెడల్పుతో రోడ్డు నిర్మించాలని హెచ్ఎండీఏ మొదట నోటిఫికేషన్ ఇచ్చిందని, దాన్ని మార్చి రెండోసారి, మళ్లీ మూడోసారి అలైన్‌మెంట్‌ను విడుదల చేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నట్టు- జాన్‌వెస్లీ తెలిపారు.

# ఓటుకు నోటు కేసులో ముగిసిన విచారణ

**తీర్పును రిజర్వ్ చేసిన సుప్రం కోర్టు**

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22:** ఓటుకు నోటు కేసు కేసుపై సుప్రీంకోర్టు సోమవారం విచారణ జరిపి, తీర్పును రిజర్వు చేసింది. రాజకీయ వర్గాల్లో సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసులో నాలుగో నిందితునిగా ఉన్న జెరూసలెం మత్తయ్యపై నమోదైన ఎఫ్ఐఆర్ ను కొట్టివేస్తూ కొన్ని రోజుల క్రితం హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిన విషయం విదితమే. దీనిని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో సవాల్ చేసింది. ఎఫ్ఐఆర్‌లో, ఛార్జిషీట్ లో నాలుగో నిందితునిగా ఉన్న జెరూసలెం మత్తయ్యపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందని రాష్ట్ర ప్రభుత్వ తరపు న్యాయవాది మేనకా గురుస్వామి కోర్టుకు వెల్లడించారు. కేసు ప్రాథమిక దశలోనే నిందితునిపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేసిందని చెప్పారు. కేసులో కీలక నిందితునిగా ఉన్న జెరూసలెం మత్తయ్యపై ఎఫ్ఐఆర్ కొట్టి వేయటం మొత్తం దర్యాప్తుపై ప్రభావం చూపుతుందన్నారు. కోర్టు ఇచ్చిన ఆదేశాలను రద్దు చేసి దర్యాప్తు కొనసాగించేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. కాగా, జెరూసలెం మత్తయ్య తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ హైకోర్టు అన్ని అంశాలను పరిశీలించిన తరువాతే ఉత్తర్వులు ఇచ్చిందని వెల్లడించారు. ఇరుపక్షాల వాదనలు విన్న సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్.గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం దీనిపై తీర్పును రిజర్వ్ చేసింది. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేసులో సిఎం ఉన్నా నిందితునిపై నమోదైన ఎఫ్ఐఆర్ కొట్టి వేయటాన్ని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేయటం అభినందనీయ మన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వ తరపు న్యాయవాది మేనకా గురుస్వామి స్పందిస్తూ అది రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న నిబద్ధత అని పేర్కొన్నారు.

# నేటి సాక్షి

TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




# కెనెడాలో ఖలిస్తానీ ఉగ్రవాది అరెస్ట్

### పన్నూకు అత్యంత సన్నిహితుడుగా పేరు



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22:** ఖలిస్థానీ ఉగ్రవాది ఇందర్జీత్ సింగ్‌గోసల్ కెనడాలో అరెస్టయ్యాడు. సిఖ్స్ ఫర్ జస్టిస్ అనే వేర్పాటు-వాద సంస్థ వ్యవస్థాపకుల్లో ఒకడైన గుర్‌పత్వంత్ సింగ్ పన్నూకు అతడు సన్నిహితుడు. 2023 నుంచి గోసల్ కెనడాలో ఎస్ఎఫ్‌జే కార్యకలాపాలు చూసుకుంటున్నాడు. ఆయుధాలు కలిగిఉండటం సహా పలు అభియోగాలపై గోసల్‌ను అట్టావాలో తాజాగా అదుపులోకి తీసుకున్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. గత నవంబర్‌లోనూ కెనడా పోలీసులు అతడిని అరెస్టు చేశారు. గ్రేటర్ టొరంటో ఏరియాలోని ఒక హిందూ ఆలయం వద్ద చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలో ప్రమేయం ఉందని ఆ సమయంలో ఆరోపణలు వచ్చాయి. తర్వాత షరతులతో కూడిన బెయిల్ మంజూరు అయింది. ఇదిలాఉంటే.. ద్వైపాక్షిక సంబంధాల్లో ఒక కొత్త అధ్యాయానికి తెరతీసేందుకు భారత కెనడాల మధ్య అంగీకారం కుదిరిందని ఇటీవల మన విదేశాంగ ప్రకటించింది. ఈ అంగీకారంలో భాగంగా ఉగ్రవాదం, అంతర్జాతీయ నేరాలను ఎదుర్కొనేందుకు కలిసి పనిచేయాలని నిర్ణయించినట్టు పేర్కొంది. ఈ నేపథ్యంలో తాజా పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. 2023లో ఒక సిక్కు వేర్పాటు-వాది హత్య అనంతరం ఇరు దేశాల మధ్య సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం రెండు దేశాలు సంబంధాలను పునరుద్ధరించు కుంటున్నాయి. దానిలో భాగంగా భారత్, కెనడాలు ఉపసంహరించుకున్న రాయబారులను ఇటీ-వల తిరిగి నియమించుకున్నాయి. అనంతరం సంబంధాల పునరుద్ధరణే లక్ష్యంగా దేశ రక్షణ సలహాదారు అజిత్ డోభాల్, కెనడా భద్రతా సలహాదారు నథాలీ డ్రౌయిన్‌ల మధ్య చర్చలు జరిగాయి. జూన్‌లో కెనడాలో జరిగిన జీ7 శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోదీ ఇరు దేశాల సంబంధాలపై అక్కడి ప్రధాని మార్క్ కార్నీతో చర్చలు జరిపిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అరెస్ట జరగడం విశేషం.

# అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ప్రాథమిక నివేదిక

### పైలట్ల పనితీరుపై విమర్శలు సరికాదని సుప్రీం వ్యాఖ్య



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22:** అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాదానికి సంబంధించిన ప్రాథమిక నివేదికపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. పైలట్ల పనితీరులో లోపాలు ఉన్నట్లు ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ప్రాథమిక నివేదికను అత్యున్నత న్యాయస్థానం పరిగణనలోకి తీసుకుంది. ఈ నివేదికపై ఊహాజనిత కథనాలు దురదృష్టకరమని, అది బాధ్యతారాహిత్యమేనని పేర్కొంది. ఈ ప్రమాదంపై స్వతంత్ర దర్యాప్తు కోరుతూ దాఖలైన పిటిషన్లపై స్పందన తెలియజేయాలంటూ కేంద్రం, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్, ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో కు నోటీసులు ఇచ్చింది. జూన్ నెలలో అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం జరిగింది. విమానం టేకాఫ్ అయ్యాక సెకన్ల వ్యవధిలో ఇంధన కంట్రోల్ స్విచ్‌లు ఆగిపోయినట్లు- ఏఏఐబీ నివేదికను సమర్పించింది. ఆ స్విచ్ ఎందుకు ఆఫ్ చేశావని ఒక పైలట్.. మరో పైలట్‌ను ప్రశ్నించాడని రిపోర్ట్‌లో పేర్కొంది. తాను స్విచ్ ఆఫ్ చేయలేదని మరో పైలట్ సమాధానం ఇచ్చినట్లు తెలిపింది. కాక్‌పిట్‌లో ఇవే పైలట్ల ఆఖరి మాటలని ఏఏఐబీ వెల్లడించింది. ఈ రెండు స్విచ్‌లు ఒక సెకను తేడాతో ఒకదాని తర్వాత మరొకటి ఆగినట్లు- ఆ నివేదికలో వివరించింది. దర్యాప్తు కొనసాగుతోందని.. ప్రమాదానికి మూల కారణాలు, సిఫార్సులతో తుది నివేదికను విడుదల చేస్తామని తెలిపింది. ఆ తర్వాత అంతర్జాతీయ మీడియాలో వచ్చిన కథనాలు దిగ్భ్రాంతిని కలిగించాయి. ఎయిరిండియా విమానం పైలటే ఇంధన స్విచ్‌ను షట్‌డౌన్ చేశారంటూ ఊహాజనిత వార్తలు ప్రచురించాయి. దర్యాప్తు కొనసాగుతోన్న దశలో ఇటు-వంటి చర్యలు బాధ్యతారాహిత్యంతో కూడినవని అప్పట్లో ఏఏఐబీ ఖండించింది. ఈనేపథ్యంలో స్వతంత్ర దర్యాప్తు కోసం పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదించారు. అసలు ఏం జరిగిందో గుర్తించేందుకు ÷-లఫైట్ డేటా రికార్డర్‌ను పరిశీలించేందుకు నిపుణులను అనుమతించాలని కోరారు. దీనిపై సుప్రీం ధర్మాసనం స్పందించింది. న్యాయపరమైన, నిష్పాక్షిక దర్యాప్తు వరకు చూసుకుంటే అది ముఖ్యమే. కానీ ఆ వివరాలన్నీ బహిర్గతం చేస్తే.. పాడ్‌కాస్టుల్లో కొత్త సిద్ధాంతాలు అల్లేస్తారు. ఎవరైనా బాధ్యతారహితంగా పైలట్‌ది తప్పు అని చెప్తే.. అది ఆ కుటుంబంపై ఎంతో ప్రభావం చూపుతుంది. ఒకవేళ.. తుది నివేదికలో ఆ పైలట్ పేరు లేకపోతే.. అప్పుడు ఏం చేస్తాం అని ప్రశ్నించింది.

# జాక్వెలిన్‌కు ఎదురుదెబ్బ

### ఈడీ కేసు కొట్టేయాలన్న పిటిషన్ తిరస్కరణ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22:** మనీ లాండరింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బాలీవుడ్ నటి జాక్వెలిన్ ఫెర్నాండెజ్‌కుఎదురుదెబ్బ తగిలింది. తనపై ఉన్న రూ.215 కోట్ల ఈడీ కేసును కొట్టివేయాలంటూ సుప్రీంకోర్టులో ఆమె పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం సోమవారం ఆ పిటిషన్‌ను తిరస్కరించింది. ఇదీ నేపథ్యం... ఆర్థిక నేరగాడు సుకేశ్ చంద్రశేఖర్ ప్రధాన నిందితుడిగా ఉన్న రూ.200 కోట్ల దోపిడీ కేసులో జాక్వెలిన్‌ను ఈడీ నిందితురాలిగా పరిగణించిన సంగతి తెలిసిందే. దోపిడీ చేసిన డబ్బు నుంచి నటి లబ్ధి పొందినట్లు దర్యాప్తులో గుర్తించామని ఈడీ వర్గాలు వెల్లడించాయి. సుకేశ్ చంద్రశేఖర్ దోపిడీదారు అని జాక్వెలిన్‌కు ముందే తెలుసని, అయినప్పటికీ అతడితో సాన్నిహిత్యాన్ని కొనసాగించారని సదరు వర్గాలు పేర్కొన్నాయి. దాదాపు రూ.200 కోట్ల మనీలాండరింగ్ కేసులో ప్రధాన నిందితుడైన సుకేశ్ నుంచి జాక్వెలిన్ ఖరీదైన బహుమతులు అందుకున్నట్లు- వార్తలు వచ్చాయి. అత్యంత ఖరీదైన డిజైనర్ బ్యాగులు, జిమ్ సూట్లు-, వజ్రాల చెవిపోగులు, బ్రాస్‌లెట్, మినీ కూపర్.. ఇలా దాదాపు రూ.10కోట్ల విలువైన కానుకలను జాక్వెలిన్, ఆమె కుటుంబసభ్యులకు సుకేశ్ ఇచ్చినట్లు ఈడీ దర్యాప్తులో గుర్తించింది.

# బంగారం ధరలు మరింత ప్రియం

### వరుసగా పెరుగుతున్న ధరలతో బెంబేలు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22:** బంగారు ధరలు మాత్రం పైపైకి వెళ్లిపోతున్నాయి. ధరలు తగ్గితే కొందామనుకుంటున్న గోల్డ్ ప్రియులకు రోజురోజుకు ధరలు షాకిస్తున్నాయి. రికార్డ్ స్థాయిలో ధరలు దూసుకుపోతున్నాయి. దీంతో పసిడి ప్రియులకు బంగారం కొనడం కలగానే మారిపోయేలా ఉంది. సోమవారం తులం గోల్డ్ ధరపై రూ.430 పెరిగింది. ఇక కిలో వెండిపై రూ.3,000 పెరిగింది. దీంతో బంగారం ప్రియులు వామ్మో.. అంటూ గుండె మీద చేయి వేసుకుంటున్నారు. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.430 పెరగడంతో రూ.1, 12, 580 దగ్గర అమ్ముడవుతోంది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.400 పెరగడంతో రూ.1, 03, 200 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.330 పెరగడంతో రూ.84,440 దగ్గర అమ్ముడవుతుంది. ఇక కిలో వెండిపై రూ.3,000 పెరగడంతో రికార్డ్ స్థాయిలో రూ. 1,38, 000 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక చెన్నైలో రూ. 1,48,000 అమ్ముడవుతుండగా.. ముంబై, ఢిల్లీ, బెంగళూరులో మాత్రం రూ.1,38, 000 దగ్గర ట్రేడ్ అవుతోంది.

# ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లో పెట్టుబడులు పెట్టండి

- అన్ని రకాలుగా తెలంగాణ అనుకూలం, అవకాశాలు పుష్కలం
- ఇటలీ పారిశ్రామికవేత్తలను రాష్ట్రానికి ఆహ్వానించిన మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్, సెప్టెంబర్ 22:** దేశంలోనే అతిపెద్ద ఏరోస్పేస్, డిఫెన్స్ హబ్‌గా దూసుకెళ్తున్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని ఇటలీ పారిశ్రామికవేత్తలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. సోమవారం డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ఆ దేశానికి చెందిన ప్రముఖ ఏర్పో స్పేస్, డిఫెన్స్ పరిశ్రమల ప్రతినిధులతో ఆయన ప్రత్యేకంగా భేటీ అయ్యారు. కాంపోనెంట్ తయారీ, సప్లై చైన్, మెయింటెనెన్స్, రిపేర్ అండ్ ఓవర్‌హాల్(ఎమ్మార్వో), అవియానిక్స్, రాడార్ అండ్ సెన్సార్ సిస్టమ్స్, న్యూ-స్పేస్ అండ్ చిన్న ఉపగ్రహాలు, అడ్వాన్స్ డ్ మెటీరియల్స్ అండ్ కంపోజిట్స్ తయారీలో తెలంగాణలో ఉన్న అవకాశాలు, అనుకూలతలను మంత్రి శ్రీధర్ బాబు వారికి వివరించారు. 'రాష్ట్రంలో ప్రత్యేక ఏరోస్పేస్ పార్కులు, సెజ్‌లు, భారీ ఎంఎస్ఎంఈ నెట్‌వర్క్, శక్తిమంతమైన ఆర్అండ్‌డీ, మౌలిక సదుపాయాలు, కనెక్టివిటీ, అత్యుత్తమ ప్రతిభ గల మానవ వనరులు, సుస్థిర ప్రభుత్వం, సమర్థవంతమైన నాయకత్వం, పారిశ్రామిక ప్రోత్సాహక విధానాలతో కూడిన పటిష్టమైన ఎకో సిస్టమ్ అందుబాటులో ఉంది. దేశంలో ఎక్కడా లేని విధంగా టీజీ - ఐపాస్ ద్వారా 15 రోజుల్లోనే వేగంగా అనుమతులు ఇస్తున్నాం' అని చెప్పారు. 'హైదరాబాద్ ఏరోనాటికల్ లిమిటెడ్, డీఆర్ డీవో లాంటి కేంద్ర సంస్థలు, టాటా అడ్వాన్స్ సిస్టమ్స్, ధ్రువ స్పేస్, స్కైరూట్ స్పేస్, బోయింగ్, లాక్‌హీడ్ మార్టిన్, జీఈ ఏవియేషన్, ప్రాట్, విట్నీ లాంటి దేశీయ, అంతర్జాతీయ దిగ్గజ సంస్థలు తెలంగాణ బ్రాండ్ ను విశ్వవ్యాప్తం చేస్తున్నాయి. హై ప్రెసిషన్ మెషినింగ్, షీట్ మెటల్, హైడ్రాలిక్ సిస్టమ్స్ వంటి క్లిష్టమైన భాగాలను ఇక్కడ తయారీ చేసి, అంతర్జాతీయ మార్కెట్‌కు సరఫరా చేయొచ్చు. విమానాలు, హెలికాప్టర్ల ఇంజిన్ల నిర్వహణలో ఇటలీకి ఉన్న నైపుణ్యం ఇక్కడి డిఫెన్స్, ప్రైవేట్ రంగాలకు ఎంతో ఉపయోగపడుతుంది' అని పేర్కొన్నారు. 'అవియానిక్స్, రాడార్ & సెన్సార్ సిస్టమ్స్‌లో ఇటలీ కంపెనీలకు అపార అనుభవం ఉంది. ఈ రంగానికి చెందిన వస్తువులను ఇక్కడ ఉత్పత్తి చేస్తే దేశ రక్షణ రంగం అవసరాలు తీరుతాయి. ఇతర దేశాలకు ఎగుమతి చేయొచ్చు' అని అన్నారు. 'ధ్రువా స్పేస్, అనంత్ టెక్నాలజీస్, స్కైరూట్ వంటి హైదరాబాద్ స్టార్టప్‌లు ఇప్పటికే తెలంగాణ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పాయి. వీటితో కలిసి శాటిలైట్ సబ్-సిస్టమ్స్, పేలోడ్స్ తయారీలో భాగస్వామ్యం కావొచ్చు. తేలికైన, అధిక బలం కలిగిన కంపోజిట్స్ తయారీలో ఇటలీకి ఉన్న ప్రత్యేక పరిజ్ఞానానికి ఇక్కడ అధిక డిమాండ్ ఉంది' అని తెలిపారు. 'తెలంగాణ - ఇటలీ' మధ్య ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, డిఫెన్స్, ఏరోస్పేస్ డైరెక్టర్ ప్రవీణ్ పీఏ, కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇటలీ ఇన్ బెంగళూరు జియాన్‌డొమెనికో మిలానో, ట్రేడ్ కమిషనర్ అంటోనియెట్టా బక్కానారి, ఇండస్ట్రియల్ ఇంటర్నేషనలైజేషన్, నేషనల్ ఎకానమీ మిషన్స్ సెక్షన్ హెడ్ సిల్వియా సిక్కారెల్లి, ప్రెసిడెన్సీ ఆఫ్ కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్ లూగి రిగ్గియో, మల్టీ లేటరల్ సైంటిఫిక్ డిప్లోమసీ హెడ్ అలెశాండ్రో గార్బెల్లిని, వాన్‌జెట్టి ఇంజనీరింగ్ ఎస్ఆర్ఎల్, లియోనార్డో, లీఫ్ స్పేస్ ఎస్‌పీఏ, ఎలిటాల్ - ఎలట్రానికా ఇటాలియానా - సోసియెటా' ఏ రెస్పాన్సిబిలిటా', ఈఐఈ గ్రూప్, అరేసిస్, నానో-టెక్ ఎస్‌పీఏ, ఈఎల్టీ గ్రూప్, ఆఫీసినా స్టెల్లారే ఎస్‌పీఏ, స్టెల్లార్ ప్రాజెక్ట్ తదితర పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నేడు మేడారం సందర్శనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సీతక్క

**ములుగు, సెప్టెంబర్ 22:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం మేడారం సందర్శించనున్నారు. సిఎం పర్యటన నేపథ్యంలో పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క మేడారంలో అభివృద్ధి పనులను పరిశీలించారు. తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క సారలమ్మ తల్లులను మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఎస్పి షబరిష్ లతో కలిసి దర్శించుకున్నారు. మంగళవారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సమ్మక్క సారలమ్మ దేవాలయాన్ని సందర్శించనున్న నేపథ్యంలో పర్యాటక పనులను మంత్రి సీతక్క పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు, దిశా నిర్దేశర చేశారు. ఈ సమావేశంలో ఎ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ- చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్ డిఒ వెంకటేష్, పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గరావు, ఇఒ వీరస్వామి, ఎ పి ఓ వసంత రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. సిఎం రేవంత్ పర్యటనను విజయవంతం చేసేందుకు అధికారులు భారీ ఏర్పాట్లు- చేస్తున్నారు. మేడారం మహాజాతరకు సంబంధించిన పనులకు శంకుస్థాపన, గద్దెల మార్పుపై ఫైనల్ డిజైన్ విడుదల వంటి కీలక కార్యక్రమాలు ఈ సందర్శనలో భాగంగా ఉన్నాయి. మంత్రి సీతక్క ఈ సందర్భంగా పలు శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సీఎం పర్యటనలో ఎలాంటి లోటు-పాట్లు- లేకుండా చూడాలని, ప్రతి విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పర్యటన సజావుగా సాగేలా భద్రత, రవాణా, ఇతర ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి హెలికాప్టర్ ద్వారా మేడారం చేరుకోనున్నారు. ఆయన తొలుత సమ్మక్క-సారలమ్మ తల్లులను దర్శించుకుని, ఆ తర్వాత మేడారం మహాజాతరకు సంబంధించిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అదే సమయంలో, గద్దెల మార్పుకు సంబంధించిన ఫైనల్ డిజైన్‌ను కూడా విడుదల చేయనున్నారు. ఈ కార్యక్రమం మేడారం జాతరకు కొత్త ఒరవడిని అందించనుంది. మేడారం జాతర తెలంగాణ సంస్కృతి, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలుస్తుంది. సీఎం పర్యటన ఈ ప్రాంతంలో అభివృద్ధి, సాంస్కృతిక వారసత్వ సంరక్షణకు ఊతమిస్తుందని స్థానికులు ఆశిస్తున్నారు. ఈ సందర్భంగా జరిగే కార్యక్రమాలు రాష్ట్రంలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక పర్యాటకాన్ని మరింత ప్రోత్సహించే అవకాశం ఉంది. సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో అధికారులు, స్థానిక నాయకులు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేస్తున్నారు. ఈ సందర్శన రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా మేడారం జాతర భక్తులకు కీలకంగా మారనుంది.

# ఇంద్రకీలాద్రి శరన్నవరాత్రి ఏర్పాటు

### యాప్‌ను ఉపయోగించుకోవాలన్న ఈవో

**విజయవాడ, సెప్టెంబర్ 22:** విజయవాడ ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో దసరా ఉత్సవాలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. సెప్టెంబరు 22 నుంచి అక్టోబరు 2 వరకూ జరిగే ఈ వేడుకలకు తెలుగు రాష్ట్రాలతోపాటు- దేశ విదేశాల నుంచి కనీసం 18 లక్షల మంది భక్తులు రావొచ్చని అధికారుల అంచనా. 11 రోజుల్లో.. 11 రూపాల్లో అమ్మవారు దర్శనమిస్తారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా అధికారులు పటిష్ఠ ఏర్పాట్లు చేశారు. ఈ ఏడాది వేడుకల నిర్వహణలో సాంకేతికతను పెద్దఎత్తున వినియోగిస్తున్నట్లు ఆలయ ఈవో వి.కె.శీనానాయక్ తెలిపారు. 'దసరా-2025' యాప్‌ను అందుబాటులోకి తెచ్చామని, భక్తులు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. మూలా నక్షత్రం సందర్భంగా సెప్టెంబరు 29న సోమవారం సరస్వతీ దేవి రూపంలో దర్శనమిచ్చే దుర్గమ్మను ముఖ్యమంత్రి చంద్రబాబు మధ్యాహ్నం 3.30 నుంచి 4.30 గంటల మధ్యలో దర్శించుకుంటారు. అదేరోజు రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు సమర్పిస్తారు. అమ్మవారు సోమవారం బాలా త్రిపురసుందరీ దేవి రూపంలో దర్శనమిచ్చారు. మొదటి రోజు భక్తులను ఉదయం 9 నుంచి రాత్రి 11 గంటల వరకు దర్శనాలకు అనుమతించారు. రెండో రోజు నుంచి తెల్లవారు ఓజామున 4 గంటల నుంచే భక్తులు అమ్మవారిని దర్శించుకోవచ్చు. భక్తుల కొంగుబంగారమైన విజయవాడ కనకదుర్గమ్మకు 12 రకాల మంగళసూత్రాలున్నాయి. వీటిని దసరా సహా ఇతర ఉత్సవాల సమయంలో అలంకరిస్తుంటారు. అమ్మవారి మూల విరాట్‌తోపాటు కల్యాణమూర్తులకు వీటిని అలంకరించి వేడుకలు నిర్వహిస్తుంటారు. ఉత్సవాల సమయంలో మాత్రమే వీటిని బయటకు తీసి.. మిగతా సమయాల్లో బ్యాంకు లాకరులో భద్రపరుస్తారు. తాజాగా దసరా వేళ దుర్గమ్మ 11 రోజుల్లో 11 రూపాల్లో భక్తులకు దర్శనమిస్తారు. ఒక్కో అలంకారాన్ని బట్టి.. ఆభరణాలతో పాటు ఈ మంగళసూత్రాలను ధరింపజేస్తారు.


# స్వదేశీ ఉత్పత్తులను వాడండి

### దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహిద్దాం.. ● ప్రజలకు మోడీ బహిరంగ లేఖ



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22:** నవరాత్రి మొదటి రోజైన సోమవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రజలకు బహిరంగ లేఖను రాశారు. ఈ లేఖలో ఆయన దేశ ప్రజలందరికీ స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలని సూచించారు. దుకాణదారులు అందరూ 'భారతదేశంలో తయారు చేసిన' ఉత్పత్తులను విక్రయించాలని విజ్ఞప్తి చేశారు. 'మనం గర్వంగా చెప్పుకుందాం - మనం కొనేది స్వదేశీ, మనం అమ్మేది స్వదేశీ' అని ప్రధాని బహిరంగ లేఖలో పేర్కొన్నారు. దేశంలో నూతన జీఎస్టీ సంస్కరణలు అమలులోకి రావడంతో తగ్గిన ఏ÷ు రేట్లు- 375 వస్తువులపై వర్తిస్తాయని పేర్కొన్నారు. ఆటోమొబైల్స్ నుంచి రోజువారీ వినియోగ వస్తువుల వరకు ఈ జీఎస్టీ తగ్గింపు జరిగిందని తెలిపారు. జాతినుద్దేశించి ఆదివారం ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ.. ఆదాయపు పన్ను సంస్కరణలతో పాటు-, నేటి నుంచి అమల్లోకి వచ్చే జీఎస్టీ రేటు- సవరణలతో భారతీయులు ... 2.5 లక్షల కోట్లు- ఆదా అవుతుందన్నారు. ప్రధాని దీనిని 'బచత్ ఉత్సవ్' గా అభివర్ణించారు. తగ్గిన జీఎస్టీ రేట్లు- పేదలకు, మధ్యతరగతికి గొప్ప ఉపశమనం కలిగిస్తాయని చెప్పారు. ఈ సంస్కరణలతో యువత, రైతులు, మహిళలు, దుకాణదారులు, వ్యాపారులు, వ్యవస్థాపకులు అందరూ గొప్ప ప్రయోజనం పొందుతారని అన్నారు. పండుగ సీజన్‌లో జీఎస్టీ తగ్గింపు అనేది ప్రజలకు మరింత ఆదా అవుతుందన్నారు. కొత్త జీఎస్టీ విధానం మధ్యతరహా, చిన్న వ్యాపారాలపై చూపే సానుకూల ప్రభావాన్ని ప్రధానమంత్రి నొక్కిచెప్పారు. ఇది పోటీతత్వాన్ని, ఆర్థిక వ్యవస్థను పెంచుతుందని అన్నారు. జీఎస్టీ తగ్గింపుతో స్నాక్స్, కాఫీ, నెయ్యి, పనీర్, వెన్న, కెచప్, జామ్, డ్రై ఫ్రూట్స్, ఐస్ క్రీం వంటి రోజువారీ వినియోగ వస్తువులపై రేట్లు- తగ్గుతాయి. టీ-వీలు, ఎయిర్ కండిషనర్లు, వాషింగ్ మెషీన్లు వంటి వస్తువులపై కూడా ఏ÷ు తగ్గించారు. ఔషధాలపై 12శాతంనుంచి 5శాతానికి జీఎస్టీ తగ్గించారు. క్యాన్సర్, జన్యుపరమైన, అరుదైన వ్యాధులకు కీలకమైన ప్రాణాలను రక్షించే మందులను పూర్తిగా పన్ను నుంచి మినహాయించారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
23 సెప్టెంబర్ 2025
కరీంనగర్

# మీరు రోజూ వాడే వంట నూనెలకు బదులుగా ఆవనూనెను ఉపయోగించండి..

## ఎన్నో లాభాలను పొందవచ్చు..!



ఆవాలను మనం నిత్యం వంటల్లో ఉపయోగిస్తూనే ఉంటాం. కూరలకు పోపు పెట్టేందుకు ఆవాలను వాడుతారు. ఇవి వేయడం వల్ల కూరలకు చక్కని రుచి, వాసన వస్తాయి. ఆవాలను ఊరగాయ పచ్చళ్ల తయారీలోనూ ఉపయోగిస్తారు. అయితే ఆవాల నుంచి తీసే నూనెను కూడా కొందరు ఉపయోగిస్తుంటారు. ఆవ నూనెను కేవలం భారతీయులు మాత్రమే కాకుండా ఆసియా, ఐరోపా వంటి కొన్ని దేశాలకు చెందిన ప్రజలు కూడా ఎక్కువగానే ఉపయోగిస్తుంటారు. ఆవ నూనె ఘాటైన వాసనను కలిగి ఉంటుంది. కనుక దీన్ని ఉపయోగించేందుకు చాలా మంది అంతగా ఇష్టపడరు. కానీ ఆవనూనె మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఆవ నూనెలో మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు, పాలీ అన్‌శాచురేటెడ్ కొవ్వులు, ఒమెగా 3, ఒమెగా 6 కొవ్వులు అధికంగా ఉంటాయి. ఇవి గుండె జబ్బులు రాకుండా అడ్డుకుంటాయి. ఆవనూనెలో ఆల్ఫా లినోలినిక్ యాసిడ్ అధికంగా ఉంటుంది. ఇది శరీరంలోని వాపులను తగ్గిస్తుంది.

### చర్మ సమస్యలకు..

ఆవనూనెలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. ఇందులో అలైల్ ఐసోథయోసయనేట్ అనే సమ్మేళనం ఉంటుంది. దీని వల్లే ఆవనూనె ఘాటైన వాసనను కలిగి ఉంటుంది. ఈ సమ్మేళనం ఉండడం వల్ల ఆవనూనె యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలను కలిగి ఉంటుంది. కనుక ఆవనూనెను రాస్తుంటే చర్మ ఇన్‌ఫెక్షన్లు తగ్గిపోతాయి. గజ్జి, తామర వంటి చర్మ సమస్యల నుంచి బయట పడవచ్చు. ఆవనూనెలో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, ఇతర సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటాయి. కనుక ఇవి శరీరంలోని వాపులను, నొప్పులను తగ్గిస్తాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. కీళ్ల నొప్పులు, వాపుల నుంచి బయట పడవచ్చు. ఆవనూనెను తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థలో రసాలు ఉత్పత్తి అవుతాయి. ఇవి మనం తిన్న ఆహారాన్ని జీర్ణం చేస్తాయి. దీని వల్ల అజీర్తి తగ్గుతుంది. ఆకలి పెరుగుతుంది. ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సులభంగా శోషించుకుంటుంది. దీంతో పోషకాహార లోపం తగ్గుతుంది.

### శిరోజాల సంరక్షణకు..

ఆవనూనెను మసాజ్ చేసేందుకు కూడా ఉపయోగిస్తారు. అనేక రకాల మసాజ్ థెరపీలలో ఆవనూనెను వాడుతారు. దీన్ని శరీరానికి రాసి మర్దనా చేయడం వల్ల రక్త సరఫరా మెరుగు పడుతుంది. చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. చర్మానికి సహజసిద్ధంగా తేమ లభిస్తుంది. ఆవనూనెను శిరోజాలకు సైతం రాయవచ్చు. ఇది జుట్టును, కుదుళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఆవనూనెలో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి జుట్టు కుదుళ్లను సంరక్షిస్తాయి. జుట్టు కుదుళ్ల వద్ద ఉండే దురదను తగ్గిస్తాయి. దీంతోపాటు చుండ్రు సమస్య నుంచి బయట పడవచ్చు. ఆవనూనెను తరచూ ఉపయోగిస్తుంటే శిరోజాలు ఒత్తుగా పెరిగి దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి.

### ఎలా వాడాలి..?

ఆవనూనెను వంట చేసేందుకు ఉపయోగించవచ్చు. దీన్ని పలు రకాల కూరల్లో, ఊరగాయల తయారీలో వాడుతారు. వేపుళ్లకు కూడా ఉపయోగిస్తారు. కానీ ఆవనూనెతో వేపుళ్లు చేయకూడదు. ఆవనూనెను ఊరగాయల తయారీకి ఉపయోగించడం వల్ల ఎక్కువ కాలం పాటు నిల్వ ఉంటాయి. పప్పు లాంటి కూరలను చేసినప్పుడు ఆవనూనెను వేస్తే ఎంతో రుచిగా ఉంటాయి. ఆవనూనెను శరీరానికి బాగా పట్టించి మసాజ్ చేయాలి. గంట సేపు అయ్యాక తలస్నానం చేయాలి. ఇలా వారంలో కనీసం 1 లేదా 2 సార్లు చేస్తుంటే శరీరంలోని వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. ఆవనూనెను నేరుగా తీసుకోలేరు. కానీ కూరల్లో లేదా సలాడ్స్ పై చల్లి తీసుకోవచ్చు. ఒక టేబుల్ స్పూన్ ఆవనూనెను తీసుకుంటే 124 క్యాలరీల శక్తి లభిస్తుంది. 14 గ్రాముల కొవ్వులు, విట మిన్ ఇ వంటి పోషకాలు లభి స్తా యి. ఆవనూనెను ఇ లా ఉపయోగిస్తుంటే అనేక లాభాలను పొందవచ్చు.

# ఉపవాసంలో తీసుకోవాల్సిన 5 బెస్ట్ డ్రింక్స్ ఇవే



దుర్గామాత అనుగ్రహం కోసం నవరాత్రులలో చాలా మంది ఉపవాసం ఉంటారు. ఉపవాస సమయంలో ఉల్లిపాయలు, వెల్లుల్లి తినకూడదు. మాంసాహారం, మద్యాన్ని, ధూమపానాన్ని పూర్తిగా మానేయాలి. సాధారణ ఉప్పును వాడకుండా రాతి ఉప్పును వాడాలి. ఉపవాస నియమాలను పాటించడం, అబద్ధాలు చెప్పకుండా, కఠినమైన మాటలు వాడకుండా శాంతంగా ఉండటం వల్ల మనస్సు, శరీరం పవిత్రమవుతాయి. అయితే, శరీరాన్ని నిర్జలీకరణం చేయకుండా ఉండటానికి ఈ ఉపవాస సమయంలో ఆరోగ్యకరమైన పానీయాలు తీసుకోవడం చాలా ముఖ్యం. కాబట్టి, ఏ పానీయాలు తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదో ఇప్పుడు తెలుసుకుందాం..

### కొబ్బరి నీరు

కొబ్బరి నీరు సహజమైన శక్తి పానీయం. ఉపవాస సమయంలో కొబ్బరి నీరు అత్యంత ఆరోగ్యకరమైన, సహజమైన పానీయాలలో ఒకటి. ఎలక్ట్రోలైట్లు, పొటాషియం, ఖనిజాలతో సమృద్ధిగా ఉండే ఇది తక్షణ శక్తిని అందిస్తుంది. నిర్జలీకరణాన్ని నివారిస్తుంది. కొబ్బరి నీరు పొట్టకు తేలికగా, ఉపశమనం కలిగిస్తుంది. ఇది చర్మాన్ని హైడ్రేటెడ్‌గా, ప్రకాశవంతంగా ఉంచడానికి సహాయపడుతుంది.

### పాలు, ఖర్జూర షేక్

ఉపవాసం ఉన్నప్పుడు శక్తిని పొందడానికి, ఎక్కువ సేపు ఆకలిని నియంత్రించడానికి పాలు, ఖర్జూర షేక్ చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. పాలు ప్రోటీన్, కాల్షియంను అందిస్తాయి. అయితే ఖర్జూర ఇనుము, ఫైబర్, సహజ తీపి పదార్థాలను అందిస్తుంది. ఈ పానీయం అలసట నుండి ఉపశమనం కలిగిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేస్తుంది. ఈ షేక్ తక్షణ శక్తిని అందిస్తుంది.

### నిమ్మరసం

ఈ పానీయం శరీరంలో విష పదార్థాలను తొలగించడానికి సహాయపడుతుంది. ఉపవాస సమయంలో నిమ్మరసం తాగడం వల్ల శరీరం విషాన్ని తొలగిస్తుంది. జీర్ణక్రియ మెరుగుపడుతుంది. దీనిలోని విటమిన్ సి కంటెంట్ రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. చర్మానికి సహజమైన మెరుపును తెస్తుంది. కావాలనుకుంటే, మీరు పానీయంలో రాతి ఉప్పు, తేనెను జోడించవచ్చు, ఇది దాని రుచిని పెంచుతుంది. బరువు తగ్గడానికి కూడా సహాయపడుతుంది.

### మఖానా, బాదం స్మూతీ

మఖానా, బాదం రెండింటినీ ఉపవాసానికి సూపర్‌ఫుడ్‌గా పరిగణిస్తారు. వాటితో తయారు చేసిన స్మూతీ ఆరోగ్యకరమైనది. అంతేకాకుండా రుచికరంగా కూడా ఉంటుంది. దీన్ని తయారు చేయడానికి, నానబెట్టిన మఖానా, బాదంలను పాలలో కలిపి, కొద్దిగా తేనె జోడించండి. ఈ స్మూతీలో ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్ అధికంగా ఉంటాయి, ఇది మిమ్మల్ని ఎక్కువసేపు కడుపు నిండి ఉండేలా చేస్తుంది. రెట్టింపు శక్తిని అందిస్తుంది.

### మజ్జిగ

ఇది శీతలీకరణ, జీర్ణక్రియను పెంచుతుంది. ఉపవాస సమయంలో మజ్జిగ తాగడం చాలా మంచిది. ఇది శరీరాన్ని చల్లబరుస్తుంది, నిర్జలీకరణాన్ని నివారిస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మజ్జిగలో రాతి ఉప్పు, జీలకర్ర పొడి, పుదీనా జోడించడం వల్ల దాని రుచి పెరుగుతుంది. ఇది చర్మాన్ని హైడ్రేట్‌గా ఉంచుతుంది. గ్యాస్, ఆమ్లత్వం వంటి సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది.

ఉపవాసం సమయంలో ఈ ఐదు ఆరోగ్యకరమైన పానీయాలను మీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల శక్తి లభిస్తుంది. అంతేకాకుండా, అలసట నుండి ఉపశమనం పొందుతారు. కొబ్బరి నీరు, పాలు-ఖర్జూర షేక్, నిమ్మకాయ రసం, మఖానా-బాదం స్మూతీ, మజ్జిగ అన్నీ ఆరోగ్యంగా ఉండటమే కాకుండా ఆరోగ్యకరమైన చర్మాన్ని, జీర్ణక్రియను కూడా నిర్వహిస్తాయి.

# కిస్మిస్ లను వేసి మరిగించిన పాలను రోజూ తాగండి..

## ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయి..!



మనల్ని ఆరోగ్యంగా ఉంచడంలో పాలు ఎంతో ముఖ్య పాత్ర పోషిస్తాయి. పాలలో మన శరీరానికి కావల్సిన దాదాపు అన్ని పోషకాలు ఉంటాయి. కనుకనే పాలను సంపూర్ణ పౌష్టికాహారంగా పిలుస్తారు. పాలను తాగడం ఎంతో పురాతన కాలం నుంచి వస్తున్న ఆహారపు అలవాటు. పాలలో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. కనుకనే చిన్నా, పెద్దా తేడా లేకుండా అందరూ పాలను తాగాలని పోషకాహార నిపుణులు, వైద్యులు చెబుతుంటారు. అయితే పాలలో చక్కెర కలపకుండా కొన్ని కిస్మిస్‌లను వేసి బాగా మరిగించి అనంతరం ఆ పాలను తాగాల్సి ఉంటుంది. ఇలా పాలలో కిస్మిస్‌లను వేసి మరిగించి తాగడం వల్ల ఇంకా ఎక్కువ లాభాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కిస్మిస్ పాలను తాగితే అనేక వ్యాధులు నయం అవుతాయని వారు అంటున్నారు.

### రక్తహీనతకు చెక్..

కిస్మిస్‌లలో ఐరన్ అధికంగా ఉంటుంది. ఇది మన శరీరంలో ఎర్ర రక్త కణాలను ఉత్పత్తి చేస్తుంది. అందువల్ల కిస్మిస్‌లను పాలలో వేసి మరిగించి తాగితే ఐరన్ ను పొందవచ్చు. ఇది హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుతుంది. దీని వల్ల ఐరన్ లోపం తగ్గుతుంది. రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత నుంచి బయట పడవచ్చు. నీరసం, అలసట తగ్గుతాయి. కిస్మిస్‌లను పాలలో వేసి మరిగించి రాత్రి పూట తాగితే మైండ్ రిలాక్స్ అవుతుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. శరీరంలో ట్రిప్టోఫాన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఇది నిద్రను ప్రేరేపించే హార్మోన్. కనుక రాత్రి పూట కిస్మిస్ పాలను తాగితే ఒత్తిడి, ఆందోళన తగ్గి మైండ్ రిలాక్స్ అయి నిద్ర చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి తగ్గుతుంది. నాడీ మండల వ్యవస్థ ప్రశాంతంగా మారుతుంది. మరుసటి రోజు ఉదయం నిద్ర లేచే సరికి చురుగ్గా ఉత్సాహంగా ఉంటారు. రోజంతా శక్తిస్థాయిలు అధికంగా ఉంటాయి. యాక్టివ్‌గా పనిచేస్తారు.

### మలబద్దకం ఉండదు..

పాలలో కిస్మిస్‌లను వేసి మరిగించి తాగితే ఫైబర్ అధికంగా లభిస్తుంది. ఇది మలబద్దకాన్ని తగ్గిస్తుంది. జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. పాలలో క్యాల్షియం అధికంగా ఉంటుందన్న విషయం తెలిసిందే. అందువల్ల పాలను ఇలా తాగితే ఎముకలు, దంతాలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే కిస్మిస్‌లలోనూ అధిక మొత్తంలో క్యాల్షియం ఉంటుంది. దీంతోపాటు బోరాన్ కూడా లభిస్తుంది. అందువల్ల కిస్మిస్‌లను పాలలో వేసి మరిగించి తాగితే పెద్ద మొత్తంలో క్యాల్షియంను పొందవచ్చు. దీంతోపాటు బోరాన్ కూడా లభిస్తుంది కనుక ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి. ముఖ్యంగా వయస్సు మీద పడడం వల్ల వచ్చే ఆస్టియోపోరోసిస్ వంటి ఎముకల సంబంధిత సమస్యలు రాకుండా చూసుకోవచ్చు.

### ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి..

కిస్మిస్ పాలను తాగడం వల్ల యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా లభిస్తాయి. ముఖ్యంగా ఫ్లేవనాయిడ్స్, పాలిఫినాల్స్ అధికంగా లభిస్తాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి తగ్గేలా చేస్తాయి. దీంతోపాటు విటమిన్లు, మినరల్స్‌ను కూడా మనం పొందవచ్చు. ఇవన్నీ రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తాయి. దీంతో ఇన్ ఫెక్షన్లు తగ్గిపోతాయి. కిస్మిస్‌లలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది బీపీని నియంత్రిస్తుంది. కిస్మిస్‌లలో ఉండే ఫైబర్ మన శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. ఇలా కిస్మిస్‌లను వేసి మరిగించిన పాలను తాగుతుంటే అనేక లాభాలను పొందవచ్చు.

# పుట్టుకతోనే 41,000 మంది పిల్లలకు గుండె జబ్బులు



కర్ణాటకలో గత మూడు సంవత్సరాలలో 41,000 మంది పిల్లలకు పుట్టుకతో వచ్చే గుండె జబ్బులు ఉన్నట్లు పరీక్షల్లో తేలింది. వీరిలో కేవలం సగం మంది మాత్రమే తగిన చికిత్స తీసుకున్నట్లు తెలిసింది. రాష్ట్ర యువతలో గుండెపోటులు పెరుగుతున్న తరుణంలో ఈ షాకింగ్ సమాచారం బయటపడింది. పుట్టుకతోనే గుండె జబ్బులు ఉన్న దాదాపు 20,000 మంది పిల్లలు చికిత్స పొందకపోవడం గుండెపోటు వంటి కేసుల ఆందోళనను పెంచింది.

### పుట్టుకతో వచ్చే గుండె జబ్బు అంటే ఏమిటి?

పుట్టుకతోనే గుండె సమస్య ఉండే పరిస్థితిని పుట్టుకతోనే గుండె జబ్బు అంటారు. ఇక్కడ, శిశువు గుండెలో సమస్యలు పిండం సమయంలో అభివృద్ధి చెందుతాయి. పుట్టిన తర్వాత కూడా ఉంటాయి. కర్ణాటకలో రాష్ట్రీయ బాల్ స్వాస్థ్య కార్యక్రమం కింద ఈ సమస్యను గుర్తిస్తారు. రోగ నిర్ధారణ తర్వాత, ప్రభావితమైన పిల్లలను సువర్ణ ఆరోగ్య సురక్ష ట్రస్ట్, ఆయుష్మాన్ భారత్ - ఆరోగ్య కర్ణాటక యోజన ద్వారా ఉచిత చికిత్స అందించే ప్రత్యేక ఆసుపత్రులకు సూచిస్తారు.

### ఏం చేయాలి?

శిశువు గర్భంలో ఉన్నప్పుడే అనేక పుట్టుకతో వచ్చే గుండె సమస్యలను సాధారణ స్కానింగ్ ద్వారా గుర్తించవచ్చు. అయితే, పుట్టిన తర్వాత ఆ సమస్యను పట్టించుకోకపోతే, అది పెద్ద సమస్యగా మారుతుంది. పుట్టుకతో వచ్చే గుండె జబ్బులు ముందుగానే గుర్తిస్తే పూర్తిగా సమస్య చిన్నగా ఉన్నప్పుడే చికిత్స ద్వారా నయం చేసుకునే అవకాశం ఉంటుంది. సకాలంలో గుర్తించి వెంటనే చికిత్స చేస్తే, పిల్లలు సాధారణ జీవితాన్ని గడపవచ్చని నిపుణులు చెబుతున్నారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..





దంపును సీజ్ చేస్తున్న అధికారులు (ఫైల్)

# సీజ్ చేసిన ఇసుక డంప్ మాయం?

**వారం క్రితం 4 దంపులు సీజ్..**

**అధికారుల కళ్లుగప్పి డంప్ మాయం..**

**నేటి సాక్షి, తిమ్మాపూర్:** తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో పోలీసు, రెవెన్యూ అధికారులు సీజ్ చేసిన ఇసుక డంప్ మాయమైన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. వారం క్రితం అధికారులు అక్రమంగా నిల్వచేసిన నాలుగు దంపులను సీజ్ చేశారు. అయితే వాటిపై నిఘా పెట్టాల్సిన అధికారుల నిర్లక్ష్యం కారణంగా కొందరు ప్రబుద్ధులు మర్నాడు రాత్రికి రాత్రే దంపును మాయం చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని విచారించగా.. 'ఇందిరమ్మ ఇండ్లకు తామంతా ఇసుక పోసుకున్నామనీ, ఆ ఇసుకను అధికారులు సీజ్ చేశారంటూ' గ్రామస్తులు వారికి చెప్పారు.

**కొత్తపల్లిలో ఏసీపీ తనిఖీలు..**

ఇసుక డంప్ మాయమైన విషయం తెలుసుకున్న రూరల్ ఏసీపీ కొత్తపల్లిలో దంపులున్న స్థలాలను పరిశీలించినట్లు తెలిసింది. కాగా, ఇప్పటికే వాగు శివారు ప్రాంతాల్లో ఉన్న ఎన్నో ఇసుక దంపులు పోలీసుల అనుమతితోనే ఇసుక అక్రమార్కులు తరలించారనీ, ఈ డంప్ విషయం సైతం వారికి తెలియకుండా ఎలా ఉంటుందని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఏదిఏమైనా అధికారులు సీజ్ చేసిన డంప్ వారికి తెలియకుండా మాయమవ్వడం అధికారుల పనితీరుకు అద్దం పడుతోంది.

# వేములవాడ రాజన్న ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు షురూ

**నేటి సాక్షి, వేములవాడ :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం భక్తి శ్రద్ధలతో ఆరంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో పుణ్యావచనంతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అమ్మవారు శైలపుత్రి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి అభిషేకం, సతీసమేత పూజ, పరివార దేవతలకు అభిషేకాలు, గాయత్రి హవనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అంతేకాకుండా, సుహాసిని పూజ, గ్రామసేవలు కూడా ప్రారంభమయ్యాయి. భక్తులు ఆలయా నికి తరలివచ్చి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తిమయ వాతావరణంతో కళకళలాడింది. రాజన్న ఆలయంలో సోమవారం సాయంత్రం జరగాల్సిన హంసవాహనంపై అమ్మవారి పల్లకి సేవ ఊరేగింపు కార్యక్రమం వర్షం కారణంగా కారణంగా రద్దు చేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు.




# స్మార్ట్‌సిటీ పనుల్లో జాప్యం లేకుండా చూడండి

- అర్ధంతంగా రూ.11.72 కోట్ల పనులు
- అసంపూర్తి పనులతో మూడు డివిజన్ల ప్రజల ఇక్కట్లు
- మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్‌సమి
- ప్రజావాణిలో కమిషనర్‌కు వినతి



**నేటి సాక్షి, కరీంనగర్:** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో స్మార్ట్ సిటీ కింద చేపట్టిన పనుల్లో జాప్యం లేకుండా చూడాలని మాజీ డిప్యూటీ మేయర్‌అబ్బాస్‌సమి కోరారు. సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణిలో మున్సిపల్ కమిషనర్‌కు అర్జీ అందజేశారు. ఈ సందర్భంగా అబ్బాస్‌సమి మాట్లాడుతూ కార్పొరేషన్‌లోని 4వ, 5వ, 27వ డివిజన్లలో స్మార్ట్‌సిటీ పనుల్లో భాగంగా తుఫాను నీటి కాలువలను బలోపేతం చేయడానికి సుమారు రూ.11.72 కోట్ల పనులు మంజూరయ్యాయని చెప్పారు. ఇందులో కొన్ని చోట్ల ప్రారంభం కాగా, మరి కొన్ని చోట్ల పనులను అసలుకే ముట్టుకోలేదన్నారు. టాటా హాస్పిటల్ నుంచి జిల్లా వజ్రమ్మ ఫంక్షన్ హాల్ దగ్గర వరకు ఆర్సీసీ ఎస్ డబ్ల్యు డ్రెయిన్ల కోసం 927 మీటర్ల ప్రతిపాదిత పొడవును రూ.4.14 కోట్ల వ్యయంతో అంచనా వేయగా, 40శాతం వరకు పనులు జరిగాయని పేర్కొన్నారు. పనులు పూర్తి కాకపోవడంతో, తేలికపాటి వర్షం వచ్చినప్పుడల్లా, రోడ్డుపై నుండి 4 అడుగుల ఎత్తు వరకు నీరు ప్రవహిస్తున్నదని, ఇది ప్రయాణికులకు చాలా ఇబ్బందిని కలిగిస్తున్నదన్నారు. రోడ్ నెం.7 నుంచి ప్రావిస్టా నుంచి డ్రెయిన్ నెం.2 వరకు ఆర్సీసీ సైడ్‌వాల్ డ్రెయిన్ల కోసం 2164.47 మీటర్ల పొడవుతో రూ.7.58 కోట్లుగా అంచనా వేశారని, ఈ పని ఇంకా ప్రారంభించలేదని చెప్పారు. ఈ సమస్యను ఇటీవల చాలాసార్లు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్, మాజీ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినా, ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని, స్మార్ట్‌సిటీ పనులు త్వరగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, నివేదిక సమర్పించాలని సంబంధిత డీఈకి మున్సిపల్‌కమిషనర్ ఆదేశాలు జారీ చేసినట్టు అబ్బాస్ సమి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు అజర్‌దబీర్, అలీబా తదితరులు పాల్గొన్నారు.




# ప్రజావాణి కి 120 దరఖాస్తులు

**నేటి సాక్షి, సిరిసిల్ల:** జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి మొత్తం 120 దరఖాస్తులు వచ్చాయి. ప్రజల నుంచి అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అర్జీలు స్వీకరించారు. అనంతరం ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖకు 28, డీఆర్డీఓకు 27, హౌసింగ్ శాఖకు 16, ఎస్డీసీకి 12, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, జిల్లా పంచాయతీ అధికారికి ఐదు చొప్పున, జిల్లా విద్యాధికారి, జిల్లా ఉపాధి కల్పన అధికారికి నాలుగు చొప్పున, ఎస్పీ ఆఫీస్ కు 3, ఏడీ (ఎస్ ఎల్ ఆర్), జిల్లా పౌర సరఫరాల అధికారి, అటవీ శాఖ, సెస్ కు రెండు చొప్పున, జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా రవాణా శాఖ అధికారి, సీపీఓ, డీఏఓ, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి, ఎల్డీఎం, జీఎం ఇండస్ట్రీస్, ఎంపీడీవో తంగళ్ళపల్లికి ఒకటి చొప్పున వచ్చాయి. కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

**గ్రీవెన్స్ డేలో 24 ఫిర్యాదులు స్వీకరణ**

**ఎస్పీ మహేష్ బి.గితే**



**నేటి సాక్షి, సిరిసిల్ల:** ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 24 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించేలా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూ-ర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

నేటి సాక్షి

TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

మంగళవారం 23 సెప్టెంబర్ 2025 కరీంనగర్




# పాకిస్థాన్‌తో పోటీ ఏంటి?

## టీమ్ఇండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్




భారత్-పాకిస్తాన్ మ్యాచ్ ఇకపై బిగ్గెస్ట్ రైవలరీ మ్యాచ్ కాదని టీమ్ఇండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ అన్నారు. ఇరు జట్ల గెలుపోటములు తెలుసుకుంటే.. ఇది గొప్ప రైవలరీ అవ్వదని ఆయన అన్నారు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు పాకిస్థాన్ ఫ్యాన్స్ మండిపోయేట్టు చేస్తున్నాయి.ఆసియా కప్ 2025 సూపర్ 4 రౌండ్‌లో భారత్ తన తొలి మ్యాచ్‌లో పాకిస్థాన్‌ను ఓడించింది. ఈ ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లో వారు 172 పరుగుల లక్ష్యాన్ని సులభంగా సాధించారు. పాకిస్తాన్‌పై భారత జట్టు భారీ విజయం సాధించిన తర్వాత.. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ ప్రెస్ కాన్ఫిరెన్స్‌లో పాకిస్థాన్ జట్టుపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. పాక్ జట్టుపై చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు క్రికెట్ ఫ్యాన్స్ విపరీతంగా వైరల్ చేస్తున్నారు. భారతదేశం-పాకిస్తాన్ మ్యాచ్ రైవలరీ మ్యాచ్ కాదని.. పాకిస్థాన్ బలమైన జట్టు కాదని ఆయన చేసిన ప్రకటనతో పాకిస్థాన్ ఫ్యాన్స్ అందరూ మండిపడుతున్నారు. ఈ క్రమంలో టీమ్ఇండియా ఫ్యాన్స్ మాత్రం పండగ చేసుకుంటున్నారు. ఆదివారం దుబాయ్‌లో జరిగిన మ్యాచ్‌లో సల్మాన్ అలీ ఆఘా కెప్టెన్సీలోని పాకిస్థాన్ జట్టును టీమ్ఇండియా మరోసారి మట్టికరిపించింది. ఈ పరిస్థితిలో మ్యాచ్ తర్వాత జరిగిన విలేకరుల సమావేశంలో ఒక పాకిస్తాన్ జర్నలిస్ట్ భారతదేశం-పాకిస్తాన్ మ్యాచ్ గురించి ఒక ప్రశ్నను లేవనెత్తారు. సూర్యకుమార్ ఆలోచించకుండా.. “నేను ఈ ప్రశ్నకు ఒక విషయం చెప్పాలనుకుంటున్నాను. మీరందరూ భారతదేశం-పాకిస్తాన్ మ్యాచ్ గురించి ప్రశ్నలు అడగడం మానేయాలని నేను భావిస్తున్నాను” అని స్పందించారు. “రెండు జట్లు 15-20 మ్యాచ్‌లు ఆడగా.. గెలుపు-ఓటముల రికార్డు 7-7 లేదా 8-7 అయితే, అది మంచి రైవలరీ మ్యాచ్ అంటారు. అలాంటివి అసలైన మ్యాచ్‌లు. కానీ గెలుపు-ఓటముల రికార్డు 13-0 లేదా 10-1 లాగా ఏకపక్షంగా ఉంటే.. దానిని రైవలరీ మ్యాచ్ అని ఎలా పిలుస్తారు? మేము వారి కంటే మెరుగైన క్రికెట్ ఆడాము” అని టీమ్ఇండియా కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ కుండబద్ధలు కొట్టారు. గత ఎనిమిది రోజుల్లో భారత్ రెండుసార్లు పాకిస్థాన్‌ను ఓడించినందున సూర్యకుమార్ కామెంట్స్ ఇప్పుడు మరింత ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. సూపర్ 4 రౌండ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ 171 పరుగులు చేసింది. 172 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో భారత్ 18.5 ఓవర్లలోనే విజయం సాధించింది. ఓపెనర్లు అభిషేక్ శర్మ, శుభ్‌మాన్ గిల్ ల కృషితో ఈ విజయం సాధ్యమైంది. పాకిస్థాన్ తరఫున సాహిబ్‌జాదా ఫర్హాన్ ప్రశాంతంగా అర్ధ సెంచరీ సాధించాడు. కానీ మిగతా ఆటగాళ్లెవరూ ఆకట్టుకోలేకపోయారు. భారత పార్ట్ టైమ్ బౌలర్ శివమ్ దూబే కీలక వికెట్లు తీసి పాకిస్థాన్ పరుగుల వేగాన్ని తగ్గించాడు. గత 15 ఏళ్లలో భారత్-పాకిస్థాన్ జట్ల మధ్య జరిగిన 31 మ్యాచ్‌లలో భారత్ ఆధిపత్యం చెలాయించింది. 23 మ్యాచ్‌లలో విజయం సాధించింది. టెస్టులు, వన్డేల్లో పాకిస్తాన్ మొత్తం మీద ఆధిక్యంలో ఉండగా.. టీ20ల్లో భారత్ 15 మ్యాచ్‌లలో 11 మ్యాచ్‌లలో విజయం సాధించి తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. ఈ గణాంకాలు సూర్యకుమార్ యాదవ్ వాదనకు బలం చేకూరుస్తున్నాయి.



## అభిషేక్ శర్మ రికార్డుల మోత..

భారత ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ అభిషేక్ శర్మ పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్లో వీర విహారం చేశాడు. ఆదివారం రాత్రి పాక్‌తో జరిగిన మ్యాచులో అభిషేక్ 39 బంతుల్లో 74 పరుగులు చేసి హాఫ్ సెంచరీతో అదరగొట్టాడు. ఈ ఇన్నింగ్స్ లో తొలి బంతికే సిక్స్ కొట్టి ఔరా అనిపించాడు. అంతర్జాతీయ టీ20ల్లో తొలి బంతికి రెండు మ్యాచ్‌లలో సిక్స్‌లు బాదిన తొలి భారత బ్యాటర్‌గా నిలిచాడు. అభిషేక్ నిన్నటి IND vs PAK మ్యాచులో 6 ఫోర్లు, 5 సిక్సర్లు బాదాడు. ఈ భారత బ్యాట్స్‌మన్ కేవలం 29 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించాడు. దీంతో పాకిస్తాన్ మీద అత్యంత వేగంగా అర్ధ సెంచరీ సాధించిన భారత బ్యాటర్‌గా ఘనత సాధించాడు. ఈ అద్భుత ఇన్నింగ్స్‌కుగానూ అభిషేక్ ‘ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్’గా ఎంపికయ్యాడు. పాకిస్తాన్తో జరిగిన మ్యాచ్లో తన గురువు యువరాజ్ రికార్డును కూడా అభిషేక్ శర్మ బద్దలు కొట్టాడు. భారత్, పాకిస్తాన్ మధ్య మ్యాచ్ ఎల్లప్పుడూ హై-వోల్టేజ్ పోరు తప్పదు. ఈ మ్యాచ్లో ఆటగాళ్లు భారీ పరుగుల కోసం ప్రయత్నిస్తారు. అదే సమయంలో భారత్-పాకిస్తాన్ మధ్య జరిగిన మ్యాచ్లో అత్యంత వేగంగా అర్ధ శతకాలు బాదిన ఆటగాళ్లలో 2 దేశాల బ్యాటర్లు ఉన్నారు. ఈ జాబితాలో మహ్మద్ హఫీజ్ నెంబర్ వన్ గా ఉన్నాడు.భారత్, పాకిస్తాన్ మధ్య జరిగే మ్యాచ్లో అత్యంత వేగంగా అర్ధ శతకం సాధించిన రికార్డు పాకిస్తాన్ బ్యాటర్ మహమ్మద్ హఫీజ్ పేరిట ఉంది. హఫీజ్ 2012లో అహ్మదాబాద్ వేదికగా 23 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు.భారత ఓపెనర్ అభిషేక్ శర్మ ఈ జాబితాలో రెండో స్థానంలో ఉన్నాడు. అభిషేక్ పాకిస్తాన్తో నిన్న జరిగిన మ్యాచ్లో దాదాపు 190 స్ట్రైక్ రేట్‌తో 74 పరుగులు చేశాడు. అభిషేక్ కేవలం 24 బంతుల్లోనే అర్ధ సెంచరీ సాధించాడు.భారత ఆల్ రౌండర్ బ్యాటర్ యువరాజ్ సింగ్ ఈ జాబితాలో మూడో స్థానంలో నిలిచాడు. యువరాజ్ 2012లో అహ్మదాబాద్ వేదికగా పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో 29 బంతుల్లో అర్ధ శతకం చేశాడు. పాకిస్తాన్ బ్యాటర్ ఇఫ్తిఖర్ అహ్మద్ ఈ జాబితాలో 4వ స్థానంలో నిలిచాడు. ఇఫ్తిఖర్ 2022లో మెల్‌బోర్న్ వేదికగా భారత్‌తో జరిగిన మ్యాచ్లో 32 బంతుల్లో అర్ధ శతకం బాదాడు. పాకిస్తాన్ బ్యాటర్ మిస్బా ఉల్ హక్ ఈ జాబితాలో 5వ స్థానంలో ఉన్నాడు. 2007లో దర్బన్లో జరిగిన మ్యాచులో మిస్బా 33 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించాడు.పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచులో వేగంగా హాఫ్ సెంచరీ చేసిన భారత బ్యాటర్ గా నిలిచాడు. అంతర్జాతీయ టీ20ల్లో తొలి బంతికే సిక్సర్లు రెండు మ్యాచులలో కొట్టిన తొలి భారత బ్యాటర్ అభిషేక్. దాంతో పాటు అత్యంత వేగంగా 50 సిక్సర్లు బాదిన తొలి బ్యాటర్ కూడా ఇతడే. టీ20ల్లో ఎదుర్కొన్న అతి తక్కువ బంతుల్లోనే 50 సిక్స్‌లు బాదిన రికార్డు సాధించాడు. తాను ఎదుర్కొన్న 331 బంతుల్లో అభిషేక్ శర్మ 50 సిక్సర్లు బాదాడు. గతంలో ఈ రికార్డు వెస్టిండీస్ బ్యాటర్ ఎవిన్ లూయిస్ (366 బంతుల్లో) పేరిట ఉండేది. ఈ జాబితాలో 3వ స్థానంలో రస్సెల్, 5వ స్థానంలో భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఉన్నాడు.

## బ్యాటర్లే బౌలర్‌లను స్లెడ్జ్ చేస్తున్నారు

### భారత మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్




ఆసియా కప్ 2025లో భాగంగా భారత జట్టు పాకిస్తాన్‌ను వరుసగా రెండో సారి ఓడించింది. సూపర్-4 మ్యాచ్ లో భారత్ 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో భారత బ్యాటర్లు ముఖ్యంగా అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ పాకిస్తానీ బౌలర్లను స్లెడ్స్ చేయడంతో వాతావరణం ఉద్రిక్తంగా మారింది. క్రికెట్లో బౌలర్ బ్యాటర్‌ను రెచ్చగొట్టడం సాధారణం. కానీ ఈ సారి బ్యాటర్లు దీటుగా బదులిచ్చారు. ఇది అందరినీ ఆశ్చర్యపరిచింది. పాకిస్తాన్ జట్టు ముందుగా బ్యాటింగ్ చేసి 171 పరుగులు చేసింది. ఇది మంచి స్కోరే అయినప్పటికీ భారత ఓపెనర్లు అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ మొదటి బంతి నుంచే పాకిస్తానీ బౌలర్లపై దాడి చేయడం మొదలుపెట్టారు.ఇన్నింగ్స్ మొదటి బంతిని సిక్సర్ కొట్టిన తర్వాత అభిషేక్ శర్మ పాక్ పేసర్ షాహీన్ అఫ్రిదిని స్లెడ్జ్ చేశాడు. దీనికి ప్రతీకారంగా, తర్వాతి ఓవర్లో గిల్ రెండు ఫోర్లు కొట్టి, షాహీన్ వైపు చూస్తూ ఏదో అన్నాడు.ఐదో ఓవర్లో హారిస్ రౌఫ్ బౌలింగ్ చేస్తున్నప్పుడు.. మొదట అతను అభిషేక్‌ను రెచ్చగొట్టడానికి ప్రయత్నించాడు. అయితే గిల్ ఆ ఓవర్ చివరి బంతికి ఫోర్ కొట్టిన తర్వాత రౌఫ్‌ను స్లెడ్జ్ చేశాడు. ఆ తర్వాత నాన్-స్ట్రైకర్ ఎండ్‌లో ఉన్న అభిషేక్ కూడా రౌఫ్‌తో వాగ్వాదానికి దిగాడు. అంపైర్ మధ్యలో వచ్చి పరిస్థితిని అదుపులోకి తెచ్చాడు.ఈ ఘర్షణల సమయంలో కామెంటరీ చేస్తున్న భారత మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ కూడా ఆశ్చర్యపోయాడు. “బహుశా ఇది మొదటిసారి అనిపిస్తుంది. బ్యాటర్లే బౌలర్‌లను స్లెడ్జ్ చేస్తున్నారు” అని ఆయన తన కామెంటరీలో పేర్కొన్నాడు. సాధారణంగా, బౌలర్లు బ్యాటర్ల ఏకాగ్రతను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తారు, కానీ ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్ ఆటగాళ్ల అహంకారానికి భారత బ్యాటర్లు తమ బ్యాట్‌తోనే కాకుండా, మాటలతో కూడా సమాధానం ఇచ్చారు. ఈ మ్యాచ్‌లో భారత బ్యాటర్లు పాకిస్తానీ బౌలర్లకు బౌండరీ లైన్ వైపు వేలు చూపిస్తూ వెక్కిరించడం కూడా కనిపించింది. ఈ సంఘటనలు మైదానంలో క్రీడాస్ఫూర్తికి విరుద్ధంగా ఉన్నప్పటికీ, పాకిస్తాన్ ఆటగాళ్లు ముందుగా చేసిన నాటకాలకు ఇవి ఒక ప్రతీకారంగా నిలిచాయి. గ్రూప్ మ్యాచ్‌లో భారత ఆటగాళ్లు పాకిస్తాన్‌తో చేతులు కలపకపోవడంతో ఈ మ్యాచ్‌ను పాకిస్తాన్ ప్రతీకార మ్యాచ్‌గా భావించింది, కానీ వారికి మరో ఓటమి తప్పలేదు.

## రిటైర్మెంట్ వెనక్కి తీసుకున్న క్వింటన్ డికాక్




సౌతాఫ్రికా స్టార్ బ్యాటర్ క్వింటన్ డికాక్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. వన్డే రిటైర్మెంట్ వెనక్కితీసుకుంటున్నట్లు ప్రకటించాడు. 2023 వన్డే వరల్డ్‌కప్ టోర్నీతో వన్డేలకు గుడ్ బై చెప్పాడు. ఆ తర్వాత ఏడాది అమెరికా, వెస్టిండీస్ సంయుక్త వేదికగా జరిగిన 2024 టీ20 వరల్డ్‌కప్‌లో ఆడాడు. ఈ టోర్నీ ఫైనల్ మ్యాచ్ తర్వాత సఫారీ జట్టు తరఫున డికాక్ మళ్లీ బరిలోకి దిగలేదు. ఇప్పుడు రిటైర్మెంట్ వెనక్కితీసుకోవడంతోనే వచ్చే నెలలో పాకిస్థాన్‌తో జరగనున్న టీ20, వన్డే జట్టులో చోటు దక్కించుకున్నాడు. అయితే టీ20 వరల్డ్‌కప్ తర్వాత పొట్టి ఫార్మాట్‌లో ఆడకపోయినా, రిటైర్మెంట్ మాత్రం ప్రకటించలేదు. ఇక టెస్టులకు 2021లోనే రిటైర్మెంట్ ప్రకటించాడు. అదే ఏడాది టెస్టుల్లో సౌతాఫ్రికాకు ప్రాతినిధ్యం వహించాడు. గతేడాది డికాక్‌కు సెంట్రల్ కాంట్రాక్ట్ దక్కించుకోలేదు. ఇక తాజాగా రిటైర్మెంట్ వెనక్కి తీసుకున్న వెంటనే రెండు ఫార్మాట్లలో జట్టులో చోటు దక్కించుకున్నాడు. వరల్డ్‌కప్ టోర్నమెంట్లకు ముందు డికాక్ తిరిగిరావడం సౌతాఫ్రికా జట్టుకు బూస్ట్ ఇస్తుందనే చెప్పుకోవాలి.అయితే వచ్చే ఏడాది టీ20 వరల్డ్?కప్, ఆపై సంవత్సరం వన్డే ప్రపంకకప్ టోర్నమెంట్ ఉన్న నేపథ్యంలో డికాక్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కాగా, సౌతాఫ్రికా వచ్చే నెల నమీబియా, పాకిస్థాన్ పర్యటనలకు వెళ్లాల్సి ఉంది. ఇందులో అక్టోబర్ 11న నమీబియాతో ఏకైక టీ20, ఆ తర్వాత పాక్ టూర్‌లో రెండు టెస్టులు, మూడు టీ20, మూడు వన్డే మ్యాచ్?లు ఆడాల్సి ఉంది. పాక్ పర్యటన అక్టోబర్ 12న ప్రారంభమై నవంబర్ 08న ముగుస్తుంది. కాగా, 2013లో అంతర్జాతీయ వన్డే క్రికెట్?లో అరంగేట్రం చేశాడు. మొత్తం 155 వన్డేల్లో 45.75 సగటుతో 6770 పరుగులు చేశాడు. ఇందులో 21 సెంటరీలు, 30 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇక టీ20ల్లో 92 మ్యాచ్‌లు ఆడాడు. ఇందులో 2584 పరుగులు, 54 టెస్టుల్లో 3300 రన్స్ చేశాడు. అయితే 2021లో డికాక్ ఆఖరి టెస్టు ఆడాడు. ఆ తర్వాత మళ్లీ టెస్టుల్లో చోటు దక్కించుకోలేదు. 2023 వన్డే వరల్డ్‌కప్‌లో డికాక్ పలు రికార్డులు ఖాతాలో వేసుకున్నాడు. వరల్డ్‌కప్‌లో హిస్టరీలో అత్యధిక సెంచరీలు బాదిన దక్షిణాఫ్రికా క్రికెటర్ల జాబితాలో రెండో స్థానం సాధించాడు. దిగ్గజ బ్యాటర్ ఏబీ డివిలియర్స్(4) తర్వాత హాషీం ఆమ్లా (2), ఫాఫ్ డుప్లెసిస్ (2), హర్షల్ గిబ్స్ (2)తో సంయుక్తంగా రెండో స్థానంలో ఉన్నాడు.

## పాకిస్థాన్ జట్టుపై షోయబ్ అక్తర్ విమర్శలు



టీమిండియా చేతిలో మరోసారి ఓడిన పాకిస్థాన్ జట్టుపై ఆ టీమ్ మాజీ పేసర్, రావల్పిండి ఎక్స్‌ప్రెస్ షోయబ్ అక్తర్ విమర్శలు గుప్పించాడు. అసలు టీమ్‌మేనేజ్‌మెంట్ ఏం ఆలోచిస్తుందో తనకు అర్థం కావడం లేదని, పదే పదే తప్పుడు నిర్ణయాలు తీసుకుంటున్నారని మండిపడ్డాడు. బ్యాటింగ్, బౌలింగ్ ఏది సరిగ్గా లేదని విమర్శించాడు. తమ కెప్టెన్ సల్మాన్ అలీ అఘానే పెద్ద బొకడా గాడని, అతని వల్ల జట్టుకు నష్టం తప్పా ఒరిగేదేం లేదని ఘాటు వ్యాఖ్యలు చేశాడు. ఆసియా కప్ 2025 టోర్నీలో భాగంగా ఆదివారం జరిగిన సూపర్-4 పోరులో అద్భుత ప్రదర్శన కనబర్చిన భారత్ 6 వికెట్ల తేడాతో పాకిస్థాన్‌ను చిత్తు చేసింది. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ కాస్త పోటీ ఇచ్చినా.. భారత్ జోరుకు కళ్లెం వేయలేకపోయింది. అభిషేక్ శర్మ విధ్వంసకర హాఫ్ సెంచరీతో పాకిస్థాన్‌కు ఓటమి తప్పలేదు. ఈ మ్యాచ్ గురించి తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన అక్తర్.. పాకిస్థాన్ టీమ్ మేనేజ్‌మెంట్‌తో పాటు ఆటగాళ్లపై ఘాటైన విమర్శలు చేశాడు.’పాకిస్థాన్ టీమ్ మేనేజ్‌మెంట్ ఏం ఆలోచిస్తుందో నాకు అస్సలు అర్థం కావడం లేదు. పదే పదే తప్పుడు నిర్ణయాలు తీసుకుంటున్నారు. మిడిలార్డర్ సరిగ్గా ప్లాన్ చేయలేదు. పవర్‌ప్లేను సమర్థవంతంగా ఉపయోగించుకోవడం లేదు. బౌలర్లను కూడా తెలివిగా ఉపయోగించడం లేదు. ఆటగాళ్ల మధ్య సరైన సమన్వయం లేదు. బౌలింగ్ లైన్స్, లెంగ్త్‌లు చాలా పేలవంగా ఉన్నాయి. ఒక చెత్త బౌన్సర్‌తో బౌలింగ్ ప్రారంభించి మూల్యం చెల్లించుకున్నారు. ఆ తర్వాత పరిస్థితులు మరింత దిగజారిపోయాయి. సల్మాన్ అలీ అఘా ఏం కెప్టెన్సీ చేస్తున్నాడో అతనికే తెలియాలి. అతనే జట్టులో బలహీనమైన వ్యక్తి. అతను ఆడుతున్న స్థానానికి అసలు అర్హుడేనా.? జట్టులో అతను ఏం చేస్తున్నాడు..? అతని మంచి వ్యక్తి కావచ్చు. కానీ ఏం లాభం..? జట్టు కోసం ఏం చేస్తున్నాడు..? తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యాలా రాణిస్తు న్నాడా? కెప్టెన్‌గా అతను తీసుకునే నిర్ణయాలు జట్టును మరింత కష్టాల్లోకి నెట్టుతు న్నాయి.’అని అక్తర్ విమర్శించాడు. భారత బ్యాటర్ల విధ్వంసంతో కెప్టెన్‌గా సల్మాన్ అలీ అఘా తడబడ్డాడు. పదే పదే బౌలర్లను మార్చాడు. అంతేకాకుండా లీగ్ దశలో భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకోకుండా బ్యాటింగ్ ఎంచు కున్నాడు. అప్పుడు కూడా అక్తర్ సల్మాన్ అలీ అఘాపై విమర్శలు గుప్పించాడు. ‘మా ఐన్‌స్టిన్ బౌలింగ్ ఎంచుకోకుండా బ్యాటింగ్ ఎంచుకున్నాడు.’అని సెటైర్లు పేల్చాడు.

# కీలక ఆటగాళ్లను వదులుకోనున్న ఆర్సీబీ



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 19వ ఎడిషన్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఘనంగా ఆరంభించాలని చూస్తోంది. రజత్ పాటిదార్ నాయకత్వంలో జట్టు గత ఎడిషన్‌లో పంజాబ్ కింగ్స్‌ను ఫైనల్‌లో ఓడించి తొలి ఇండియన్ ప్రీమియర్ లీగ్ టైటిల్‌ను గెలుచుకుంది. ఇదే ఉత్సాహం వచ్చే సీజన్ స్టార్ట్ చేయాలని ప్లాన్ చేస్తోంది. అందుకే జట్టులో మార్పులు చేర్పులకు డిసెంబర్‌లో జరిగే వేలంలో పాల్గొనేందుకు కసరత్తు షురూ చేసింది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 కోసం డిసెంబ్‌లో మినీ వేలం నిర్వహిస్తారు. ఇందులో ఆటగాళ్లను కొనుగోలు చేసి జట్లలో కొన్ని మార్పులు చేయాలని అన్ని టీంలు చూస్తాయి. వేలంలో పాల్గొనేందుకు వీలుగా ముందు జట్లు కొంతమంది ఆటగాళ్లను రిలీజ్ చేస్తాయి. అలాంటి పనే ఆర్సీబీ కూడా చేయబోతోంది. ఆర్సీబీ నలుగురు ఆటగాళ్లను విడుదల చేయవచ్చని తెలుస్తోంది. ఇంగ్లాండ్ ఆల్ రౌండర్ లియామ్ లివింగ్‌స్టోన్‌ను ఇండియన్ ప్రీమియర్ లీగ్2025 కంటే ముందు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 8.75 కోట్ల రూపాయలకు కొనుగోలు చేసింది. అతను 2022 నుంచి 2024 వరకు పంజాబ్ కింగ్స్ తరఫున 11.50 కోట్లకు ఆడాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో అతని ప్రదర్శన తీవ్ర నిరాశపరిచింది, చనాలను అందుకోలేక పోయింది. అతను 8 ఇన్నింగ్స్‌లలో 112 పరుగులు చేశాడు. తన బౌలింగ్‌లో పెద్దగా రాణించలేకపోయాడు. కేవలం 2 వికెట్లు మాత్రమే తీసుకున్నాడు. అందుకే ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 వేలానికి ముందు లివింగ్‌స్టోన్‌ను విడుదల చేయాలని ఆర్సీబీ భావిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. గత సీజన్‌లో గాయపడిన దేవదత్ పాడిక్కల్ స్థానంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మయాంక్ అగర్వాల్‌ను నియమించుకుంది. అతను 2025లో ఆర్సీబీ తరఫున నాలుగు మ్యాచ్‌లు ఆడాడు, 148.43 స్ట్రైక్ రేట్‌తో 95 పరుగులు చేశాడు. తదుపరి సీజన్‌కు పాడిక్కల్ అందుబాటులో ఉంటాడు, కాబట్టి వేలానికి ఎక్కువ డబ్బు సంపాదించడానికి జట్టు మయాంక్ ను విడుదల చేయడాన్ని మొగ్గు చూపే అవకాశం ఉంది. మయాంక్ అగర్వాల్ రికార్డులో ఐదు జట్లకు 131 మ్యాచ్‌లు ఉన్నాయి, 2,756 పరుగులు చేశాడు. అతను ఒక సెంచరీ మరియు 13 హాఫ్ సెంచరీలు చేశాడు. దక్షిణాఫ్రికా ఫాస్ట్ బౌలర్ లుంగి ఎంగ్డి మంచి బౌలర్, కానీ అతను పెద్దగా ప్రభావం చూపలేదు. అతన్ని మొదట చెన్నై, తరువాత ఢిల్లీ క్యాపిటల్స్ 50 లక్షలకు కొనుగోలు చేశాయి. గత ఎడిషన్‌కు ముందు, అతన్ని బెంగుళూరు 1 కోటి రూపాయలకు కొనుగోలు చేసింది. ఇది అతని బేస్ ప్రైస్. అయితే, అతను మొత్తం సీజన్‌లో కేవలం 2 మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు, 4 వికెట్లు తీసుకున్నాడు. రికార్డుల గురించి చెప్పాలంటే, 2018 నుంచి ఆడుతున్న లుంగి ఎంగ్డీ 16 మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు, ఏ సీజన్‌లోనూ అతను అన్ని మ్యాచ్‌లు ఆడలేదు. ఆ మ్యాచ్‌లలో అతనికి 29 వికెట్లు ఉన్నాయి.బెంగుళూరు వేలానికి ముందు అతన్ని విడుదల చేయవచ్చు. లియామ్ లివింగ్‌స్టోన్ 49 మ్యాచ్‌లలో ఏడు హాఫ్ సెంచరీలతో సహా 1051 పరుగులు చేశాడు. అతని స్ట్రైక్ రేట్ 158.76, 13 వికెట్లు కూడా తీసుకున్నాడు.

# మీ ప్రేమాభిమానాలే ఇంతవాడిని చేశాయి

## 47 ఏళ్ల చిత్ర ప్రయాణంపై చిర్ ఎమోషన్

తన తొలి చిత్రం 'ప్రాణం ఖరీదు' విడుదలై నేటికి 47 ఏళ్లు అయిన సందర్భంగా అగ్ర కథానాయకుడు చిరంజీవి పోస్ట్ పెట్టారు. ఆ చిత్రాన్ని గుర్తుచేసుకుంటూ అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. నటుడిగా తనకు ఈ చిత్రం ప్రాణం పోసిందన్నారు. 22 సెప్టెంబర్ 1978.. కొణిదెల శివశంకర వరప్రసాద్ అనే నేను 'ప్రాణం ఖరీదు' చిత్రంతో మీకు పరిచయమయ్యాను. ఈ సినిమా విడుదలై నేటికి 47 ఏళ్లు దిగ్విజయంగా పూర్తయ్యాయి. ఈ సినిమా ద్వారా నాకు నటుడిగా ప్రాణం పోసి.. మీ అన్నయ్యగా, కొడుకుగా, మీ కుటుంబ సభ్యుడిగా, ఒక మెగాస్టార్‌గా.. అనుక్షణం నన్ను ఆదరించి, అభిమానించిన తెలుగు సినిమా ప్రేక్షకులకు ఎప్పుడూ కృతజ్ఞుడినై ఉంటాను. నేటికి 155 సినిమాలను నేను పూర్తి చేసుకున్నాను అంటే.. అందుకు కారణం నిస్వార్థమైన మీ ప్రేమే. ఈ 47 ఏళ్లలో నేను పొందిన ఎన్నో అవార్డులు, గౌరవ మర్యాదలు నావి కావు, మీ అందరివీ, మీరందించినవి. మనందరి మధ్య ఈ ప్రేమానుబంధం ఎప్పటికీ ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నా అని చిరంజీవి తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. చిరంజీవి కథానాయకుడిగా నటించిన తొలి చిత్రం 'పునాది రాళ్లు'. అయితే, ఆ తర్వాత నటించిన 'ప్రాణం ఖరీదు' ముందుగా విడుదల కావటం గమనార్హం. కె.వాసు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో చిరు నరసింహ అనే పాత్రను పోషించారు. రావుగోపాలరావు, జయసుధ, చంద్రమోహన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఇక ఈ సినిమా విడుదలై 47 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చిరుకు సోషల్ మీడియాలో సినీ ప్రముఖులు, అభిమానులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ప్రస్తుతం చిరంజీవి నాలుగు సినిమాలతో బిజీగా ఉన్నారు. అనిల్ రావిపుడి దర్శకత్వంలో 'మన శంకర వరప్రసాద్ గారు'లో నటిస్తున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతికి ఇది ప్రేక్షకుల ముందుకురానుంది . అలాగే వశిష్ట దర్శకత్వంలో 'విశ్వంభర'తో సందడి చేయనున్నారు. 2026 వేసవిలో ఈ సినిమా విడుదల కానుంది. ఈ రెండింటితో పాటు- శ్రీకాంత్ ఓదెల, బాబీ దర్శకత్వంలో రెండు సినిమాలు లైనప్‌లో ఉన్నాయి.



# పవన్ ఓజీ ట్రైలర్ విడుదల

పవన్ కల్యాణ్ అభిమానులతోపాటు- తెలుగు సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూసిన 'ఓజీ' -ట్రైలర్ వచ్చేసింది. ఆదివారం ఉదయమే రిలీజ్ చేస్తామని ఊరించిన చిత్ర బృందం.. తాజాగా విడుదల చేసింది. పవన్ కల్యాణ్ ÷-టసైలిష్ లుక్స్, తమన్ నేపథ్య సంగీతం ట్రైలర్‌లో హైలైట్‌గా ఉన్నాయి. సుజీత్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో పవన్ గ్యాంగ్‌స్టర్ ఓజాస్ గంభీరగా నటించిన సంగతి తెలిసిందే. బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హాష్మీ విలన్ పాత్ర పోషించారు. ప్రియాంక మోహన్ హీరోయిన్. ఈ సినిమా ఈ నెల 25న బాక్సాఫీసు ముందుకు రానుంది. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ నటించిన ఓజి ప్రీ రిలీజ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. వర్షం కురిసినా అభిమానుల తాకిడి ఏమాత్రం తగ్గలేదు. వేలాది మందితో స్టేడియాం కిక్కిరిసిపోయింది. పవన్ కల్యాణ్ స్టేజీపైకి కత్తిని చేతిలో పట్టుకుని మెగా స్టైల్లో వేదికపైకి ఎంట్రీ- ఇవ్వడం అభిమానులకి మాంచి కిక్ ఇచ్చింది. పవనన్నా ఎలివేషన్ ఓ రేంజ్‌లో ఉందని కామెంట్ చేస్తున్నారు.. ఈ ఎంట్రీకి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మరోవైపు పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్, జనసైనికులు మాత్రం చాలా రోజుల తర్వాత పవన్ కళ్యాణ్‌ని మళ్లీ సినిమాటిక్ లుక్‌లో చూశామని, అదిరిపోయిందంతే అని కామెంట్ చేస్తున్నారు. ఇక ఈ వేడుకలో పవన్ కళ్యాణ్ చేసిన కామెంట్స్ నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. సుజీత్ నాకు పెద్ద అభిమాని. కథను ముక్కలు ముక్కలుగా చెప్పినా, డైరెక్షన్‌లో మాత్రం అదరగొట్టాడు. థమన్ ఈ సినిమాకు ఇంకో హీరో లాంటివాడు. ఈ సినిమాలో నేను బాగా ఇన్వాల్వ్ అయ్యాను... డిప్యూటీ- సీఎం అన్న విషయమే మర్చిపోయాను, అని మాట్లాడి అభిమానులను ఆకట్టుకున్నారు పవన్ కళ్యాణ్.ఖుషి సినిమా తరువాత నా ఫ్యాన్స్ ఎంతో ఆతృతగా ఒక సినిమా కోసం ఎదురుచూస్తున్నారని తెలిసింది. ఇప్పుడు అదే సినిమా ఓజి అని చెప్పారు. ఇక సుజిత్ టీమ్ చాలా బాగుంది. ఇలాంటి టీమ్ నా మొదట్నుంచి ఉంటే నేను రాజకీయాల్లోకి వచ్చేవాడినే కాదు,' అంటూ పవన్ స్పెషల్‌గా సుజీత్ టీ - వ్ ం న ం పొ గ డ్త ల తో ముంచెత్తారు.






# తెలుగు రాకపోయినా పరదా ఆకట్టుకుంది

మలయాళ నటి దర్శన రాజేంద్రన్ తన ఎంపికలతో ఎప్పుడూ ప్రత్యేకతను చూపిస్తూ ముందుకు సాగుతోంది. భాష అడ్డంకి కాదని, మంచి కథ ఉంటే ఎక్కడైనా నటిస్తానని ఆమె స్పష్టం చేసింది. ఇటీ-వల అనుపమ పరమేశ్వరన్‌తో కలిసి నటించిన 'పరదా' సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చిన దర్శన, ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఆమె మాట్లాడుతూ.. నాకు తెలుగు అస్సలు రాకపోయినా, పరదా స్క్రిప్ట్ నన్ను ఆకట్టుకుంది. అందుకే ఈ సినిమాలో నటించాను. భాషను తర్వాత నేర్చుకున్నా. మంచి కం-టె-ంట్ ఉన్న కథ వస్తే భాషతో సంబంధం లేదు. మొదట్లో ఒక భాష రాకపోతే అందులో నటించడం కష్టం అనుకున్నా. కానీ ఇప్పుడు అనిపిస్తోంది మంచి స్క్రిప్ట్ ఉంటే ఏ భాషలోనైనా చేస్తా అని తెలిపింది. అలాగే పాత్రల ఎంపిక పై తన అభిప్రాయం వెల్లడిస్తూ.. ఒకే రకమైన పాత్రలను పదే పదే చేయడం నాకు ఇష్టం లేదు. ఆలా చేస్తే నా నటనలో వైవిధ్యం ఉండదు. స్క్రిప్ట్ విన్నప్పుడు అది నాకు సుపరిచితంగా అనిపిస్తే అటు-వంటి పాత్రలను తప్పించుకుంటాను. కానీ కొత్తదనం ఉన్న ప్రత్యేకమైన పాత్రలు వస్తే మాత్రం వాటికి ఎప్పుడూ నో చెప్పలేనని చెప్పుకొచ్చింది. దర్శన వ్యాఖ్యలు ఆమెకు ఉన్న కథ పట్ల ఉన్న ఆసక్తి, భిన్న తను వెతుక్కునే తపనను చూపుతున్నాయి. దీంతో భవిష్యత్తులో ఆమె మరిన్ని విభిన్న భాషల్లో, విభిన్న పాత్రల్లో కనిపించే అవకాశం ఉందని చెప్పవచ్చు.



# దుల్కర్ నా బెస్ట్ ఫ్రెండ్

## కొత్తలోక హీరోయిన్ కళ్యాణి

మలయాళీ బ్యూటీ అయినప్పటికి కల్యాణి ప్రియదర్శన్ తెలుగు ప్రేక్షకులకు కూడా బాగా పరిచయం. హలో, చిత్రలహరి, రణరంగం సినిమాలతో టాలీవుడ్‌లో మంచి గుర్తింపు సంపాదించుకున్న ఈ భామ, తాజాగా విడుదలైన 'కొత్త లోక'లో సూపర్ ఉమెన్ పాత్రతో అలరించింది. ఇంతవరకు ప్రధానంగా సరదా పాత్రలు చేసిన ఆమె, ఈ సినిమాలో తొలిసారి యాక్షన్ సీన్లలో కనిపించడం ప్రత్యేకం. అయితే ఇటీ-వల ఇంటర్వ్యూలో కల్యాణి తన కెరీర్‌తో పాటు- వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఆసక్తికర విషయాలు పంచుకుంది. మా స్వస్థలం కేరళ అయినప్పటికీ నేను చెన్నై లో పుట్టి పెరిగాను. అమ్మానాన్న ఇండస్ట్రీలో ఉండటంతో చిన్నప్పటి నుంచే షూటింగ్ సెట్స్ వాతావరణం నాకు పరిచయం. అక్కడి నుంచే సినిమాలపై ఆసక్తి పెరిగింది. 2017లో 'హలో' ద్వారా టాలీవుడ్‌లో హీరోయిన్‌గా అడుగు పెట్టాను. అప్పటి వరకు ఎక్కువగా లైట్ హార్టెడ్ రోల్స్ మాత్రమే చేసాను. కానీ 'కొత్త లోక' కోసం నేను ఆరు నెలలు స్పెషల్ ట్రైనింగ్ తీసుకుని యాక్షన్ సీక్వెన్స్ చేశాను. ఇది నాకు కొత్త అనుభవం అని చెప్పింది. అలాగే తన స్నేహితుడు దుల్కర్ సల్మాన్ గురించి మాట్లాడుతూ.. సినీ ఇండస్ట్రీలో నాకు దుల్కర్ బెస్ట్ ఫ్రెండ్. నాకు ఏ కష్టం వచ్చినా, ఏ సమస్య ఎదురైనా, లేదా ఏదైనా సలహా కావాలన్నా మొదటి ఫోన్ దుల్కర్‌కే చేస్తాను. ఆయన నాకు చాలా సపోర్ట్‌గా ఉంటారని చెప్పి తన బంధాన్ని బయటపెట్టింది. కల్యాణి ప్రస్తుతం మలయాళం, తెలుగు సినిమాల్లో వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉంటూ, విభిన్న పాత్రల ద్వారా తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకోవాలని ప్రయత్నిస్తోంది.

# ప్రశాంత్ వర్మ అధీర నుంచి పోస్టర్

తన సినిమాటిక్ యూనివర్స్ నుంచి ప్రతి ఏడాది ఓ సినిమా వస్తుందని దర్శకుడు ప్రశాంత్ వర్మ చెప్పిన సంగతి తెలిసిందే. తాజాగా పీవీసీయూలో రానున్న 'అధీర'పై ఆయన అప్‌డేట్ ఇచ్చారు. ఇందులో ఎస్‌జే సూర్య, కల్యాణ్ దాసరి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నట్లు- తెలిపారు. ప్రపంచాన్ని చీకటి కమ్మేసినప్పుడు.. వెలుగు రూపంలో ఆశాకిరణం పుట్టుకొస్తుంది' అంటూ 'అధీర' నుంచి ఆసక్తికర పోస్టర్‌ను పంచుకున్నారు. ప్రశాంత్‌వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా ఈ సూపర్ హీరో ఫిల్మ్ రానున్నట్లు తెలిపారు. శరణ్ కొప్పిశెట్టి దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కనున్నట్లు- వెల్లడించారు. ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే ప్రకటిస్తామన్నారు. తన సినిమాటిక్ యూనివర్స్‌కు సంబంధించి ప్రస్తుతం 20 స్క్రిప్ట్లు సిద్ధమవుతున్నాయని.. తొలి ఫేజ్‌లో ఆరుగురు సూపర్ హీరోల సినిమాలు తీస్తామని గతంలో ప్రశాంత్ వర్మ వివరించారు. ఇందులోభాగంగా ఇప్పటికే 'మహాకాళీ'ని ప్రకటించారు. 'మా యూనివర్స్‌కు కొత్త శక్తి జోడైంది. అత్యంత భయంకరమైన చెడుపై యుద్ధం చేయడానికి కాళికాదేవి స్వరూపం రానుంది. సూపర్ హీరోలు ఎలా ఉంటారో ఈ చిత్రంలో చూపించనున్నాం' అని 'మహాకాళీ'ని పరిచయం చేశారు. ఇప్పుడు ఈ 'అధీర' గ్లింప్స్‌ను 'ఓజీ' సినిమాలో చూపించాలని ప్లాన్‌లో ఉన్నట్లు- సమాచారం.



Printed, Published and Owned by SHAIK FAREED, and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: SHAIK FAREED. RNI NO : TGTEL/25/A1737 Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

# రైతులకు తీరని యూరియా కష్టాలు



- గంటల తరబడి క్యూలో నిలబడుతున్న రైతన్నలు

**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 22 :** నారాయణపేట జిల్లా మరికల్ మండలంలో రైతుల యూరియా కష్టాలు నేటికీ పరిష్కారం కాకపోవడంతో రైతులు నానా ఇబ్బందుల గురవుతున్నారని మరికల్ మండలంలోని వివిధ గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం నాడు మరికల్ మండల కేంద్రంలో యూరియా కోసం వివిధ గ్రామాల రైతులు గంటల తరబడి నిలబడిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మరికల్ మండలాల్లో యూరియా కోసం రైతులు కష్టాలు పడుతున్న పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరికల్ మండలంలోని రెండు సంచుల బస్తాల యూరియా కోసం రైతులు ఉదయం ఐదు గంటలకే ఫర్టిలైజర్ దుకాణాల ముందు గంటల తరబడి నిలిచి ఉండవలసిన పరిస్థితి ఏర్పడిందని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యూరియా పంపిణీలో పోలీసుల సమక్షంలో పంపిణీ చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. యూరియా కోసం రెండు రోజుల ముందే టోకన్ రాసుకోవాల్సిన దుస్థితి రైతులు వాపోతున్నారు. టోకన్ లేనిదే యూరియా ఇవ్వడం లేదని రైతులు వాపోతున్నారు. ఇకనైనా జిల్లా స్థాయి అధికారులు మండల స్థాయి అధికారులు స్పందించి రైతన్నలకు సకాలంలో యూరియా అందే విధంగా మరికల్ ధన్వాడ మండల రైతులు కోరుతున్నారు. సకాలంలో యూరియా అందించకపోతే రోడ్లపైకి ఆందోళన చేస్తామని రైతులు హెచ్చరిస్తున్నారు.

# పేరుకుపోయిన చెత్తను తొలగించిన అధికారులు

- శ్రీ లక్ష్మీనరసింహస్వామి సముదాయం భవనం కప్పు పై పేరుకుపోయిన చెత్తను తొలగించిన అధికారులు



**నేటి సాక్షి గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలకు ఆనుకొని ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి సముదాయం భవనం కప్పు పై పేరుకుపోయిన చెత్తను పంచాయతీ అధికారులు ఆదివారం తొలగింపజేశారు. ఎంతో కాలంగా ఇక్కడ చెత్త నిల్వ ఉండడంతో తీవ్ర అసౌకర్యం కలుగుతుందని గ్రహించిన కార్యదర్శి వెంకట్ రెడ్డి తక్షణమే కూలీలను పెట్టి చెత్తను,చెట్ల కొమ్మలను తొలగించారు.. గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎంతోమంది అధికారులు వచ్చినప్పటికీ భవనంపై పేరుకుపోయిన చెత్తను తొలగించకపోవడంతో భవనం శిథిలవస్థకు చేరుకునే పరిస్థితిలో ఉండగా ఇక్కడ పనిచేస్తున్న కార్యదర్శి వెంకట్ రెడ్డి శనివారం భవనాన్ని పరిశీలించి ఆదివారం నాడు భవనంపై పేరుకుపోయిన చెత్తను తొలగించి సమస్యను పరిష్కరించారు.. కాంప్లెక్స్ లో ఉన్న వ్యాపారస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ శభాష్ వెంకటరెడ్డి అని పలువురు అభినందించారు.. గన్నేరువరంలో రోడ్లకు ఇరువైపులా పిచ్చి మొక్కలను, మురికి కాల్వలను ఎప్పటికప్పుడు జిపి కార్మికులతో శుభ్రం చేపిస్తూ పరిశుద్ధ పనులను పరిశీలిస్తూ గ్రామ అభివృద్ధిలో తనదైన శైలిలో కార్యదర్శి వెంకట్ రెడ్డి ముందుకు దూసుకెళ్తున్నాడు.

# రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు

పట్టించుకోని అధికారులు





- ఇబ్రహీంపట్నం గ్రామ మాజీ ఉపసర్పంచ్ పాపిరెడ్డి

**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 22 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని ఇబ్రహీంపట్నం గ్రామానికి వెళ్లే రహదారిలో రైల్వే బ్రిడ్జి కింద వర్షం నీళ్లు రోడ్లపై నిలువ ఉండడం వల్ల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఇబ్రహీంపట్నం గ్రామ మాజీ ఉపసర్పంచ్ పాపిరెడ్డి తెలిపారు. సోమవారం మరికల్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్షం వస్తే చాలు మరికల్ మండల కేంద్రం నుండి ఇబ్రహీంపట్నం వెళ్లే రహదారి వర్షం నీటితో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని ఆయన తెలిపారు. ఇట్టి విషయంపై సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడం లేదన్నారు. గత సంవత్సరంలో అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడం లేదన్నారు. ఇలాగే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఇబ్రహీంపట్నం గ్రామం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మరికల్ మండల కేంద్రంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

# ప్రతిఒక్కరూ భక్తిమార్గంలో పయనించాలి

- నారాయణపేట జిల్లా భీష్మ ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి
- నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారిని దర్శించుకున్న భీష్మరాజ్ ఫౌండేషన్ బృందం



**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 22 :** ప్రతిఒక్కరూ భక్తిమార్గంలో పయనించాలని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని నారాయణపేట జిల్లా ఉట్కూర్ మండలం నిడుగుర్తి గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ ఆవరణలో నెలకొల్పిన మండపంలో అమ్మవారికి సోమవారం భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి... ఫౌండేషన్ సభ్యులతో కలిసి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండప నిర్వాహకులు, యువకులు శాలువలతో రాజ్ కుమార్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. అంతకుముందు ఆంజనేయస్వామి దేవాలయం, సాయిబాబా దేవాలయాల్లో రాజ్ కుమార్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండప నిర్వాహకులు అనంతరెడ్డి, రామచందర్, శ్రీనివాస్ గౌడ్, మధుసూదన్ రెడ్డి, అరవింద్ గౌడ్, శివారెడ్డి, రాములు, రాజు, కోట్ల నర్సింహులు, కృష్ణయ్య, యువకులు వేణురెడ్డి, శివరాంరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, వంశీకృష్ణ, శివరామ్, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన రెడ్డి, గోపాల్ గౌడ్, నర్సింహనాయుడు, శ్రీనివాస్ రెడ్డి, ఎం.సంతోష్, రాజప్ప గౌడ్, అశోక్ బసుదే, జేకే అనిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎంగిలి పూలతో మొదలైన బతకమ్మ సంబరాలు



**నేటి సాక్షి కొడిమ్యాల :** సెప్టెంబర్ 21: ఆదివారం జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని బతుకమ్మ పండుగ మహాలయ అమావాస్య లేదా భాద్రపద అమావాస్యతో ప్రారంభమవుతుంది. దీన్ని తెలంగాణలో పెత్తరమాస (పితృ అమావాస్య) అని పిలుస్తారు.. గునుగు, తంగేడు, పట్టుకుచ్చులు, బంతి, చామంతి.. లాంటి రకరకాల పూలతో బతుకమ్మ పేర్చి మహిళలంతా ఒకచోట చేరి ఆడి పాడటం సాంప్రదాయం. తొలిరోజున పేర్చిన బతుకమ్మను 'ఎంగిలిపూల బతుకమ్మ' అని పిలుస్తారు. బతుకమ్మకు అవసరమైన పూల కోసం ఊరుబయట చెట్లు పొలాలు వద్దకు వెళ్లి సేకరించి తీరొక్క పూలను తెచ్చి ఇంట్లో నిల్వ చేస్తారు. ఇందులో నిద్ర చేస్తాయి కాబట్టి ఎంగిలి పూలు అంటారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని బతుకమ్మ పండుగ తెలంగాణలో ఉండడం మాకు ఎంతో అదృష్టమని మహిళలు సంతోష పడుతూ వాడ వాడలా ఆడపడుచులు అందరూ ఒకచోట చేరుకొని రంగుల రంగుల పువ్వులతో అందమైన బతుకమ్మను పేర్చి ఆడుకోవడం పాడుకోవడం సంతోషంగా ఉందని వ్యక్తం చేశారు.

## అఖిలపక్ష నాయకులకు ఘన సన్మానం



**నేటిసాక్షి,నారాయణపేట సెప్టెంబర్ 22 :** నారాయణ పేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని రాయిచూర్ వెళ్లే రహదారిలో నూతనంగా రాందేవ్ ఫ్యాషన్ బట్టల దుకాణాన్ని సోమవారం నాడు ప్రారంభమయ్యింది. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులకు రాందేవ్ ఫ్యాషన్ యజమాని జగదీష్ ఆధ్వర్యంలో శాలువలతో ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు వీర బసంత్ కుమార్, మరికల్ మాజీ సర్పంచ్ కాస్త గోవర్ధన్, కాని గంటి నారాయణ, గొల్ల కృష్ణయ్య, టైసన్ రఘు, తిరుపతి రెడ్డి, కుమ్మరి శ్రీనివాసులు,, గొల్ల రాజేష్ కుమార్, మంగలి వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

విజయదశమికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకొని



**నేటి సాక్షి గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం మండల కేంద్రంలో సోమవారం నాడు ప్రముఖ శ్రీధర చారి రాష్ట్రీయ స్వయం సేవక్ ఉత్సవ జాగరణ టోలి బై టక్ సమావేశానికి ముఖ్య అతిథిగా అతిథులుగా జిల్లా సేవ ప్రముఖు మొగిలి సంపత్ జి మరియు జిల్లా కార్య వహ ఆవుల కుమార్ జి పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1925 సంవత్సరం విజయదశమి రోజున డాక్టర్ కేశవ్ బలిరాం హెగ్డే వార్ స్థాపించిన రాష్ట్రీయ స్వయం సేవక్ సాంగ్ ఈ విజయదశమికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుందని ఈ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా జరపాలని మరియు గన్నేరువరం లో రోజు శాఖ జరగాలని శాఖ వ్యక్తి నిర్మాణం చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో విలాసాగర్ రామచంద్రం బండి గంగయ్య ఎడ్ల భూమిరెడ్డి బండి తిరుపతి పేరం రాజ్ కుమార్ విలాసాగర్ రాము బద్దం అనంతరెడ్డి రవి చెక్కిళ్ళ చంద్రయ్య మచ్చ మురళీకృష్ణ నల్లగోని మల్లయ్య పుల్లెల జగన్ మునిగంటి లింగయ్య తదితరులు పాల్గొన్నారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# గ్లోబల్ రెయిన్ స్కూల్స్, జేవీఆర్ కళాశాల బతుకమ్మ సంబురాలు

- ఉట్టి పడిన సంస్కృతీ సంప్రదాయాలు..
- ప్రత్యేక ఆకర్షణగా పది అడుగుల బతుకమ్మ.
- ప్రారంభించిన ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ కూరపాటి ప్రీతి,
- కూసుమంచి సబ్ ఇన్ స్పెక్టర్ సతిమణి పూజ, ఎంఈవో రామచారి సతీమణి సుధారాణి, సైకాలజిస్టు సుష్మ
- ముందుడి నడిపించిన అధికారుల సతీమణులు



**నేటి సాక్షి పాలేరు , సెప్టెంబర్ 22:** గ్లోబల్ రెయిన్ స్కూల్స్, జేవీఆర్ కళాశాల బతుకమ్మ సంబురం అంబరాన్ని తాకింది. కోటి వెలుగులై విర పూసింది. అవనిమీదికి వంగిన పూల సింగిడిగా మారింది. రంగుల రంగుల పూల హంగులై బతుకమ్మ నాట్యమాడింది. తీరొక్క పువ్వులతో కలబోత కనువిందు చేసింది. చిత్తూ చిత్తూల బొమ్మగా శివుడీ ముద్దుల బొమ్మగా బతుకమ్మ పూజలందుకుంది. పాఠశాలంతా పూలవనంలా మారింది. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను ఒకచోటకు చేర్చి ఆడి పాడగా పాఠశాల మార్మోగింది. బతుకమ్మ సంబురాలు సంస్కతి సంప్రదాయలకు అద్దం పట్టాయి. సోమవారం గ్లోబల్ రెయిన్ స్కూల్స్, జేవీఆర్ కళాశాల బతుకమ్మ సంబురాలు అట్టహాసంగా జరిగాయి. సోమవారం గ్లోబల్ రెయిన్ స్కూల్స్, జేవీఆర్ కళాశాల కరస్పాడెంట్ మహ్మద్ ఎర్షాద్ అహ్మద్ అధ్యక్షతన జరిగిన బతుకమ్మ సంబురాలు అట్టహాసంగా జరిగాయి. ఖమ్మ ప్రభుత్వ మెడికల్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ కూరపాటి ప్రీతి,కూసుమంచి సబ్ ఇన్ స్పెక్టర్ సతీమణి పూజ, ఎంఈవో రామచారి సతీమణి సుధారాణి, సైకాలజిస్టు సుష్మ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. మండల అధికారుల సతీమణులు బతుకమ్మకు పూజలు చేసి ఆడి పాడారు. బతుకమ్మలతో పాఠశాల కళకళలాడింది. పూలసింగిడిని తలపించింది. విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలతో అలరించారు. తెలంగాణ సంస్కృతి ఎంత గొప్పదో చూపరులకు ప్రస్ఫుటం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అందరు దేవుళ్లను పూలతో పూజించడం మనం చూస్తాం.. మన తెలంగాణలో మాత్రం పూలనే బతుకమ్మగా పూజించడం మన సంస్కృతిలో ఉన్న విశిష్ట సంప్రదాయమన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేయడం కోసం గ్లోబల్ రెయిన్ స్కూల్ యాజమాన్యం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. పాఠశాల కరస్పాడెంట్ మహ్మద్ ఎర్షాద్ అహ్మద్ మాట్లాడుతూ.. ప్రకృతిని ప్రేమించి పూజించడమే బతుకమ్మ అన్నారు. ప్రపంచంలో అనేక జాతులు ఉన్నా.. ప్రకృతిని ఆరా ధించే ఏకైక జాతి తెలంగాణ వాసులే అన్నారు. విద్యార్థినులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఆటపాటలతో కోలాటాలు, నృత్యాలు చేసి హోరెత్తించారు. 'చిత్తూ చిత్తూల బొమ్మ శివునీ ముద్దుల గుమ్మ.. బంగారు బొమ్మ దొరికేనమ్మా.. ఈ వాడలోనా'..! 'ఏమేమి పువ్వప్పునే గౌరమ్మా.. ఏమేమి కాయోప్పునే గౌరమ్మా..! తంగేడు పువ్వొప్పునే గౌరమ్మా.. తంగేడి కాయోప్పుడే గౌరమ్మా'.. అంటూ ఆడి పాడి సందడి చేశారు. పది అడుగుల బతుకమ్మ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భారీ బతుకమ్మను మధ్యలో ఉంచి కోలాటాలు, నృత్యాలు చేసి సంబురంగా ఆడి పాడారు. ఉత్సాహంగా పాల్గొని ఆడిపాడి సందడి చేసి అనంతరం ఊరిచెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రామచారి, కూసుమంచి ఎడ్యుకేషన్ సొసైటీ కరస్పాడెంట్ , సెక్రటరీ పారుపల్లి రమేశ్, అకడమిక్ ఇన్ చార్జి మహ్మద్ ఇంతియాజ్ అహ్మద్ ,ఇన్ చార్జిలు జహ్నవి, పాపారావు,శేఖర్ రెడ్డి, నాజియా విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ పండుగకు ప్రభుత్వం నిధులు కేటాయించాలి

**బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న**



**నేటిసాక్షి/మంగపేట :** బతుకమ్మ పండుగ సమీపిస్తున్నప్పటికీ, ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని బిఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా జంపన్న మాట్లాడుతూ "గ్రామపంచాయతీ కార్యదర్శులు అప్పులు తెచ్చి పంచాయతీలను నడిపిస్తున్న తరుణంలో, పండుగ ఏర్పాట్ల కోసం మరోసారి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. గత రెండు సంవత్సరాలుగా ఎన్నడూ లేని విధంగా పేద ప్రజలకు బతుకమ్మ చీరలు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోంది. తెలంగాణ సాంస్కృతిక గౌరవానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగకు నిధులు కేటాయించకపోవడం దారుణం. జిల్లాలోని చాలా గ్రామాలలో వీధి దీపాలు వెలగక, అంధకారంలో బతుకమ్మ పండుగను జరుపుకోవాల్సి వచ్చిన పరిస్థితి నెలకొన్నట్లు ఆయన తెలిపారు. అందువల్ల, తక్షణమే పండుగ ఏర్పాట్లకు అవసరమైన నిధులు విడుదల చేసి, గ్రామాల ప్రజలకు బతుకమ్మ పండుగకు విద్యుత్ వెలుగులు అందించాలని భూక్యా జంపన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఎంబిబిఎస్ లో సీటు పొందిన....

**ధన్వాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి**




**నేటి సాక్షి, నారాయణపేట,సెప్టెంబర్ 22 :** ప్రభుత్వ జూనియర్ కళాశాల ధన్వాడలో 2021 - 23 విద్యా సంవత్సరంలో బైపీసీ తెలుగు మీడియం విద్యార్థి ఎన్ మహేష్ సురభి కాలేజ్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ సిద్దిపేట లో ఎంబీబీఎస్ లోసీటు పొందడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు మరియు సిబ్బంది విద్యార్థి మహేష్ ను సోమవారం సన్మానించడం జరిగింది. విద్యార్థి భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని ప్రధాన ఆచార్యులు గారు ఆకాంక్షించారు.

# మరికల్ మండల వాలీబాల్ కమిటీ ఎన్నికలు



**నేటి సాక్షి, నారాయణపేట సెప్టెంబర్ 22 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల వాలీబాల్ అసోసియేషన్ నూతన మండల కమిటీని, సోమవారం మరికల్ యువక మండలి భవనంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నారాయణపేట జిల్లా వాలీబాల్ కమిటీ అబ్జర్వర్లు, సాయినాథ్, అనంతసేన, నవీన్, వెంకటేష్ లు తెలియజేశారు. మండల అధ్యక్షులుగా, జి, రాజేష్ యాదవ్, ప్రధాన పోషకులుగా: సుధాకర్ గౌడ్, గౌరవ అధ్యక్షులుగా: జైపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా: రవి ప్రకాష్ యాదవ్, కార్య నిర్వాహణ కార్యదర్శులుగా: సురేష్, అశోక్, కోశాధికారిగా: లక్ష్మీకాంత్, ఉపాధ్యక్షులుగా: కూసురు రవి, యువరాజ్ గౌడ్, బోయ అంజి, అనిల్ కుమార్ రెడ్డి, సంయుక్త కార్యదర్శిలుగా: ఫారుక్, వెంకటేష్, మహేందర్, హసేన్, కార్యవర్గ సభ్యులుగా: ఎరుకలి శ్రీను, రఘు, హనీఫ్, సలహాదారులుగా: శ్రీనివాసులు టీచర్, హరిప్రసాద్, రామన్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, అంజి, రఘు టైసన్, నూతన మండల అధ్యక్షులు, రాజేష్ యాదవ్ మాట్లాడుతూ, గతంలో వాలీబాల్ అంటేనే మరికల్ మండలానికి ఉమ్మడి జిల్లాలో ప్రత్యేక స్థానం ఉండేది, మళ్లీ అదే పూర్వవైభవం తీసుకొస్తామని, గ్రామ స్థాయిలో యువకులకు వాలీబాల్ క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించడంతో పాటు, రాష్ట్రస్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దడానికి తమవంతు కృషి చేస్తామన్నారు.

# వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం



**నేటి సాక్షి, నారాయణపేట, సెప్టెంబర్ 22 :** అనారోగ్యంతో బాధపడుతున్న నారాయణపేట పట్టణానికి చెందిన సానియాబేగం వైద్య ఖర్చుల కోసం 10వేల రూపాయల చెక్కును అందజేస్తున్న భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె. రాజ్ కుమార్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పేట జిల్లా భీష్మ ఫౌండేషన్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ వేతనాలు వెంటనే విడుధల చేయాలి



- గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే విడుధల చేయాలి
- టియుసిఐ డిమాండ్.

**నేటి సాక్షి, నారాయణపేట,సెప్టెంబర్ 22 :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండలంలోని వివిధ గ్రామపంచాయతీ లలో పనిచేస్తున్నటువంటి గ్రామపంచాయతీ కార్మికులకు రెండు నెలల వేతనాలు పెండింగ్ లో ఉన్నాయనీ, ఈ నెలతో కలిపి మూడు నెలలు అవుతాయని వాటిని వెంటనే విడుధల చేయాలని తెలంగాణా ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ( టీయుసిఐ అనుబంధం) నారాయణ పేట్ జిల్లా కార్యదర్శి బోయిన్ పల్లి రాము డిమాండ్ చేస్తూ ధన్వాడ మండల ఎంపీడీవో కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ గారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు చాలిచాలని వేతనాలతో కేవలం తొమ్మిది వేల ఐదు వందలకు ఇరవై నాలుగు గంటలు పని చేస్తున్నారు. అవికూడా ప్రతి నెల క్రమం తప్పకుండ రావడం లేదు. ఇలా రాకపోవడం తో కార్మికుల కుటుంబాలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉంటున్నాయి. రెండు నెలల వేతనాలు రాకపోవడం తో ఈ దసరా పండగకు కార్మికులు పస్తులు ఉండాల్సి వస్తున్నది. మీ అకౌంట్ లో డైరెక్ట్ గా వేతనాలు వేస్తామని కార్మికులతో ఇప్పటి వరుకు మూడు దపాలు ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్ లు సేకరించారు. ఇప్పుడు అప్పుడూ అంటూ కార్మికులను ఊరిస్తున్నది ప్రభుత్వం కాని అసలు వేతనాలే ఇవ్వడం లేదు అన్నారు. ఎన్నికల ముందు మీరే దేవుళ్ళు అని ఒంగి ఒంగి మొక్కిన నాయకులు అధికారం లోకి వచ్చిన తరువాత వారిని నిర్లక్ష్యం చేస్తున్నారు. ఇరవై నాలుగు గంటలు రాష్ట్ర పరిశుభ్రత కోసం పని చేసే కార్మికుల మీద ఏ మాత్రం ప్రేమ ఉన్న వెంటనే రెండు నెలల వేతనాలు ఈ దసరా పండగ సందర్భంగా వెంటనే విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. లేనిచో జిల్లా వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో యూనియన్ నాయకులు, కార్మికులు ఉదయ్ భాను, బి. బాలకృష్ణ. ఇమ్రాన్ అహ్మద్, లక్ష్మణ్, సద్దాం, రాజు. ఉసీన్, బాలస్వామి, పి. నర్సిములు. బాను, వెంకట్రాములు. రమేష్. బాలమ్మ. తీర్మాలమ్మ. పల్లవి. నిరంజన్, బి. బాలయ్య. పి. బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే

- మంత్రి శ్రీధర్ బాబు ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**నేటి సాక్షి ఉప్పల్ సెప్టెంబర్ 22 :** ఐటీ, పరిశ్రమల శాఖ జిల్లా ఇంఛార్జి మంత్రి శ్రీధర్ బాబు ను మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి తో కలిసి మల్లాపూర్ డివిజన్ పరిధిలోని నేహ్రూనగర్ కాలనీకీ ఎదురుగా ఎన్ ఎఫ్ సి కంపెనీ ప్రహరీగోడను అనుకోని ఉన్న టి ఎస్ ఐ సి కీ సంబంధించిన మల్లాపూర్ గ్రామ సర్వే నెం 44,45 లోని యన్ ఎఫ్ సి వదిలినటువంటి నిరుపయోగంగా ఉన్న ఖాలీ స్థలము కబ్జాలకు గురవుతున్నది, ఇట్టి స్థలాన్ని అప్పట్లో టి.ఎస్.ఐ.సి మౌలాలి ఐల వారికీ ప్రభుత్వం అప్పగించడం జరిగింది అని ఆయన అన్నారుఇట్టి నిరుపయోగంగా ఉన్న ఖాలీ స్థలాన్నిప్రభుత్వంస్వాధీనం చేసుకొని స్థానిక కాలనీ వాసులకు ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాలు పార్కును అభివృధి చేస్తే స్థానిక ప్రజలకు చాల ఉపయోగకరంగా ఉంటుందని స్థానిక ప్రజల కోరిక మేరకు మిమ్మల్ని కోరడమైనది అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు ఎన్ ఎఫ్ సి కిఅనుకోని కడుతున్న ప్రవారీ గోడను ఆపాలని కోరారు వెంటనే స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ ను రాచకొండ సీపీ కి ఫోన్ చేసి పనులు ఆపాలని ఆదేశించడం జరిగిందీ సానుకూలంగా స్పందించడం తో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో బోదాసు లక్ష్మి నారాయణ నాగరం బాబు దుర్గయ్య బాలు నాయక్ శంకర్ నాయక్ రవి గంగాధర్ రమణ బస్తి వాసులు తదితరులు పాల్గొన్నారు

# మక్తల్ బస్టాండులో భారీ చోరీ

**పదితులాల బంగారు, 50 వేలనగదు.**



**నేటిసాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 22 : నారాయణపేట జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 22 :** నారాయణపేట జిల్లాలోని మక్తల్ బస్టాండ్లో సోమవారం మధ్యాహ్నం భారీ చోరీ జరిగింది. గుర్తుతెలియని వ్యక్తులు బాధితుల నుండి 10 తులాల బంగారు 50వేల నగదు ఉన్న పర్సును చోరీ చేసినట్టుగా బాధితులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు, బాధితురాలు మైమూనా బేగం చెప్పిన వివరాల ప్రకారం తమ ఇంట్లో జరిగే పెళ్లికి కొత్తగా నగలు చేయించాలని ఇంట్లో ఉన్న పాత బంగారాన్ని 50 వేల నగదును పర్స్ లో ఉంచుకొని మధ్యాహ్నం నారాయణపేటకు వెళ్లడానికి బస్సుఎక్కి సీట్లో కూర్చు న్నాక బ్యాగు చూసుకుంటే బంగారం. నగదున్న పర్సు కనపడలేదని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. మక్తల్ పట్టణంలో ఆజాద్ నగర్ లో నివాసముంటున్న మైమునాబేగం. త్వరలో ఇంట్లో జరిగే పెళ్లికి కొత్త నగలు చేయించాలని అందుకు తమ దగ్గర ఉన్న 10 తులాల బంగారం. 50 వేల నగదును పర్సులో ఉంచుకొని. కుటుంబీకులైన జాతీయబేగం. ఫాజియాబెగం తో కలిసి మక్తల్ బస్టాండులో నారాయణ పేట వెళ్లే రద్దీగా ఉన్న బస్సును ఎక్కి సీట్లో కూర్చున్న తర్వాత బ్యాగు కనబడలేదని వారు చెప్తున్నారు. జరిగిన సంఘటనపై మక్తల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టుగా బాధితురాలు మైమూన బేగం తెలిపారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
23 సెప్టెంబర్2025


# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- సైబర్ నేరాల పై ప్రచార కార్యక్రమానికి శ్రీకారం
- ప్రచార పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరణ
- డిజిటల్ అరెస్ట్ (ఆన్లైన్ వీడియో కాల్ లో అరెస్ట్) అనేది లేదు
- డిజిటల్ అరెస్ట్ చేస్తున్నట్టు వీడియో కాల్ వస్తే స్పందించవద్దు
- జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి :** డిజిటల్ అరెస్ట్ (ఆన్లైన్ వీడియో కాల్ లో అరెస్ట్)హాఅనేది లేదని, డిజిటల్ అరెస్ట్ పేరిట సైబర్ నేరగాళ్లు చేసే వీడియో కాల్స్ కు స్పందించవద్దని ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ ప్రజలకు తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను అప్రమత్తం చేయడమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ సైబర్ నేరాల పై ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రచార పోస్టర్లు, కరపత్రాలను సోమవారం జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ డిజిటల్ యుగంలో సాంకేతికత ఎంత వేగంగా అభివృద్ధి చెందుతుందో, సైబర్ నేరాలు కూడా అంతే వేగంతో పెరుగుతున్నాయని ఎస్పీ గారు తెలిపారు. స్మార్ట్ఫోన్ల వినియోగం పెరిగి, ఇంటర్నెట్ ప్రతి ఇంట్లోకి ప్రవేశించడంతో సైబర్ నేరగాళ్లు ప్రజలను లక్ష్యంగా చేసుకుంటున్నారని, ఆ మోసాలకు బలికాకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఇటీవల చీరాలలో ఒక విశ్రాంతి ఉద్యోగిని డిజిటల్ అరెస్ట్ పేరుతో భయభ్రాంతులకు గురిచేసి అతని వద్ద నుండి సుమారు కోటి పదిలక్షల నగదును సైబర్ నేరగాళ్లు దోచుకున్నారన్నారు. విద్యావంతులు సైతం సైబర్ నేరాల బారిన పడుతుండడం మనం చూస్తున్నామన్నారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకువచ్చేందుకుహాఈహాప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. డిజిటల్ అరెస్ట్, పీఎం కిసాన్ యాప్ ఏపీకే ఫైల్స్ మోసాలు, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, నకిలీ లోన్ యాప్స్, పార్ట్ టైం జాబ్స్, నకిలీ వెబ్సైట్లు, బ్యాంకింగ్, ఈ కామర్స్, సోషల్ మీడియా వంటి పలు రకాల మోసాలకు సైబర్ నేరగాళ్లు పాల్పడుతూ బాధితుల వద్ద నుంచి నగదు కొల్లగొడుతున్నారన్నారు. ఇటీవలి కాలంలో చోటు చేసుకుంటున్న కొన్ని ముఖ్యమైన సైబర్ నేరాలు:

## డిజిటల్ అరెస్ట్:

పోలీసులు, సీబీఐ, ఈడీ, టెలికాం శాఖ, కస్టమ్స్ లేదా ఇంటర్నేషనల్ కొరియర్ సంస్థల పేరుతో వాట్సాప్ వీడియో కాల్ చేస్తారు. "మీరు విచారణలో ఉన్నారు" అని చెప్పి, వీడియో ఆఫ్ చేయకుండా నిర్బంధిస్తారు. ఆ సమయంలో మీ బ్యాంక్ ఖాతాలు, వ్యక్తిగత వివరాలు అడిగి, డబ్బులు బలవంతంగా బదిలీ చేయిస్తారు. ఈ మోసాలకు ఉన్నత విద్యావంతులు సైతం బలయ్యారు. గతంలో చుండూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని వేటపాలెం గ్రామంలో నివాసముండే విశ్రాంతి ఉద్యోగిని డిజిటల్ అరెస్ట్ చేస్తున్నట్లు భయభ్రాంతులకు గురిచేసి అతడి నుండి సుమారు 74 లక్షల రూపాయల నగదును సైబర్ నేరగాళ్ల ఖాతాలకు బదిలీ చేయించుకున్నారు. ఆ కేసును బాపట్ల జిల్లా పోలీసులు విజయవంతంగా చేదించి ఇతర రాష్ట్రాలలో ఉన్న ముద్దాయిలను అరెస్టు చేయడం జరిగింది. భారత చట్టాల్లో "డిజిటల్ అరెస్ట్" (ఆన్లైన్ లో అరెస్ట్) అనే పదం లేదు. మీ వ్యక్తిగత లేదా బ్యాంక్ వివరాలు ఎవరికీ చెప్పవద్దు. ఎంత భయపెట్టినా డబ్బు బదిలీ చేయకండి. ఇలాంటి కాల్ వచ్చిన వెంటనే కాల్ డిస్కనెక్ట్ చేయండి. వెంటనే సమీప పోలీస్ స్టేషన్కి వెళ్లి ఫిర్యాదు చేయండి. గోల్డెన్ అవర్ లో రిపోర్ట్ ఫిర్యాదు చెయ్యాలి. పీఎం కిసాన్ PM-KISAN యాప్ APK ఫైళ్ల పేరుతో సైబర్ మోసాలు:రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన అనే స్కీమ్ అమలు చేస్తుంది. దీని ద్వారా అర్హులైన రైతులకు ప్రతి సంవత్సరం రూ. 6,000 నగదు నేరుగా బ్యాంక్ ఖాతాలో జమ చేస్తారు. ఈ పథకాన్ని దుర్వినియోగం చేస్తూ సైబర్ నేరగాళ్లు నకిలీ APK ఫైళ్ల రూపంలో మోసాలకు పాల్పడుతున్నారు. PM-KISAN డబ్బు పొందేందుకు ఈ యాప్ను డౌన్లోడ్ చేయండి" అనే పేరుతో లింక్ పంపుతారు. ఈ లింక్ను ఓపెన్ చేస్తే APK ఫైల్ డౌన్లోడ్ అవుతుంది. డౌన్లోడ్ చేసిన యాప్ను ఓపెన్ చేయగానే, అది మీ ఫోన్లో మాల్వేర్ ఇన్స్టాల్ చేస్తుంది. APK ఫైళ్లను అనుబంధం లేని వెబ్సైట్ల నుండి డౌన్లోడ్ చేయవద్దు. PM-KISAN అధికారిక వెబ్సైట్: https://pmkisan.gov.in ను మాత్రమే ఉపయోగించండి.

## ఇన్వెస్ట్మెంట్ మోసాలు:

ఈ రోజుల్లో తక్కువ పెట్టుబడి పెట్టి ఎక్కువ లాభాలు పొందాలనే ఆశతో చాలా మంది ఇన్వెస్ట్మెంట్లు చేస్తున్నారు. దీనికి ప్రధానంగా స్టాక్ మార్కెట్ లో అధిక లాభాలు కోసం అనధికార వెబ్సైట్లు మరియు యాప్స్ లలో పెట్టుబడులు పెడుతున్నారు. దీనిని సైబర్ నేరగాళ్లు అవకాశంగా తీసుకుని, ఎక్కువ మొత్తంలో పెట్టుబడి పెడితే మరింత ఎక్కువ మొత్తంలో డబ్బులు వస్తాయని ఆశ చూపుతూ, రకరకాల కారణాలు చూపించి వేల, లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టిస్తారు. డబ్బులు గెలిచినట్లుగా వాళ్ల ఫేక్ వెబ్సైట్లో చూపిస్తారు. కానీ అవి నిజమైన డబ్బులు కావు. ఆ డబ్బులు మీ బ్యాంక్ ఖాతాలో జమకావు. దానికి వారు వివిధ కారణాలు చూపించి, మీకు ఆశ కల్పించి మరింత డబ్బును తమ ఖాతాలో జమ చేయించుకుంటారు. తీరా బాధితులు మోసపోయామని గుర్తించే సరికి, జరగవలసిన నష్టం జరిగిపోతుంది. అధికారిక గుర్తింపు లేని కంపెనీల్లో పెట్టుబడి పెట్టవద్దు. అధిక లాభాలు వాగ్దానం చేస్తున్న స్కీములపై నమ్మకంతో ముందుకు వెళ్లవద్దు. SEBI (భారత స్టాక్ మార్కెట్ నియంత్రణ సంస్థ)లో రిజిస్ట్రేషన్ ఉందా అని చెక్ చేయండి. సోషల్ మీడియా వేదికలపై వచ్చే 'ఇన్వెస్ట్మెంట్ ఆఫర్లు'ను నమ్మవద్దు. నకిలీ లోన్ యాప్లు Fake Loan Apps):అనేక నకిలీ లోన్ యాప్లు సోషల్ మీడియా, మెసేజ్ లింకుల ద్వారా లభ్యమవుతున్నాయి. వీటిలో రిజిస్టర్ అయ్యే క్షణం నుండి వ్యక్తిగత వివరాలు, కాంటాక్టులు, ఫోటోలు, గ్యాలరీ డేటా మొత్తం మోసగాళ్లకు చేరిపోతాయి. తొలుత చిన్న మొత్తంలో లోన్ మంజూరు చేస్తారు. కానీ చెల్లింపుల్లో ఆలస్యం జరిగితే అధిక వడ్డీలు విధించి, అవమానకరమైన ఫోటోలు, వీడియోలు సృష్టించి బంధువులు, స్నేహితులకు పంపిస్తామని బెదిరిస్తారు. ఆకర్షణీయమైన ఆఫర్లు సులభమైన లోన్లు వెనుక సైబర్ మోసగాళ్ల వల దాగి ఉంటుంది అప్రమత్తంగా ఉండాలి. గుర్తింపు పొందిన బ్యాంకులు, NBFC (non banking financial companies లు ఆమోదించిన యాప్ ల ద్వారానే లోన్లు తీసుకోవాలి. RBI (Reserve Bank of India) వెబ్సైట్లో ఆమోదిత ఫైనాన్షియల్ సంస్థల జాబితా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది. ఏపీకె ఫైల్స్ ద్వారా లోన్ యాప్ ను డౌన్లోడ్ చేసుకోరాదు. యాప్ డౌన్లోడ్ చేసుకున్న తర్వాత కాంటాక్ట్ పర్మిషన్స్హాఫోటోస్ వీడియోస్ పర్మిషన్స్ కానీ ఇవ్వకూడదు.

## ఫేక్ వెబ్సైట్లు:

ప్రసిద్ధ పర్యాటక కేంద్రాలు, సేవల పేరిట నకిలీ వెబ్సైట్లు సృష్టించి ప్రజల నుంచి నగదు దోచుకుంటున్నారు. అసలైన సంస్థలను పోలిన నకిలీ వెబ్సైట్లు సైబర్ కేటుగాళ్లు నేరాలకు ఉపయోగిస్తున్నారు. బాపట్ల జిల్లాలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన సూర్యలంకలోని హరిత రిసార్ట్స్ వెబ్సైట్హాపేరును పోలిన నకిలీ వెబ్సైట్ ను సైబర్ నేరగాళ్లు రూపొందించి దాని ద్వారా యాత్రికుల నగదును దోచుకున్నారు. వారు ఇదే రకంగా ప్రముఖ పర్యాటక కేంద్రాలు, దేవస్థానాల వెబ్సైట్లను పోలిన నకిలీ వెబ్సైట్లను సృష్టించి నేరాలకు పాల్పడినారు. ఇటీవల రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన ముద్దాయిలను నకిలీ వెబ్సైట్ల కేసులో అరెస్ట్ చేయడం జరిగింది. ఎప్పుడూ URL చెక్ చేయండి. https ఉన్నవెబ్సైట్ లను మాత్రమే ఓపెన్ చేయండి ఫేక్ వెబ్సైట్ లో ఒక ఫార్మ్ పెట్టి డేటా అనగా మన పేరు మొబైల్ నెంబర్ తదితర వివరాలు తీసుకోని వాట్స్ అప్ లో చాట్ చేస్తారు, అసలైన వెబ్సైట్ లో స్లాట్ బుకింగ్ ఆప్షన్ ఉంటుంది పేమెంట్ వెబ్సైట్ లోనే చేస్తారు ఈ తేడా ను గమనించుకోవాలి. అనుమానం ఉంటే, గూగుల్లో ఆ వెబ్సైట్ గురించి రివ్యూలు చూడండి.

## బ్యాంకింగ్ మోసాలు:

మీ ఖాతా బ్లాక్ అయింది", KYC పూర్తిచేయండి" వంటి సందేశాలు పంపించి, డెబిట్/క్రెడిట్ కార్డు వివరాలు, ఓటీపీ తీసుకొని ఖాతాలోని డబ్బును మాయం చేస్తారు. బ్యాంకులు ఎప్పుడూ OTP లేదా పాస్వర్డ్ అడగవు ు ఎవరికీ ఇవి చెప్పవద్దు. అధికారిక బ్యాంక్ యాప్ లేదా వెబ్సైట్ ద్వారానే లాగిన్ అవ్వండి. లింక్ క్లిక్ చేసేముందు URLను జాగ్రత్తగా పరిశీలించండి. అకౌంట్ నుంచి డబ్బు పోయిందని అనుమానం వస్తే వెంటనే బ్యాంక్కు సమాచారం ఇవ్వండి.

## సోషల్ మీడియా మోసాలు:

ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటివి ఉపయోగించి ఫేక్ అకౌంట్లు సృష్టించి, వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి మన ఫొటోస్ న్యూడ్ గా మార్ఫ్ చేసి మన కుటుంబ సభ్యులు మరియు బంధువులకు ఫొటోస్ పంపుతామని బ్లాక్ మెయిల్ చేస్తారు. ఫ్రెండ్ రిక్వెస్ట్లు స్వీకరించే ముందు వారి ప్రొఫైల్ను పరిశీలించండి. మీ ఫోటోలు, వ్యక్తిగత సమాచారం పబ్లిక్గా పెట్టవద్దు. సోషల్ మీడియా ద్వారా ఎవరైనా OTP, పాస్వర్డ్, బ్యాంక్ వివరాలు అడిగితే ఎవరికీ చెప్పవద్దు. వాట్సాప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సామజిక మాధ్యమాలు ఉపయోగించి పోలీస్ ఉన్నతాధికారులుగా, సమాజంలో రాజ్యాంగ బద్ధంగా ఉన్నతమైన స్థానాలలో ఉన్న ప్రముఖుల ఫేక్ అకౌంట్లు క్రియేట్ చేసి మోసాలకు పాల్పడుతున్నారు. ఇటీవల చీరాల ఆనంద పేటకు చెందిన మహిళకు సైబర్ మోసగాళ్ళు ఫోన్ చేసినారు. ఫోన్ చేసిన వ్యక్తి తనకు తాను ఆరోగ్య శాఖ ప్రతినిధిగా నటించి, పాలిచ్చే తల్లుల కోసం ముఖ్యమంత్రి జనని సురక్ష పథకం కింద రూ. 70 లక్షలు కేటాయించారని వారిని నమ్మించాడు. కాల్ చేసిన వ్యక్తి ఫిర్యాది పరిధిలోని వ్యక్తుల ఫోన్ నంబర్లను తీసుకొని సదరు వ్యక్తులను సంప్రదించి, మాయమాటలతో ప్రలోభ పెట్టి PhonePe ద్వారా డబ్బు బదిలీ చేయమని వారిని ఒప్పించాడు. మొత్తం ముగ్గురు బాధితుల నుండి రూ. 1,64,724/-హానగదును మోసపూరితంగా బదిలీ చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్, ఢిల్లీ రాష్ట్రాలలో ఉంటున్న సైబర్ నేరగాళ్లను ఈ కేసులో అరెస్టు చేయడం జరిగింది.

## ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలు:

తెలియని నెంబర్ల నుండి వచ్చే కాల్స్, మెసేజ్లను నమ్మవద్దు. అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకుండా తొలగించండి. బలమైన పాస్వర్డులు (అక్షరాలు, సంఖ్యలు, స్పెషల్ కేరెక్టర్లు కలిపి) ఉపయోగించండి. రెండు దశల భద్రత ఉపయోగించండి. యాప్లను అధికారిక ప్లే స్టోర్/యాప్ స్టోర్ నుంచే డౌన్లోడ్ చేయండి. సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారాన్ని పంచుకునేటప్పుడు జాగ్రత్త వహించండి.

## సైబర్ నేరానికి గురైతే తీసుకోవలసిన చర్యలు:

వెంటనే 1930 నేషనల్ సైబర్ క్రైమ్ హెల్ప్లైన్ కు ఫోన్ చేయండి. www.cybercrime.gov.in లో ఫిర్యాదు నమోదు చేయండి. సమీప పోలీస్ స్టేషన్ను సంప్రదించండి. మీ ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగించబడుతుంది. బాపట్ల జిల్లా ప్రజలకు సైబర్ నేరాలు జరుగుతున్నా తీరు పట్ల అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకు వచ్చేందుకు ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని ఎస్పీ తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, ముఖ్యమైన ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నామని తెలిపారు.

# దేశాభివృద్ధిలో ప్రధాని నరేంద్ర మోదీ పాత్ర అమోఘం

- మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి :** భారతదేశ అభివృద్ధి లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారి పాత్ర పై మేధావులు మరియు జిల్లా ప్రముఖులతో బాపట్ల జిల్లా బీజేపీ వారు బాపట్ల మండలం ముత్తాయపాలెం లోని బెలూన్ థియేటర్ లో 21 సెప్టెంబర్ 2025 వ తేదీన అనగా ఆదివారం రాత్రి ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో పాల్గొని ప్రధాని నరేంద్ర మోదీ గురించి కొన్ని ముఖ్యమైన విషయాలను తెలియ జేస్తున్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర మాట్లాడుతూ, రక్షణ రంగం తో పాటు పారిశ్రామికోత్పతి తో కూడిన తయారీ రంగాల ప్రాముఖ్యతను మేక్ ఇన్ ఇండియా పేరుతో ప్రపంచ దేశాలకు తెలియ జేసిన గొప్ప నాయకుడు ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. సర్జికల్ స్ట్రైక్ మరియు తాజాగా జరిగిన ఆపరేషన్ సింధూర్ లతో భారత దేశం వైపు కన్నెత్తి చూడాలి అనే దేశాలకు వెన్నులో వణుకు పుట్టించే విధమైన చర్యలు తీసుకున్న ధైర్యశాలి నరేంద్ర మోడీ అని కొనియాడారు. భారత దేశంలో పుట్టిన ప్రతి వ్యక్తికి మంచి చేయాలి అనే మంచి ఉద్దేశంతో పరిపాలన కొనసాగిస్తున్న నరేంద్ర మోడీ యొక్క పరిపాలనా దక్షత అద్భుతం అని తెలియ జేశారు. అగ్రదేశాలు అని చెప్పుకునే కొన్ని దేశాల ఒత్తిళ్లను సైతం లెక్క చేయకుండా భారత దేశ ప్రజల హితం కోసమే ప్రాధాన్యత ఇచ్చే వ్యక్తి భారత ప్రధాని కావటం భారతీయుల అదృష్టం అని తెలియ జేశారు. కేవలం ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులను మాత్రమే గౌరవించుకునే సాంప్రదాయం నుండి దేశంలోని చిట్టచివర గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధులను కూడా గౌరవించుకునే విదంగా మేరా మిట్టీ మేరా దేశ్ మరియు ఆజాదికా అమృత్ మహోత్సవ్ అనే కార్యక్రమాలను విజయవంతంగా ప్రజలలోకి తీసుకెళ్లగలిగిన నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ అని తెలియ జేశారు. దేశానికి మంచి చేస్తూ, దేశ ప్రజల హితం కోసం పాకులాడే మోడీ లాంటి మంచి నాయకుడు భారతీయుడు అని చెప్పుకోవటానికి గర్విస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలిపారు. మేధావుల సదస్సులో బీజేపీ జిల్లా అధ్యక్షులు బంగారు బాబు, బీజేపీ జిల్లా ప్రముఖులు బాబు నాగేంద్ర, శ్రీనివాసరాజు, కోట్రా రామకృష్ణా, యార్లగడ్డ లక్ష్మీనారాయణ, బాల నారాయణ, స్థానం తిలక్, వెంకటేశ్వర్లు, పేరి రెడ్డి మొదలగు వారితో పాటు బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి, ఉపాధ్యక్షులు చలికొండ వెంకట కృష్ణా రావు, జాయింట్ సెక్రటరీ పీటా సారధి, రాష్ట్ర కమిటి గౌరవ సలహాదారులు



సుంకర శేషగిరిరావు, సీనియర్ మాజీ సైనికులు తాడివాక రుక్మధర రావు, డి వెంకటేశ్వర్లు, మేకా ఏడుకొండలరావు, పసుపులేటి ప్రసాద్, మఱ్రి వీరస్వామి మొదలగు వారు , మైనారిటీ నాయకులు కరిముల్లా, బేగ్ మరియు బాపట్ల జిల్లా ప్రముఖులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండడమే లక్ష్యం

మండల వైద్యాధికారి గోపీనాథ్



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (కర్లపాలెం) :** ప్రతి కుటుంబంలోని మహిళ ఆరోగ్యకరంగా ఉంటేనే ఆ కుటుంబం మొత్తం ఆరోగ్యంగా ఉంటుందని ప్రభుత్వ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి గోపీనాథ్ అన్నారు. కర్లపాలెం మండలం ఎట్రావారిపాలెం గ్రామ సచివాలయం వద్ద ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రారంభించిన స్వస్థ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపినాథ్ మాట్లాడుతూ 15 సంవత్సరాలు పైబడిన ఆడపిల్లలకు సంబంధించిన వ్యాక్సిన్లు సమీప ఆస్పత్రుల్లో చేయించుకోవాలని సూచించారు. ప్రతి మహిళ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయుష్ వైద్యశాల వైద్యులు సిద్దార్ధ ,రోషన్ అరా ,గ్రామ సర్పంచ్ చీరాల వెంకటలక్ష్మిశ్రీనివాసరెడ్డి, ఆశా అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోయిల్ సాగర్ ప్రాజెక్టుకు భారీ వరద

5 షెటర్లు తెరిచి నీటి విడుదల



**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 22 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని దేవరకద్ర మండలంలోనున్న భారీ నీటిపారుదల ప్రాజెక్టు కోయిల్ సాగర్ కు సోమవారం భారీ వరద నీరు వచ్చి చేరింది. గత రెండు రోజులుగా ప్రాజెక్టు ఎగువ ప్రాంతంలో భారీ వర్షాలు కురవడంతో ప్రాజెక్టులోకి పెద్ద ఎత్తున నీరు వచ్చి చేరింది. దీంతో ముందు జాగ్రత్త చర్యగా సంబంధిత అధికారులు ప్రాజెక్ట్ 5 షెట్టర్లను తెరిచి నీటిని దిగువకు విడుదల చేశారు. ఇది ఇలా ఉండగా ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్తోమత 32.5 ఫీట్లు ఉండగా, ప్రస్తుతం ప్రాజెక్టులో నీటిమట్టం 32.4 ఫీట్లు ఉంది. పెద్ద ఎత్తున నీరు వచ్చి చేరడంతో కోయిల్ సాగర్ కు జలకళ వచ్చింది. దీంతో ప్రాజెక్టును చూడడానికి వివిధ ప్రాంతాల నుండి పర్యాటకులు పెద్ద ఎత్తున కోయిల్ సాగర్ కు తరలి వస్తున్నారు.

# జగదీష్ ను పరామర్శించిన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుపతి రూరల్ మండలం పెరుమాళ్లపల్లికి చెందిన జగదీష్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా తుడా మాజీ ఛైర్మన్, వైఎస్ఆర్సీపీ చంద్రగిరి నియోజకవర్గం ఇన్చార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పరామర్శించారు. అలిపిరి నుంచి చెర్లోపల్లికి ద్విచక్రవాహనంపై వెళుతుండగా ప్రమాదవసాత్తు వాహనం అదుపుతప్పి కిందపడి తీవ్ర గాయాలతో స్విమ్స్ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు కుదరదని చెప్పడంతో కరకంబాడి వద్దనున్న అమరాహాస్పిటల్‌కు చేర్చారు. ఆ విషయం తెలుసుకున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సోమవారం ఆసుపత్రికి వెళ్లి జగదీష్‌ను పరామర్శించి వైద్యులతో మాట్లాడి అతని ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. జగదీష్‌ను పరామర్శించిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు మనీశ్వర రెడ్డి కూడా వున్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# భూసేకరణ ప్రక్రియను నెలాఖరు లోపు పూర్తి చేయాలి

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**నేటిసాక్షి (భూమయ్య)మెదక్ జిల్లా. మెదక్ ::** జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియను ఈ నెలాఖరు లోపు పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ఆదేశించారు. జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ పనులకు అవసరమైన స్థల సేకరణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం డా.బిఆర్. అంబేడ్కర్ సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి సూచనలు జారీ చేశారు. దసరా పండుగకు ముందే అన్ని పనులు పూర్తి కావాలని సీ.ఎం స్పష్టం చేశారు. కోర్టు కేసులు ఉన్న భూములకు సంబంధించిన పూర్తి వివరాలను వెంటనే ప్రభుత్వానికి పంపాలని కలెక్టర్లను ఆదేశించారు.టైటిల్ సమస్యలు ఉన్న భూముల విషయంలో పరిహారం మొత్తాన్ని డిపాజిట్ చేసి, భూములను సేకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రహదారి నిర్మాణ పనులలో జాప్యం జరుగకుండా ప్రతి కేసును అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని అధికారులకు ఆదేశించారు. భూసేకరణ లో ఎలాంటి ఆలస్యం జరుగకూడదని, జిల్లాల వారీగా సమీక్ష చేపట్టి పురోగతిని పరిశీలిస్తానని జాప్యం జరిగితే చర్యలు తీసుకుంటామని అన్నారు. జాతీయ రహదారుల నిర్మాణం రాష్ట్ర అభివృద్ధి, రవాణా సౌకర్యాల మెరుగుదలకు కీలకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ రాహుల్ రాజ్ , డిఎంఓ జోజి ఆర్డీవోలు మెదక్ రమాదేవి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, జైచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు గ్రీవెన్స్ డే

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి: ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జగిత్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 8 మంది అర్జీదారులతో ఎస్పీ అశోక్ కుమార్ స్వయంగా కలసి వారి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఫిర్యాదుల పూర్తి వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ డే లో వచ్చే ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు పెండింగులో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# చాముండేశ్వరి అమ్మవారి భక్తులకు అన్నదానం



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుపతి రూరల్ మండలం శ్రీ శక్తి చాముండేశ్వరి అమ్మవారి ఆలయం వద్ద నవ రాత్రి ఉత్సవాల్లో మొదటి రోజున అమ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరి అలంకరణలో భక్తులకు దర్శన మిచ్చారు. అమ్మవారి ఆలయంలో జరుగుతున్న నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న తుడా మాజీ ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఉభయదాతలతో కలసి సోమవారం అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం అమ్మ వారి ఆలయం వద్ద భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదానం ప్రారంభించారు.

# స్వయంభూ శ్రీ కాలబైరవ ఆలయం లో అమావాస్య పూజలు హెూమాలు



**నేటి సాక్షి ఉప్పల్ సెప్టెంబర్ 22 :** ఉప్పల్ హెచ్ఎండిఏ లేఅవుట్ బాగాయత్ లో స్వయంభుగా వెలసి భక్తుల కోరికలను నెరవేర్చి ప్రతిరోజు ధూప దీప నైవేద్యాలు అందుకుంటున్న కాలభైరవ స్వామి ఆలయం నందు ఆదివారం అమావాస్య సందర్భంగా స్వామి వారికి ఉదయం 7.గం నుండి పంచామృత అభిషేకం, మహా హారతి, హెూమము అన్నదానం ఘనంగా పూజలు నిర్వహించారు భక్తులు కూష్మా%శీ%డ దీపారాధన, కాకర, నారికేల కంద దీపారాధన చేసి భైరవ అనుగ్రహం పొందారు ఆలయ పూజారి కన్నయ్య పంతులు రామకృష్ణ పంతులు ద్వారా తీర్థప్రసాదాలు తీసుకుని ఆశీర్వాదం తీసుకున్నారు ఈ కార్యక్రమంలో ఆలయ ఇంచార్జ్ పూజల ప్రభాకర్ షామీర్పేట్ రాకేష్ రెడ్డి షామీర్పేట్ వినోద్ రెడ్డి కంచమీది శివయ్య కమ్మ లక్ష్మణ్ పొట్లూరి ఉపేందర్ బొమ్మల సుధాకర్ మరిపెడగా రమకాంత్ రెడ్డి ఈగ సంతోష్ రెడ్డి గారి సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కల్యాణ వెంకన్న బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం



- విద్యుత్తు దీపాలతో విరాజిల్లుతున్న ప్రధాన ఆలయం
- ఉత్సవ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :**తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి 18వ వార్షిక బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధమైంది. ఇప్పటికే ప్రధాన ఆలయం కొత్త కొత్త రంగులతో విద్యుత్తు దీపాల వెలుగుల మధ్యన దేదీప్యమానంగా వీరాజిల్లుతూ భక్తులను ఆకట్టుకుంటోంది.. ఆలయంతో పాటు గ్రామంలో వాహనం తిరిగే వీధులన్నీ విద్యుత్తు దీపాలతో అలంకరించారు. ఈ నిర్దేశించిన హారతి పాయింట్ల వద్ద చలువ పందిర్లు వేయించారు. గ్రామం మొత్తం విద్యుత్తు దీపాలతో ఎంతో అందంగా అలంకరించారు. ఈనెల 24వ తేదీ నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు తొమ్మిది రోజుల పాటు నిర్విఘ్నంగా సాగే బ్రహ్మోత్సవాలకు ఎటువంటి ఆటంకం లేకుండా అన్ని ఏర్పాట్లును పూర్తి చేశారు. తిరుపతి నగరంతో పాటు చంద్రగిరి, నగరి, శ్రీకాళహస్తి నియోజకవర్గాల నుంచి అధిక సంఖ్యలో తరలి వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు కల్పించారు. స్వామి వారి వాహన సేవలను భక్తులు కళ్లారా వీక్షించేందుకు వీలుగా హారతి పాయింట్ల వద్ద ప్రత్యేకంగా బ్యారికేడ్లు పెట్టి తొక్కిసలాటకు తావు లేకుండా చర్యలు తీసుకున్నారు. అలంకార మండపం నుంచి వాహనం బయటకు రాగానే భక్తులు అధికంగా అక్కడకు చేరుకునే అవకాశం ఉన్నందున ఆ ప్రాంతంలో భక్తుల రద్దీని క్రమబద్ధీకరణ చేయడానికి చర్యలు తీసుకున్నారు.

### చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పర్యవేక్షణ

శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారులు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ ఆయన పనులు పూర్తి చేయించారు. ప్రతి ఏటా జరిగే బ్రహ్మోత్సవాలకు ఏ మాత్రం తగ్గకుండా పటిష్ట భద్రత నడుమ బ్రహ్మోత్సవాలను నిర్వహించేందుకు అవసరమైన అన్నిరకాల చర్యలను తీసుకుంటున్నారు.

### నేడు బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలకు మంగళవారం సాయంత్రం 5గంటల నుంచి 8గంటల వరకు అంకురార్పణ కార్యక్రమం జరుగుతుంది. అలాగే శ్రీవారి సేనాధిపతి విశ్వక్సేనుల వారి ఊరేగింపును అత్యంత వేడుకగా నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాల నిర్వహణలో ఏలాంటి లోటుపాట్లు లేకుండా శ్రీవారి వారి సర్వసేనాని ముందుగా పర్యవేక్షణ చేయడంలో భాగమే విశ్వక్సేనుల వారి ఊరేగింపు. అనంతరం యాగశాలలో జరిగే వైదిక క్రతువులతో ఉత్సవాలకు అంకురార్పణ చేస్తారు.

# పరకామణి వివాదంపై సీబీఐ విచారణ కోరిన ఎంపీ

- తిరుమల పరకామణి వివాదంపై సీబీఐ విచారణ కోరిన తిరుపతి ఎంపీ గురుమూర్తి

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల):** తిరుమల పరకామణి అంశంపై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ఆరోపణల వల్ల ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది భక్తుల విశ్వాసం దెబ్బతింటోందని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశం సిబిఐ విచారణ కోరుతూ కేంద్ర హెూం మంత్రి అమిత్ షాకి, భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తికి వేర్వేరుగా లేఖలు రాశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ఆధారాలు లేకుండా పరకామణిలో దొంగతనం, దుర్వినియోగం జరిగిందని రాజకీయ ప్రయోజనాల కోసం తప్పుడు ప్రచారం చేస్తోందని తన లేఖలో పేర్కొన్నారు. తిరుమల పరకామణి కేవలం నిధుల సమాహారం కాదని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువుల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీక అని స్పష్టం చేశారు. ఇలాంటి పవిత్రమైన స్థలాన్ని రాజకీయాల కోసం వాడుకోవడం భక్తుల విశ్వాసాలను దెబ్బతీస్తుందని, వారి నమ్మకం సడలిపోయేలా చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగం మత సామరస్యాన్ని, మతపరమైన సంస్థల పవిత్రతను కాపాడాలని స్పష్టం చేస్తోందని గుర్తు చేసిన ఎంపీ, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చర్యలు అందుకు విరుద్ధంగా ఉన్నాయని విమర్శించారు.రాజకీయ ప్రతీకారం తీర్చుకోవడానికి మతాన్ని వాడుకోవడం సమాజంలో ఉద్రిక్తతలకు దారితీస్తుందని హెచ్చరించారు. ఈ పరిస్థితుల్లో నిజానిజాలను వెలుగులోకి తేవడానికి, భక్తుల విశ్వాసాన్ని కాపాడడం కేవలం సీబీఐ విచారణ ద్వారానే సాధ్యమని ఎంపీ గురుమూర్తి తెలిపారు. స్వతంత్ర సీబీఐ దర్యాప్తు ద్వారా తప్పుడు ఆరోపణలకు తెరపడుతుందని, తిరుమల పవిత్రత కాపాడబడుతుందని, కోట్లాది భక్తుల విశ్వాసం బలపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పవిత్రమైన తిరుమల ఆలయం ఎప్పటికీ రాజకీయాల



నుండి దూరంగా ఉండాలని, కేంద్రం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎంపీ గురుమూర్తి ఫిర్యాదు చేశారు.

# అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలి

- పెద్దపులి నాగారం గ్రామంలో మొదటి రోజు పూజా కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు- బూర్గుల నవీన్ కుమార్

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 22 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో... బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు బూరుగుల నవీన్ కుమార్ మాట్లాడుతూ... గ్రామంలో గత సంవత్సరం నుంచి అంబేద్కర్ కాలనీలోని దుర్గామాత అమ్మవారిని పెట్టడం జరుగుతుంది అందులో భాగంగా రెండో సంవత్సరం దుర్గామాత అమ్మవారిని ఇప్పించడం జరిగింది అదేవిధంగా ఐదు సంవత్సరాలు ఇప్పిస్తానని మాట ఇవ్వడం జరిగింది. గత సంవత్సరం మొదటి పూజ చేయడం జరిగింది ప్రస్తుత సంవత్సరంలో కూడా మొదటి పూజ నిర్వహించడం జరిగింది అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా గ్రామ ప్రజలందరికీ ఉండాలని బూర్గుల నవీన్



కుమార్ తెలియజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో... మాజీ సర్పంచ్ బండారు లావణ్య లింగం ముదిరాజ్, మాజీ పిఏసిఎస్ ఛైర్మన్ మంచే పాండు యాదవ్, తెలంగాణ జాగృతి నాయకులు పల్నాటి నరేష్, ఆయిలా శివ గౌడ్, బొమ్మ దేవేందర్, కుండే వెంకటేష్, గాజులపల్లి నరసింహ మాజీ వార్డ్ సభ్యులు, తోట్ల నరసింహ, తోట్ల శ్రీకాంత్, గణపురం రాజు, గాజులపల్లి రాజు, మహేశ్వరం హరేందర్, నత్తి నరేందర్, గొల్లూరి నరేందర్, హరేందర్, మైలా నరేష్, మహేశ్వరం శ్రీకాంత్, దారా సిద్ధులు, కొమ్ము అనిల్, దారా సురేష్, పసుపుల వెంకటేష్, మరియు మహిళా భక్తులు చిన్నారులు కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నట్టుగా... బూర్గుల నవీన్ కుమార్ తెలియజేశారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
23 సెప్టెంబర్2025


# గ్రామస్తులతో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



## నేటి సాక్షి ఎఫెక్ట్


అధికారులల్లో మార్పు వచ్చేది ఎప్పుడు!

- కోలాన్ గూడా.. గ్రామస్తులతో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- పేపర్లో వచ్చే వార్తలకు స్పందించి.. అక్కడ ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్న మాజీ మంత్రి

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 22 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో కందుకూరు మండల కేంద్రంలోని కోలాన్ గూడా నుండి ఎలిమినేట్ వరకు రహదారి పరిస్థితి దారుణంగా ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గత పది సంవత్సరాల అధికారుల దృష్టికి తీసుకెళ్లిన స్పందన లేకపోవడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కంకర పైకి తేలి మూలమలుపులలో బైకులు బోల్తా పడుతున్న రహదారి మరమ్మతులు చేయకపోవడం వల్ల ప్రజలు ప్రయాణానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఎన్నిసార్లు ఎమ్మెల్యే కు స్థానిక నాయకులు చెప్పిన పట్టించుకో లేదు ఇకనైనా శాశ్వత పరిష్కారం చూపించాలి అని గ్రామస్తులు డిమాండ్ చేశారు ఫ్యూచర్ సిటీ పేరుతో అభివృద్ధి చెబుతున్న ప్రాంతానికి ఆనుకొని ఉన్న గ్రామ రహదారి ఈ విధంగా ఉండడం దారుణమని ఇకనైనా అధికారులల్లో మార్పు వచ్చి వెంటనే రోడ్డు వేయించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తూ పేపర్లలో వచ్చిన వార్తలకు గ్రామంలో ఉన్న పెద్దలు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి.. కొలాన్ గూడా... గ్రామస్తులతో అక్కడ ఉన్న పరిస్థితిని అడిగి తెలుసుకుని వెంటనే దీనికి శాశ్వత పరిష్కారం చూపిస్తానని సంబంధిత అధికారులకు ఫోన్ చేసి మాట్లాడి.. ఒక నెల రోజులలో.. ఈ యొక్క రోడ్డు వేయిస్తానని మాట ఇవ్వడం జరిగిందని గ్రామస్తులు మాజీ సర్పంచ్ గీతా గణేష్, బీసీ సెల్ అధ్యక్షుడు గురికల బీరప్ప, కర్రె బాలకృష్ణ, బండ వేణు, వెంకటేష్, రవీందర్, వి కుమార్ శ్రీకాంత్ రమేష్ ప్రవీణ్ విక్రం శ్రీనివాస్ సేలం రాజశేఖర్ నరేష్ విజయ్ శంకర్ అరవింద్ పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొనడం జరిగింది

# నిత్యావసర సరుకుల పంపిణీ

## మున్సిపల్ కమీషనర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో

**నేటి సాక్షి - లక్షెట్టిపేట(రేగుంట ప్రసాద్)సెప్టెంబర్ 22:** మున్సిపాలిటీలో పని చేస్తున్న పారిశుద్ధ్య సిబ్బందికి మున్సిపల్ కమీషనర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు ఎంతో క్లిష్టమైన పరిస్థితులలో విధులు నిర్వహిస్తారన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం, సమాజ శ్రేయస్సు కోసం అనేక బాధలను కూడా తట్టుకుని మున్సిపాలిటీ పరిశుభ్రత కోసం అహర్నిశలు పని చేస్తారని తెలిపారు. ముఖ్యంగా ప్రస్తుత పండుగ వేళల్లో పలు రకాలుగా సేవలందిస్తారని కొనియాడారు. పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య, కుటుంబ పరిరక్షణ కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు పలు రకాల నిత్యావసర సరుకులు అందజేస్తున్నామని వివరించారు. పారిశుద్ధ్య కార్మికులకు అండగా ఉంటామని భరోసానిచ్చారు. ప్రజలు



కూడా మున్సిపాలిటీ స్వచ్ఛత కోసం సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రాజశేఖర్, రెవెన్యూ ఆఫీసర్ రాజశేఖర్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ కట్ల రాకేష్, ఇంచార్జి శానిటేషన్ ఇన్స్పెక్టర్ రాజేష్, జూనియర్ అసిస్టెంట్స్, ఏంఐఎస్ ఆపరేటర్ వినోద్, జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు అక్రిడేషన్, హెల్త్ కార్డులు ఇవ్వాలి



- టీ డబ్ల్యూ జే ఎఫ్ వరంగల్ ఉపాధ్యక్షులు కుమ్మురాజు
- బాధ్యతల్లో రాణించాలంటే జర్నలిస్టులు అధ్యయనం చేయాలి..
- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీ. బసవపున్నయ్య..

**నేటి సాక్షి,నల్లబెల్లి ప్రతినిధి సెప్టెంబర్ 22 :** జర్నలిస్టులు వారి బాధ్యతల్లో రాణించాలంటే నిరంతరం అధ్యయనం చేయాలని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అసెంబ్లీ మీడియా కమిటీ సభ్యులు బీ. బసవపున్నయ్య అన్నారు. సోమవారం వరంగల్ శివనగర్ లోని సాయి కన్వెన్షన్ హాల్ లో టీ డబ్ల్యూ జే ఎఫ్ వరంగల్ జిల్లా మహాసభలు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పొడేటి అశోక్ అధ్యక్షతన జరిగాయి. ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా టీ డబ్ల్యూ జే ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీ. బసవపున్నయ్య, అతిథులుగా ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శులు చంద్రశేఖర్, రాజశేఖర్, దయాసాగర్, రఘు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బసవపున్నయ్య మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని,వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు, వృద్ధ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. యాజమాన్యాలు మహిళ జర్నలిస్టులకు రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, ఇండ్లు, హెల్త్ కార్డుల ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూనియన్ సమిష్టి నిర్ణయంమేరకు పని చెయ్యాలని, నిబంధనల ప్రకారం జర్నలిస్టుల సమస్యపై పని చెయ్యాలని సూచించారు. కానీ నాయకత్వం మారుతుందనే భయంతో వరంగల్ లో తమ సంఘం ఆధ్వర్యంలో కొందరు కమిటీలు వేస్తున్నారని ఆరోపించారు. అవి చెల్లవని, రాష్ట్ర కార్యదర్శుల సమక్షంలో వేసిన ఈ కమిటీనే చెల్లుతుందని తెలిపారు. ప్రభుత్వం త్వరలో జర్నలిస్టులకు అవార్డులు ఇవ్వబోతుందని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు జర్నలిస్టులు కృషి చేయాలని సూచించారు. టీ డబ్ల్యూ జే ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజల సమస్యలపై వార్తలు రాయాలని, తమ సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ముందుకు సాగాలని విజ్ఞప్తి చేశారు. వరంగల్ ఇన్ ఛార్జ్ ఈ. చంద్రశేఖర్ మాట్లాడుతూ టీ డబ్ల్యూ జే ఎఫ్ మహాసభల సందర్భంగా వరంగల్ పోరాటస్ఫూర్తిని చూపిన జర్నలిస్టులకు ధన్యవాదాలు తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టులతో నడుస్తున్న సంఘం టీ డబ్ల్యూ జే ఎఫ్ అని, తమ సభ్యుల కోసం, జర్నలిస్ట్ ల కోసం అహర్నిశలు కృషి చేస్తోందని పేర్కొన్నారు. జీ రఘు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇండ్లు ఇండ్ల స్థలాలకోసం, ఆరోగ్య భద్రత కోసం ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. పలు తీర్మాణాలను చేశారు. కార్యక్రమం లో టీ డబ్ల్యూ జే ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మచ్చిక వెంకటేశ్వర్లు, భూపాలపల్లి జిల్లా బాధ్యులు సతీష్, హనుమకొండ జిల్లా బాధ్యులు టీవీ రాజు, అంతడుపుల శ్రీనివాస్, వరంగల్ జిల్లా నాయకులు ఈర్ల సురేందర్, గాయపు రాజు రెడ్డి, ఆనంతుల రమేష్, బోనాల సాంబయ్య, కిషన్ నాయక్, కొమ్ము రాజు, తదితరులు పాల్గొన్నారు.

### నూతనకమిటీ ఎన్నిక..

టీ డబ్ల్యూ జే ఎఫ్ వరంగల్ జిల్లా నూతన అధ్యక్షుడిగా పొడేటి అశోక్, కార్యదర్శిగా చిలువేరు శ్రీకాంత్, కోశాధికారి గా గాయపు రాజు రెడ్డి, జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఆనంతుల రమేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా మచ్చిక వెంకటేశ్వర్లు, ఈర్ల సురేందర్, జోగుల కుమారస్వామి, ఉపాధ్యక్షులుగా కందికట్ల వెంకట్, కొమ్ము రాజు, గుగులోత్ కిషన్, బోనాల సాంబయ్య, సహాయ కార్యదర్శులుగా గవినోళ్ల విజయ్ భాస్కర్ రెడ్డి, గడ్డం భాస్కర్, మొదరబోయిన శ్రీనివాస్, సధిరం కుమార్, జిల్లా రమేష్, 15 మంది ఈసీ సభ్యుల ను ఎన్నుకున్నారు.

# ప్రజావాణి కార్యక్రమానికి 158 దరఖాస్తుల స్వీకరణ

## జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్.

**నేటి సాక్షి వికారాబాద్:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ%శీ%లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 158 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు డి ఆర్ ఓ మంగీ లాల్, లకు విన్నవిస్తూ ఫిర్యాదు లు సమర్పించారు. అట్టి ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. భూ సమస్య లు,ఆసరా పెన్షన్ లకు



సంబంధించి పిర్యాదు లు వచ్చాయన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సెక్షన్ సూపరింటెండెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి సుడిగాలి పర్యటన



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి సోమవారం మండలంలో సుడిగాలి పర్యటన చేశారు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గల తహసిల్దార్ ఛాంబర్ నందు అక్కడికి వచ్చిన సమస్యలపై తహసిల్దార్ ఆధ్వర్యంలో సమస్యలను పరిష్కరించారు అనంతరం పెద్ద ఎల్లకుంట్ల పంచాయతీ లోగల మణుగూరు అమ్మ గంగమ్మను ఆయన సేవించారు అమ్మ గుట్ట వరకు రోడ్డు సౌకర్యం కావాలని ప్రజల నుంచి వినతి నీ అందుకుని వెంటనే సంబంధిత అధికారికి ఫోన్ ద్వారా సమస్యను తెలిపి రోడ్డును మంజూరు చేయించారు దీంతో ఆయనకు కృతజ్ఞతలు తెలిపి సన్మానించారు ఈ కార్యక్రమంలో బోయకొండ సుబ్రమణ్యం పవన్ అర్జున్ రాయల్ గిరి నాయుడు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వెంకట్ రెడ్డి నగర్ యూపీ హెచ్ సి లో స్వస్త్ నారి స్వశక్త్ పరివార్

## కార్యక్రమంలో పాల్గొన్న హాప్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్



**నేటి సాక్షి ఉప్పల్ సెప్టెంబర్ 22 :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో అక్టోబర్ 2 నుండి 15 రోజుల పాటు కేంద్ర ప్రభుత్వం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వస్త్ నారి సశక్త్ పరివార్ కార్యక్రమం వెంకట్‌రెడ్డి నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ (యూపీహెచ్ సి) లో నిర్వహించారుఈ సందర్భంగా 150 మంది మహిళలకు మౌఖిక, గర్భాశయ స్తన క్యాన్సర్ పరీక్షలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరిష్ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల కుటుంబ సంక్షేమ శాఖ సీనియర్ రీజినల్ డైరెక్టర్ మేడోజు అనురాధ ,జిల్లా వైద్యాధికారి డాక్టర్ పద్మజ, డాక్టర్ మల్లేశ్వరి, ఆరోగ్యం కుటుంబ సంక్షేమం డాక్టర్ పర్వీన్ సుల్తానా డాక్టర్ గీత ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్ ప్రియ,తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టిక ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం

**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని ఐసిడిఎస్ ఏసీబీపీఓ సుజాత సూపర్వైజర్ రాధా లు అన్నారు పౌష్టిక మాస ఉత్సవం సందర్భంగా మండలంలోని పెద్ద కొండ మర్రిలో పౌష్టిక ఆహారంపై తల్లులు వారి భర్తలు స్థానికులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు గర్భవతిగా ఉన్న తల్లులు పౌష్టికాహారం



తీసుకోవడం వల్ల పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంవంతంగా జన్మిస్తాడన్నారు ఇందుకోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను వివరించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు తల్లులు వారి భర్తలు పాల్గొన్నారు

# పరామర్శ

## కర్రీ నాగేంద్ర బాబు కుటుంబానికి



**నేటిసాక్షి/మంగపేట :** మండలంలో రాజుపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ కర్రీ నాగేంద్రబాబు తండ్రి కర్రీ నర్సయ్య ఆదివారం రోజున మృతి చెందారు వారి కుటుంబంను మంగపేట మండల అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు గుగ్గిళ్ల సురేష్ ప్రధాన కార్యదర్శి జానపట్ల జయరాజు ల ఆధ్వర్యంలో సోమవారం అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు కలసి కర్రీ నాగేంద్ర బాబు కుటుంబాన్ని పరమర్శించి కర్రీ నర్సయ్య ఆత్మ చేకూరాలని చిత్ర పటానికి పూలు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు ఈ కార్యక్రమం లో కర్రీ శ్యాంబాబు పరికి శ్రీనివాస్ కర్రీ శ్రీనివాస్ యాసం హరీష్ మంచాల నాగేంద్రబాబు ఈసంపెల్లి సురేందర్ పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# చంద్రప్రభ వాహనంపై స్వామి వారు



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** కోరుట్ల పట్టణంలో గల అతి పురాతనమైన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు. తదుపరి పురవీధుల గుండా స్వామి వారు చంద్రప్రభ వాహనంపై వెళ్లగా భక్తులు, మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు బిర్నంది నరసింహ చారి వైదిక నిర్వహణలో ఇట్టి కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో కోరుట్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి మాజీ చైర్మన్ సువ్వాడి కృష్ణారావు, ఆలయ చైర్మన్ ఎతిరాజం నర్సయ్య, ధర్మకర్తలు నేతి శ్రీనివాస్, కటుకం దివాకర్, కోట గంగాధర్, గౌడుగే రాములు, విజయ్ కుమార్, పద్మ ,EOM విక్రమ్, పైడిపల్లి నర్సయ్య, అధిక సంఖ్యలో భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం.



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) రామచంద్రపురం :** మండలంలోని పలు అమ్మవారి దేవాలయాలలో దేవీ నవరాత్రుల సందర్భంగా నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. అందులోభాగంగా సోమవారం మండలంలోని అనుపల్లి గ్రామంలో శ్రీ సత్యమ్మ తల్లి, రాయల చెరువులోని శ్రీ శక్తి పీఠంలో శ్రీ మరకత శక్తి కాళీదేవి, సి రామాపురంలోని శ్రీ విరూపాక్షమ్మ దేవాలయాలలో ప్రజలు అమ్మవారికి బంగారు ఆభరణాలు, పట్టు వస్త్రాలతో అలంకరించారు. మహిళలు దేవి నవరాత్రి ఉత్సవాలలో మొదటిరోజు ధూప దీప నైవేద్యాలు సమర్పించి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు విశేషంగా పాల్గొని అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు ఈ సందర్భంగా భక్తులకు అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. దేవీ నవరాత్రి ఉత్సవాలలో అమ్మవార్లకు తొమ్మిది రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# బాలా త్రిపుర సుందరి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు



**నేటి సాక్షి ఉప్పల్ సెప్టెంబర్ 22 :** ఉప్పల్ హెచ్ యం డీఏ లేఅవుట్ బగాయత్ నందు స్వయంభుగా వెలసిన బొప్పన చెరువు కట్ట మైసమ్మ ఆలయంలో ఇంచార్జ్ షామీర్పేట రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దేవి శరన్నవరాత్రులు ఘనంగా జరిగాయి మొదటి రోజు బాలా త్రిపుర సుందరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన దేవి ఘనంగా కుంకుమార్చనలను అందుకుంది అనంతరము భక్తులకు ఆలయ పూజారి శిర్వ సుమన్ శర్మ తీర్థప్రసాదాలు ఆశీర్వాదాలు అందజేశారు కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు శామీర్పేట కుటుంబం ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో శామీర్పేట కుటుంబ సభ్యులతో పాటు కంచమీది శివయ్య కమ్మ లక్ష్మణ్ శామీర్పేట వినోద్ రెడ్డి పొట్లూరు ఉపేందర్ బొమ్మల సుధాకర్ మరిపెడగ రమాకాంత్ రెడ్డి ఈగ సంతోష్ రెడ్డి గారి సంజీవరెడ్డి చింతల నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల రద్దీ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం మెరుగ్గా చేపట్టండి

## కమిషనర్ ఎన్.మౌర్య



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :**శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే రైల్వే స్టేషన్, బస్టాండ్, వసతి గృహాల సముదాయాల వద్ద పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం నగరంలోని రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్టాండ్, విష్ణు నివాసం వసతి సముదాయం ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను హెల్త్, ఇంజినీరింగ్, ప్లానింగ్ అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో భక్తులు పెద్ద సంఖ్యలో వస్తారని అన్నారు. కాబట్టి రైల్వే స్టేషన్, బస్టాండ్, తదితర ప్రాంతాల్లో ఎక్కువ మంది సిబ్బంది తో పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని అన్నారు. పుట్ పాత్ లు పాడైనవాటిని మరమ్మత్తులు చేపట్టి, పూల కుండీలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఆయా ప్రాంతాల్లో ఉన్న గుంతలను పూడ్చాలని తెలిపారు. మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్లు సేతు మాధవ్, ఏసిపి లు మధు, మూర్తి, డి.ఈలు లలిత, రాజు, శానిటరీ సూపర్ వైజర్లు సుమతి తదితరులు ఉన్నారు.

# రోడ్డు బాగు చేయాలని జాగృతి వినతి



- మహేశ్వరం పెద్దపులినాగారం రోడ్డు బాగు చేయాలని జాగృతి వినతి
- తెలంగాణ జాగృతి నాయకులు పల్నాటి నరేష్ నేత

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 22 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులినాగారం ప్రధాన చౌరస్తా రహదారి బాగు చేయాలని కోరుతూ తెలంగాణ జాగృతి నాయకులు అదనపు కలెక్టర్ శ్రీనివాస్ కి వినతిపత్రం సమర్పించారు. పల్నాటి నరేష్ నేత మాట్లాడుతూ:- గ్రామంలో రోడ్డు డామేజ్ కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,వెంటనే రోడ్డు పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జాగృతి తరఫున పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. అతను మాట్లాడుతూ ప్రజలు పన్నులు చెల్లిస్తున్నా కనీస సదుపాయాలు కూడా అందకపోవడం దారుణం. వర్షాకాలం వచ్చేసరికి పరిస్థితి మరింత దారుణంగా మారి,ప్రమాదాలకు దారి తీస్తుంది. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే మేము కఠిన చర్యలు తీసుకుంటాం అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జాగృతి నాయకులు వెంకటేష్ యాదవ్, శ్రీకాంత్, సాయి కిరణ్ యాదవ్ పాల్గొన్నారు.

# నాటి-నేటి ప్రభుత్వాల వైఫల్యం వల్లే ముంపు

- గుర్రంగూడ ముంపు ప్రాంతాలలో పర్యటించిన నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ శ్రీరాములు అందెల
- నాటి బి.ఆర్.ఎస్ నేటి కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యం వల్లే ముంపు - శ్రీరాములు అందెల



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 22 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుర్రం గూడ గ్రామంలో గల సాయి దుర్గా కాలనీ, బృందావన్ కాలనీ,పంచాయతీరాజ్ కాలనీ ,శ్రీనివాసపురం కాలనీ,గడ్డం ఎన్క్లేవ్,ఆదిత్య నగర్ కాలనీలు గత రాత్రి కురిసిన భారీ వర్షాలకు పూర్తిగా మునిగిపోయి తాగునీరు,మురుగు కాలువల నిర్వహణ లేని పరిస్థితుల్లో ఇండ్లలోకి నీరు ప్రవేశించి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిసి ఈరోజు ఉదయాన్నే రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు ఆయా కాలనీలలో పర్యటించారు. స్థానిక ప్రజల సమస్యలు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రెండూ ప్రజల పట్ల తీవ్ర నిర్లక్ష్యం వహించాయని...గతంలోనూ ఇప్పుడు ఏ ప్రభుత్వం ఉన్న వర్షాకాలం వస్తే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం బడంగ్ పేట్ కార్పొరేషన్ కమిషనర్ సరస్వతి కి ఫోన్ చేసి పరిస్థితిని వివరించిన శ్రీరాములు సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి పరిస్థితులు మళ్లీ తలెత్తకుండా నివారణ చర్యలు తక్షణమే ప్రారంభించాలని స్పష్టం చేశారు. కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రామిడి వీరకర్ణ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు దడిగ శంకర్,గడ్డం లక్ష్మా రెడ్డి,ప్రధాన కార్యదర్శి ఎల్చల భాస్కర్ రెడ్డి,బిజెపి సీనియర్ నాయకులు జక్కడి మధుసూదన్ రెడ్డి,జంగా రెడ్డి, కార్యదర్శి మంజులా రాణి, కోశాధికారి జనార్దన్ రెడ్డి, బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పర్యటించారు.

# హోంగార్డులకు ఉలెన్ జాకెట్లు, రెయిన్‌కోట్లు అందజేత




జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి,

**నేటి సాక్షి వికారాబాద్:** జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, తెలంగాణ డీజీపీ కార్యాలయం నుంచి అందిన ఉలెన్ జాకెట్లు, రెయి-న్‌కోట్లను జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి సోమవారం తన కార్యాలయంలో హోంగార్డులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీసు శాఖలో హోంగార్డులు అంతర్భాగమని, నిరంతరం పోలీసులతో భుజం భుజం కలిపి సేవలందిస్తున్నారని అన్నారు. వర్షం, చలి వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా హోంగార్డులు తమ విధులు సమ-ర్థవంతంగా నిర్వహించేందుకు ఈ జాకెట్లు, రెయిన్‌కోట్లు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. హోంగార్డులు క్లిష్టమైన బందోబస్తు విధులు, శాంతి భద్రతల పరిరక్షణతో పాటు, వివిధ సందర్భాలలో పోలీసులకు కీలకమైన సహాయ సహకారాలు అందిస్తున్నారని ఎస్పీ ప్రశంసించారు. ప్రతి పోలీస్ స్టేషన్‌లోనూ వీరు కీలక పాత్ర పోషిస్తున్నారని, ట్రాఫిక్ నియంత్రణ, పండుగలు, ఎన్నికల సమయంలో నిరంతరాయంగా తమ సేవలు అందిస్తున్నారని కొనియాడారు. హోంగార్డులు ఎటువంటి సమస్యలు ఎదురైనా నేరుగా తనని సంప్రదించవచ్చుని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎస్పీ హామీ ఇచ్చారు. హోంగార్డుల సంక్షేమానికి పోలీసులు ఎప్పుడూ ప్రాధాన్యత ఇస్తారని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, ఆర్ఐ డేవిడ్, తెలంగాణ రాష్ట్ర హోంగార్డ్స్ ఆర్గనైజేషన్ సెక్రటరీ చంద్ పాషాతో పాటు పలువురు హోంగార్డుల సిబ్బంది పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
23 సెప్టెంబర్2025



# కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుంది



- మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆవుల యాదయ్య

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 22 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని..డబిల్ గూడ గ్రామం లో గ్రామ శాఖ అధ్యక్షులు బొర్రా దయాకర్ ఆధ్వర్యంలో..చెక్కుల పంపిణీ కార్యక్రమం అల్వాల బాల్రాజ్ కు ఇవ్వడం జరిగినది పేదలకు కార్పొరేట్ వైద్యం అందించే లక్ష్యంతో ఆరోగ్యశ్రీని నాటి వైఎస్ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. అదే వైద్య సేవలను నేటి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తూ... చికిత్సకు అయ్యే ఖర్చులను రూ.10 లక్షలకు పెంచింది. అత్యవసర ఆరోగ్య చికిత్సలు చేయించుకున్నమధ్య, పేద తరగతికి సీఎం రిలీఫ్ ఫండ్ ఓ వరంగా మారింది. మహేశ్వరం నియోజ కవర్గంలో ఇవాళ డబ్లుగూడ గ్రామం లో చెక్కులను రోగులు, కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ నేతల సమక్షంలో ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ఆరోగ్యం బాగు చేసుకునేందుకు అనేక మంది పేదలు ఉన్న ఆస్తులు, బంగారం అమ్ముకోవటం, తనఖా పెట్టడం లాంటి పనులు చేస్తున్నారని కేఎల్ఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందించే ముఖ్యమంత్రి సహాయ నిధి డబ్బులు రోగులకు కొంత ఉపసమనం కలిస్తుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. జబ్బు బారిన పడి ఇంటికి వచ్చిన రోగుల కుటుంబాల్లో సీఎంర్ఫ్ సాంత్వన చేకూర్చుతుందని లబ్ధిదారులు, రోగుల కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వైద్య సేవలకు అందించే సీఎంర్ఫ్ అప్లై చేసేందుకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసిన కిచ్చెన్నకి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో డబ్లుగూడ గ్రామ శాఖ అధ్యక్షులు బొర్రా దయాకర్ మరియు మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల యాదయ్య, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుకందుల సమత ప్రకాష్,నడికుడ శివమహేశ్వరం నియోజకవర్గం ఐఎన్టియుసి కార్మిక శాఖ అధ్యక్షులు ఇంద్రమ్మ కమ్మటి అధ్యక్షులు,బొర్రా జనార్ధన్ ,గ్రామ సెక్రటరీ పుష్పలత ,మరియు మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్,మరియు గ్రామ పెద్దలు మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# అపోలో యూనిర్శిటీలో పీస్ హ్యాకథాన్

- అంతర్జాతీయ శాంతి దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం

**నేటి సాక్షి ప్రతినిది చిత్తూరు :** అంతర్జాతీయ శాంతి దినోత్సవం సందర్భంగా ది అపోలో యూనివర్శిటీ మోడల్ యూఎన్ క్లబ్ ఆధ్వర్యంలో డా. ప్రతాప్ సి. రెడ్డి నాలెడ్జ్ సెంటర్‌లో పీస్ హ్యాకథాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువత సృజనాత్మకంగా పాల్గొని సమాజ సమస్యలకు పరిష్కారాలు చూపారు. కార్యక్రమాన్ని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. పోతరాజు ప్రారంభించారు. తన ప్రసంగంలో, సమాజంలో యువత తీసుకోవాల్సిన బాధ్యతను ఆయన ప్రత్యేకంగా గుర్తుచేశారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఇలాంటి రోజు జరుపుకోవడం చాలా అవసరమని అన్నారు. కేవలం సమాజంలో సమస్యలను గమనించడం సరిపోదని, వాటికి సృజనాత్మక, కొత్త ఆలోచనల పరిష్కారాలను కనుగొనడం ముఖ్యమని తెలిపారు. ముఖ్యంగా ప్రస్తుత యువత సోషల్ మీడియా ప్రభావం వల్ల సహనాన్ని, శాంతి ని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హ్యాకథాన్‌లో పాల్గొన్న టీమ్స్ "పీస్ స్టార్టప్"లా పనిచేశారు. ఆన్‌లైన్ ద్వేషం, వాతావరణ శరణార్థులు, అసహన భావం వంటి సమస్యలను ప్రతిబింధించే ఛాలెంజ్ కార్డులను ఎంచుకుని, కళ,




సాంకేతికత, క్రీడలు, విధాన ప్రచారం వంటి సాధనాలతో సమాధానాలను రూపొందించారు. ప్రతి టీమ్ మూడు నిమిషాల స్టార్టప్-స్టైల్ ప్రెజెంటేషన్‌లో తమ ఆలోచనలను పంచుకున్నాయి. కార్యక్రమం టీమ్‌వర్క్, సృజనాత్మక ఆలోచన, నాయకత్వాన్ని ప్రేరేపిస్తూ, విద్యార్థులను శాంతి నిర్మాణంలో చురుకుగా భాగస్వామ్యమవ్వడానికి తోడ్పడింది.కార్యక్రమంలో పాల్గొన్న యువత, తమ శాంతి దృష్టి, సృజనాత్మక ఆలోచనలను కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్ డా. సుధా.పి, డాక్టర్ హిమబిందూ, స్టూడెంట్ కో-ఆర్డినేటర్స్ శుభస్మితా పరిడా, సాన్యా, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# డ్రాయింగ్ , పెయింటిగ్ పై వర్కషాప్



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుపతిలోని ఇందిరా గాంధీ నేషనల్ సెంటర్ ఫర్ ది ఆర్ట్స్ రీజినల్ సెంటర్, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం సహకారంతో, సెప్టెంబర్ 22, 2025న తిరుపతిలోని జాతీయ సంస్కృత

- ఇందిగా గాంధి నేషనల్ సెంటర్ ఫర్ ది ఆర్ట్స్ మరియు జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం సంయుక్తాధ్వర్యంలో డ్రాయింగ్ , పెయింటిగ్ పై వర్కషాప్

విశ్వవిద్యాలయంలో "విజిన్ ఆఫ్ వికసిత్ భారత్ -సేవా పర్వ్ 2025" అనే అంశంపై ఆర్ట్ వర్క్‌షాప్‌ను విజయవంతంగా నిర్వహించారు సేవా (సేవ) స్ఫూర్తిని పెంపొందించడం మరియు అభివృద్ధి చెందిన భారతదేశాన్ని ఊహించడం ద్వారా కళల ద్వారా సృజనాత్మక వ్యక్తీకరణ మరియు దేశభక్తి విలువలను ప్రోత్సహించడం ఈ వర్క్‌షాప్ ముఖ్య లక్ష్యం. ఈ కార్యక్రమానికి అనేక మంది ప్రముఖులు, పురపోషకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం, వైస్ ఛాన్సలర్ ప్రొ.జి.ఎస్.ఆర్.కృష్ణ మూర్తి, పద్మశ్రీ అవార్డు గ్రహీత & రైతు నేస్తం ఫౌండేషన్ చైర్మన్ శ్రీ వెంకటేశ్వరరావు యడ్లపల్లి, సామాజిక ప్రజాస్వామ్యవాది చంద్రగిరి పుల్లివర్తి సుధారెడ్డి, నేషనల్ సంస్కృత విశ్వవిద్యాలయం అకడమిక్ డీన్ ప్రొ.రజనీకాంత్ శుక్ల మరియు రిజిస్ట్

# కేంద్ర హెూం శాఖ మంత్రి నీ కలిసిన బ్రిడ్జి జేపసీ చైర్మన్

- కేంద్ర హెూం శాఖ మంత్రి నీ కలిసిన బ్రిడ్జి జేపసీ చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్
- బ్రిడ్జి రూటు మార్చాలని వినతి

**నేటి సాక్షి, గన్నేరువరం,(బుర్ర అంజయ్య గౌడ్):** మానేరు డ్యాము పై బ్రిడ్జి రూటు మార్చి యాస్వాడ మీదుగా అదనపు నిధులు కేటాయించాలని వినతి పత్రం అందజేశారు. అనంతరం బ్రిడ్జి జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు సద్దుల బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే బ్రిడ్జి కొరకు 77 కోట్లు కేటాయించినందుకు ధన్యవా దములు తెలుపుతూ బ్రిడ్జి రూటు మార్చి మైలారం లేదా యాస్వాడ మీదుగా బ్రిడ్జి నిర్మాణం చేపట్టి అవసరమైన అదనపు నిధులు కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజలంతా బ్రిడ్జి కొరకు బండి సంజయ్ గారు చొరవ తీసుకొని 77 కోట్లు మంజూరు చేయడం పట్ల సంతోషంగా ఉన్న బ్రిడ్జి రూట్ విషయంలో అసంతృప్తి తో ఉన్నారని మైలారం లేదా యాస్వాడ నుండి బ్రిడ్జి వేయాలని మెజార్టీ ప్రజల అభిప్రాయాన్ని కేంద్రమంత్రి గారికి వివరించిన ఉదయ్



కుమార్ దేవి నవరాత్రులు జరుగుతున్న సందర్భంగా వేలాది మంది భక్తులతో మా శక్తి ఆలయంలో కోలాలంగా ఉన్న నన్ను చూడగానే పిలిపించుకొని బండి సంజయ్ గారు మాట్లాడడం చాలా సంతోషంగా అనిపించింది అన్ని ప్రజల్లో నుంచి వచ్చిన నాయకుడికే ప్రజల అవసరాలు తెలుస్తాయని అలాంటి వారే ప్రజల కష్టాలు తీరుస్తారని సంపతి ఉదయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు సొల్లు అజయ్ వర్మ పాల్గొన్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న సమతా ప్రకాష్

## పార్టీ కార్యకర్త మరణం తీరని లోటు సమత ప్రకాష్



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 22:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం అమీర్పేట్ గ్రామంలో... కాంగ్రెస్ పార్టీ మహిళ కార్యకర్త మరణ వార్త తెలుసుకున్న మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు కందుల సమత ప్రకాష్ మాట్లాడుతూ.. అమీర్పేట్ గ్రామానికి చెందిన కల్వకోలు మైసమ్మ కల్వకోల్ మైసమ్మ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అంటూ కుటుంబానికి తన వంతు ఆర్థిక సహాయం చేసి మహిళ అధ్యక్షురాలు తన మానవత్వాన్ని చాటుకోవడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో... మహేశ్వర్ మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొనడం జరిగింది

# మైనారిటీ గురుకుల విద్యార్థికి బాక్సింగ్ లో గోల్డ్ మెడల్



**జగిత్యాల టౌన్ (నేటి సాక్షి) (పూరేళ్ళ బాపు ) :** జగిత్యాల పట్టణంలోని తెలంగాణ మైనారిటీ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న అల్లకొండ హర్షవర్ధన్ కరీంనగర్ లో జరిగిన బాక్సింగ్ అండర్ 57 కేజీ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించినట్లు ప్రిన్సిపాల్ కె.మహేందర్ రెడ్డి తెలిపారు. ప్రతిభ కనబరిచిన హర్షవర్ధన్ ను,ఫిజికల్ డైరెక్టర్ అంజన్నను అభినందించారు.. ఈ కార్యక్రమంలో కళాశాల కోఆర్డినేటర్ శ్రావణ్ కుమార్, ఉపన్యాసకులు నవీన్ కుమార్,జగన్ మహేష్, తిరుపతి, నిజాముద్దీన్, కళ్యాణి, జ్యోతి, సరిత మరియు అపర్ణ తదితరులు పాల్గొన్నారు..

# లావణ్యకు బి.ఈ.ఎస్.టి ఇన్నోవేషన్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్



**నేటి..సాక్షి శంకర్‌పల్లి: సెప్టెంబర్ 22:** ఆంధ్రప్రదేశ్ లోని భారతీయ ఇంజినీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ యూనివర్సిటీ వారు శంకర్‌పల్లి పట్టణానికి చెందిన బారాది లావణ్యకు సోమవారం హైదరాబాద్ లో డాక్టరేట్ అందజేసింది. గణిత శాస్త్రంలో ఆమె సమర్పించిన ఫినైట్ ఎలిమెంట్ అనాలిసిస్ ఆఫ్ కన్వెక్టివ్ హీట్ అండ్ మాస్ ట్రాన్ ఫర్ ఆఫ్ కాపర్ ఆక్సైడ్ - వాటర్ నానోఫ్లూయిడ్ త్రూ ఛానెల్స్ విత్ గ్రూవ్ అనే పరిశోధనాత్మక గ్రంథానికి డాక్టరేట్ ప్రకటించారు. ప్రస్తుతం ఆమె బేగంపేటలో సెంట్. ఫ్రాన్సిస్ డిగ్రీ అండ్ పీజీ ఉమెన్స్ కాలేజీలో గణిత శాస్త్ర లెక్చరర్ గా విధులు నిర్వర్తిస్తుండగా బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా దుర్గామాత ప్రతిష్ఠా



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 22:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల పరిధిలోని అమీర్‌పేట్ గ్రామంలో.. ఘనంగా నిర్వహించిన శ్రీశ్రీశ్రీ దుర్గామాత ప్రతిష్ఠా పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మంత్రి,మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి వారికి గ్రామ పెద్దలు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు.ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ:-గ్రామాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో ఐకమత్యాన్ని పెంచుతాయి,యువత సంప్రదాయాలను కాపాడుతూ ముందుకు సాగాలి అని అన్నారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# జాతీయ ఉపాధి హామీ పథకం-ముమ్మరంగా పనులు చేపట్టాలి

- అధికారులకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ వి .వినోద్ కుమార్



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి :** బాపట్ల జిల్లాలో జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద ముమ్మరంగా పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లో ఉపాధి హామీ పథకం, జి.ఎస్. డబ్ల్యూ.ఎస్ సేవలు, స్వామిత్వ, స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారు లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఉపాధి హామీ పథకం క్రింద లక్ష్యం మేరకు పనులు పూర్తి చేయాలని ఆయన చెప్పారు. గ్రామ పంచాయతీలో అవసరం మేర ఇంకుడు గుంతలు మంజూరు చేయాలని ఆయన సూచించారు. ఉపాధి హామీ పథకం క్రింద వర్మి కంపోస్ట్ యార్డులు ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. జిల్లాలో వ్యవసాయ మరియు అనుబంధ రంగాలలో ఉపాధి హామీ పథకం క్రింద పనులు చేపట్టాలని ఆయన అధికారులకు చెప్పారు. జిల్లాలో స్వామిత్వ సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన అధికారులకు చెప్పారు. జిల్లాలో జి. ఎస్.డబ్ల్యూ.ఎస్ సేవలను మరింత వేగవంతంగా ప్రజలకు అందించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. జిల్లాలో జి.ఎస్. డబ్ల్యూ.ఎస్ సేవలను పెండింగ్ లేకుండా సత్వరమే ప్రజలకు అందించాలని ఆయన చెప్పారు. మనమిత్ర క్యాంపు మరియు ఆధార్ సీడింగ్ వాహనాల లక్ష్యాలను పూర్తి చేయాలని ఆయన అధికారులకు చెప్పారు. కర్లపాలెం మండల పరిషత్ అభివృద్ధిఅధికారి అభివృద్ధి పనుల అమలులో వెనుకబడి ఉన్నారని పద్ధతి మార్చుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, జి.ఎస్ బ్ల్యూ.ఎస్ కోఆర్డినేటర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# చదువుకు దూరం కాకూడదనే విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ



- అద్దంకి పరిధిలో ఇప్పటికే 3000 సైకిళ్ల పంపిణీ
- ప్రయాణ విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తలు చెప్పాలి
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

**నేటి సాక్షి,బాపట్ల జిల్లా ప్రతినిధి (అద్దంకి ) :** విద్యార్థులు దూరాభారంతోనే లేక రవాణా సౌకర్యాలు లేకపోవడంతోనే చదువుకు దూరం కాకూడదనే అద్దంకి నియోజకవర్గ పరిధిలోని విద్యార్థులకు సైకిళ్లను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. సహచర మంత్రి డీబీవీ స్వామితో కలిపి అద్దంకిలో పర్యటించిన మంత్రి గొట్టిపాటి విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేయడంతో పాటు లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ముందుగా శ్రీ ప్రకాశం, గొరకాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 400 మంది విద్యార్థినీ, విద్యార్థులకు ఇరువురు మంత్రులు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ బస్సుల కోసం నిరీక్షించడం, తల్లిదండ్రులు సూళ్ల వద్దకు వచ్చి వదిలి వెళ్లడం వంటి ఇబ్బందులు ఇకపై ఉండవు అన్నారు. సైకిల్ తొక్కితే ఆరోగ్యానికి కూడా మంచిది అన్నారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలో 6 నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు సుమారు 10,000 మందికి సైకిళ్లను ఉచితంగా అందజేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు.అన్ని పనులూ ప్రభుత్వాలు చేయలేవని స్పష్టం చేసిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ సీఎస్ఆర్ నిధులు, స్వచ్ఛంధ సంస్థలు, స్నేహితులు, దాతల సహాయంతో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. రూ.4.50 కోట్ల సీఎస్ఆర్ నిధులతో ఇప్పటి వరకు 15 భవనాలను నిర్మించినట్లు మంత్రి తెలిపారు. అదే విధంగా నెడ్ క్యాప్ సహకారంతో సుమారు వెయ్యి కోట్ల విలువయిన 2000 సైకిళ్లను విద్యార్థులకు అందజేస్తున్నామన్నారు. విద్యార్థులకు సైకిళ్లు, వికలాంగులకు ట్రైస్కూటర్ల పంపిణీతో వారంతా సంతోషంగా ఉన్నారని హర్షం వ్యక్తం చేశారు. అదే విధంగా పిల్లల్ని సైకిళ్లపై స్కూళ్లకు పంపించే విషయంలో తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు చెప్పాలన్నారు. జాతీయ రహదారుల్లో ప్రయాణం చేసేప్పుడు జాగ్రత్తగా ఉండాలని ట్రాఫిక్ సమయంలో సిబ్బంది బందోబస్తు నిర్వహించాలన్నారు. ప్రమాదాలు జరగకూడదని, ఎటువంటి ప్రాణ నష్టం జరగకూడదని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. కార్యక్రమాల్లో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు స్మార్ట్ రేషన్ కార్డ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రి సూపర్డెంట్ పై చర్యలు తీసుకోవాలి

- టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్




**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 22 :** ఆసిఫాబాద్ పట్టణం మీడియా స్వేచ్ఛను హరించిన జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి సూపర్డెంట్ పై చర్యలు తీసుకోవాలి టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ అన్నారు. జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి సూపర్డెంట్ పై చర్యలు తీసుకోవాలని సోమవారం జిల్లా కలెక్టరేట్ లో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) యం డేవిడ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో జరుగుతున్న అవినీతి భాగోతాలు బయటపడతాయని భయంతోనే ఆసుపత్రిలో మీడియా పై ఆంక్షలు విధించారని ఆరోపించారు.ఆసుపత్రిలో మీడియాపై ఆంక్షలు ఎత్తివేయడంతో టీయూడబ్ల్యూజే కలెక్టరేట్ ధర్నా ఉపసంహరించుకున్నట్లు తెలిపారు. కానీ మీడియా స్వేచ్ఛను ఆ గౌరవ పరిచి, మీడియా ప్రతినిధులను బెదిరించే విధంగా వ్యవహరించిన ప్రభుత్వ ఆస్పత్రి సూపర్డెంట్ పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాల్సిందేనని డిమాండ్ చేశారు. ఈ విషయం పై తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి కు ఫిర్యాదు చెయ్యనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్ గౌడ్ , టీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షుడు అబ్దుల్ జమీల్ , జిల్లా సంయుక్త కార్యదర్శి అబ్దుల్ హన్నన్, పాత్రికేయులు హరికృష్ణ , ఎన్ తారు , షఫీ ఉల్లా బెగ్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## డంప్ యార్డ్ తొలగించాలి

ఆసిఫాబాద్ పట్టణంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల కు ఆనుకొని ఉన్న జర్నలిస్టు కాలనీలో మున్సిపల్ అధికారులు చెత్త, వ్యర్ధ పదార్థాలు డంపింగ్ చేస్తున్నారని , వెంటనే డంప్ యార్డ్ తొలగించాలి జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) యం డేవిడ్ టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ కోరారు. పక్కనే పాఠశాల ఉండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ విషయాన్ని గమనించి వెంటనే చెత్త తొలగించాలని తెలిపారు. మున్సిపల్ ప్రత్యేక అధికారి లోకేశ్వర్ రావు తో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని అడిషనల్ కలెక్టర్ హామీ ఇచ్చారు.

# ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని సందర్శించిన ఎమ్మెల్యే

- ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని సందర్శించిన జనగామ ఎమ్మెల్యే పల్లా



**నేటి సాక్షి ,చేర్యాల: సెప్టెంబర్ 22 :** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం లోని నర్మెట గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని మాజీ మంత్రి హరీష్ రావుతో కలిసి సందర్శించిన జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి.ఈ ఫ్యాక్టరీ కేసీఆర్ ప్రభుత్వ లో ప్రారంభమై ఈరోజు రైతులకు అందుబాటులోకి తెచ్చి రైతులు ఆర్థికంగా ఎదగడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు అలాగే రైతు సంఘం నాయకులు రైతుల తరఫున కెసిఆర్ మరియు హరీష్ రావుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఘన నివాళులు స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు, బలహీనవర్గాల సంక్షేమం కోసం పాటుపడిన వ్యక్తి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డ ఘన నివాళులు అర్పించారు.

# పుట్టినరోజు వేడుకలు

గౌరీనేని డాక్టర్ రమాదేవి



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** అమర హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ మాజీ మంత్రి గల్లా అరుణకుమారి కుమార్తె గౌరీనేని రమాదేవి 61వ పుట్టినరోజు వేడుకలను అమర హాస్పిటల్ ఆవరణలో వైద్యులు సహచరుల మధ్య ఘనంగా నిర్వహించారు. చైర్మన్ గౌరినేని ప్రసాద్ దగ్గరుండి కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. రమాదేవి తల్లిదండ్రులు రామచంద్ర నాయుడు , గల్లా అరుణ కుమారి తమ ఆశీస్సులను అందించారు. ఈ కార్యక్రమంలో సీఈవో భాగ్యలక్ష్మి, పిఆర్ఓ మునినాదం, వైద్యులు వరుణ్, శాలిని, రవికుమార్, అనుపమ, వెంకట శివ కృష్ణ మునికృష్ణ విజయేంద్ర రెడ్డి, శివ పార్వతి., దివ్య., షహీర్, సరస్వతి ,సురేష్, శరత్., శ్రీధర్.,,విజయ్,హేమ కుమార్., తదితరులు పాల్గొని రమాదేవి కి తన సన్మానం చేసి పూల బొకేలు ఇచ్చి., సాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# సినీ హీరో నారా రోహిత్ ప్రత్యేక పూజలు

శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో నే ఆదివారం రాత్రి బస



**నేటి సాక్షి శంకర్‌పల్లి: సెప్టెంబర్ 22 :** రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులోగల 11వ శతాబ్దపు శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో ఆదివారం రాత్రి ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు సోదరుడు, మాజీ ఎమ్మెల్యే రామ్మూర్తి నాయుడు, కుమారుడు టాలీవుడ్ హీరో, నారా రోహిత్ ఆదివారం రాత్రి ఆలయంలోనే నిద్రించారు. సోమవారం ఉదయం నాలుగు గంటలకు లేచి ఆలయ ఆవరణలో స్నానమాచరించి, బ్రహ్మ ముహూర్తంలో స్వామి వారికి అర్చకులు సాయిశివ, ప్రమోద్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఆలయ ఛైర్మన్ గోపాల్ రెడ్డి, హీరోను స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. హీరో రోహిత్ మాట్లాడుతూ మరకత శివాలయంలో అభిషేకాలు చేయడం నా అదృష్టంగా భావిస్తున్నానని, చల్లని వాతావరణంలో ఆలయ పరిసరాలు బాగా ఉన్నాయన్నారు. మరల సమయం చూసుకుని కుటుంబ సభ్యులతో మరకత శివాలయానికి వస్తానని పేర్కొన్నారు.

# క్రీడలతో పోటీ భావన పెరుగుతుంది.



**నేటి సాక్షి ( పూరెళ్ల బాపు ) జగిత్యాల టౌన్ :** జగిత్యాల బీ జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా క్రికెట్ అండ్ బ్యాటమైంటైన్ పోటీల్లో విజేతలుగా నిలిచిన పోలీస్ టీమ్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సోమవారం అభినందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ....క్రీడలు మన శారీరక ఆరోగ్యానికి బలాన్ని అందించడమే కాకుండా, మానసిక ఉల్లాసన్ని కలిగిస్తాయి అని అన్నారు. క్రీడాలతో మనలో పోటీ భావన పెరుగుతుందని అలాగే సహచరులను ప్రొచాహించే స్ఫూర్తి కూడ వస్తుందని అన్నారు.

# ఘనంగా మండల కేంద్రంలో దుర్గ మాత ప్రతిష్టాపన



**నేటి సాక్షి గన్నేరువరం (బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం మండల కేంద్రంలో సన్ షైన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గాదేవి మాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం రోజున అమ్మవారిని ప్రతిష్టించారు. అనంతరం సన్ షైన్ యూత్ సభ్యులు మండల గ్రామ ప్రజలందరికీ దుర్గదేవి ఆశీస్సులు నిండు నూరేళ్లు ఉండాలని కోరారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
23 సెప్టెంబర్2025
17

# జీఎస్టీ తగ్గించడం..పేద ప్రజలకు ప్రయోజనం

## చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి



**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో మీడియా సమావేశంలో పాల్గొన్న ఎంపీ ఎంపీ కామెంట్స్ గతంలో ఎక్కువ జీఎస్టీతో వ్యాపారస్తులు జీఎస్టీ ఎగ్గొట్టే వారు జీఎస్టీ తగ్గించడంతో ఎగ్గొట్టే వారు సైతం జీఎస్టీ చెల్లిస్తారు.జీఎస్టీ తగ్గించడంతో కొనుగోలు దారులపై భారిగా భారం తగ్గుతుంది ఈ జీఎస్టీతో రాష్ట్రాల ఆదాయం తగ్గుతుందని...అయితే కొనుగోలు దారులు పెరిగి మరింత ఆదాయం పెరుగుతుంది. జీఎస్టీ తగ్గింపును ప్రతి ఒక్కరికీ తెలిసేలా మీడియా ప్రయత్నం చేయాలి. ప్రతి దాంట్లో రాజకీయాలు చేయడం మానుకొవాలి... జీఎస్టీ తగ్గించడంతో ప్రజలు సంతోషంగా ఉన్నారు. కొన్ని శక్తులు కుల, జాతి విభజన చేసేందుకు కుట్రలు పన్నుతున్నారు నార్తిండియన్.. సౌత్ ఇండియన్ పేరుతో తప్పుదారి పట్టిస్తున్నారు.వారి మాటలను నమ్మి ఎవరు ఆందోళన చెందవద్దు జీఎస్టీ తగ్గించడంతో ఎదానిపై ఎంత తగ్గిందో ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించిన ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దిశా కమిటీ మెంబర్ వడ్ల నందు, శివరాజ్, పండు గౌడ్, తాండూర్ నియోజకవర్గ బిజెపి అధ్యక్షులు రమేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ సత్తా చాటాలి



## మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ పట్టణంలోని తన నివాసంలో కోట్ పల్లి మండల ముఖ్య నాయకులతో సమావేశమైన వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ . ఈ సమావేశంలో భాగంగా ప్రతి బీఆర్ఎస్ పార్టీ నాయకుడు స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని, ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బీ ఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ఒక సైనికుడిలా పని చెయ్యాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కోట్ పల్లి మండల బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సుందరి అనిల్ సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, ఏ ఎం సి మాజీ వైస్ చైర్మన్ దశరథ్ గౌడ్ వైస్ ఎంపీపీ ఉమాదేవి నర్సింలు, నాయకులు నర్సింలు, మండల యువజన విభాగం అధ్యక్షులు కొండల్ రెడ్డి మండల మైనార్టీ విభాగం అధ్యక్షులు హాజీ మస్తాన్, ఎస్ సి విభాగం అధ్యక్షులు లక్ష్మణ్, బీసీ విభాగం అధ్యక్షులు గొడ్డలి మల్లయ్య మండల జనరల్ సెక్రెటరీ,హుస్సేన్,సోషల్ మీడియా అధ్యక్షులు ప్రవీణ్ మాజీ సర్పంచ్ మల్లారెడ్డి నాయకులు,అరుణ్ పాల్గొన్నారు.

# వైద్య శిబిరానికి విశేష స్పందన




**నేటిసాక్షి : జగదేవపూర్ సెప్టెంబర్ 22 :** స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం జగదేవపూర్ మండలంలో తిగుల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరానికి గ్రామస్తులతో పాటు పలు గ్రామాల ప్రజలు, రోగులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. వైద్య శిబిరంలో ఎనిమిది రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రి వైద్యుడు రాజశేఖర్ మాట్లాడుతూ వైద్య శాఖ ఆదేశాల మేరకు తిగుల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. వైద్య శిబిరంలో పిల్లలకు, మహిళలకు, చర్మ వ్యాధిగ్రస్తులకు, కంటికి సంబంధించిన పరీక్షలు, చెవి, ముక్కు, గొంతు, పళ్ల, మానసిక సంబంధిత వైద్య పరీక్షలతో పాటు జనరల్ వైద్య పరీక్షలు చేశామని తెలిపారు. వైద్య పరీక్షలు నిర్వహించి ప్రతి ఒక్కరికి ఉచితంగా మందులను పంపిణీ చేసినట్లు వివరించారు. వైద్య శిబిరానికి సుమారు 300 మందిపైగా హాజరైనట్లు చెప్పారు. కార్యక్రమంలో వైద్యులు హిమాబిందు, మహేష్, శ్వేతారెడ్డి, రాకేష్, కళ్యాణ్, హారిక, సంధ్య, తిరుపతిరెడ్డి, స్టాలిన్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పొద్దు పొడవకముందే అందుబాటులో చుక్క

- **పల్లెల్లో బెల్టు జోరు**
- **పేరుకు కిరాణం..లోపల మద్యం అమ్మకాలు**
- **పట్టించుకోని ఎక్సైజ్ శాఖ అధికారులు**
- **మామూలుగా తీసుకుంటున్న అధికారులు**
- **జోరుగా కల్తీ కల్లు విక్రయాలు**



**నేటిసాక్షి : జగదేవపూర్ సెప్టెంబర్ 22 :** జగదేవపూర్ మండలంలో పెద్ద గ్రామం. ఆ ఊరిలో సుమారు ఐదు వేల వరకు జనాభా, వెయ్యికి పైగా కుటుంబాలు ఉన్నాయి. ఈ గ్రామంలో బెల్టు షాపులు సుమారుగా ఇరవైకి పైగా ఉన్నాయంటే అతిశయోక్తి కాదు. కొన్ని బెల్టు దుకాణాలు కిరాణం దుకాణంలో కొనసాగుతుండగా, మరికొన్ని మాత్రం బెల్టు దుకాణాలనే నడుపుతున్నారు. మంచి నీళు దొరకని గ్రామమైన ఉండవచ్చు కానీ మద్యం దొరకని ఊరు మాత్రం లేదు. ఇది ఒక గ్రామ పరిస్థితి కాదు మండలంలోని అన్ని గ్రామాల్లో ఇదే పరిస్థితి. పట్టించుకోవాల్సిన అధికారులు తమకేమీ తెలియనట్లుగా వ్యవహరిస్తున్నారు. జగదేవపూర్ మండలంలో మొత్తం 29 గ్రామాలు ఉన్నాయి 4 వైన్స్ దుకాణాలు ఉన్నాయి. జగదేవపూర్ మండల కేంద్రంలో మూడు వైన్స్ దుకాణాలు, కొండపోచమ్మ వద్ద మరో వైన్స్ ఉన్నది. కాగా వైన్స్ ల నుండి బెల్ట్ షాపు నిర్వాహకులు ప్రతిరోజు మద్యం ఆటోల ద్వారా లేదా బైక్ ద్వారా తీసుకెళ్లి గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారు. ఒక కోటర్ పైన బ్రాండ్ ను బట్టి 20 నుండి 50 రూపాయల వరకు అధికంగా వసూలు చేస్తున్నారు. దీంతో మద్యం ప్రియుల జేబులు గుల్ల అవుతున్నాయి. కొన్ని గ్రామాల్లో పొద్దు పొడవుకముందే బెల్ట్ షాపులు తెరుసుకుంటున్నాయి. మద్యం ప్రియులు ఉదయమే చుక్కేసి అనారోగ్య బారిన పడుతున్న సందర్భాలు చాలానే ఉన్నాయి. మద్యం పచ్చని సంసారంలో చిచ్చులు పెడుతుందని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో గ్రామాల్లో బెల్ట్ షాపులను మూసివేస్తామని హామీ ఇచ్చారు కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయడంలో శ్రద్ధ చూపడం లేదని ప్రజలు మహిళలు ఆవేదన వ్యక్తం ఆరోపిస్తున్నారు. ఆటు ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఇటు సంబంధిత శాఖ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో బెల్టు దుకాణాల నిర్వాహకుల విక్రయాలు మూడు పువ్వులు ఆరుకాయలుగా వర్ధిల్లుతుంది. కాగా సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రతినెల బెల్టు షాపులను తనిఖీలు చేస్తున్నట్లు చెబుతున్నారు. కానీ ఎక్కువ సంఖ్యలో కేసులు చేసిన దాఖలాలు లేవని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఆ శాఖ అధికారులపై పలు రకాల ఆరోపణలు వినిపిస్తున్నాయి. అలాగే మండలంలోని కల్తీ కల్లు విక్రయాలు కూడా జోరుగా కొనసాగుతున్నాయి. ఒక గ్రామంలో నీళ్లలో వివిధ మత్తు పదార్థాలు కలిపి తయారుచేసి కల్లును ఆటోల ద్వారా ఇతర గ్రామాలకు సరఫరా చేస్తున్నారు. జగదేవపూర్, ఇటిక్యాల, తిగుల్, తిమ్మాపూర్ తదితర గ్రామాలలో కల్లు విక్రయాలు జోరుగా కొనసాగుతున్నాయి. ఓవైపు మద్యానికి బనిసై మరోవైపు కల్లుకు బనిసై ప్రజలు ఆరోగ్య బారిన పడుతున్నారని ఆయా గ్రామాల ప్రజలు మహిళా సంఘాల సభ్యులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఆటో బోల్తా...పది మందికి గాయాలు,



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి: ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జగిత్యాల రూరల్ మండలం హనుమాజీపేటలో ఆటో బోల్తా పడింది ఆటోలో మొత్తం 13 మంది ప్రయాణిస్తున్నారు.ఈ ప్రమాదంలో మహిళలకు గాయాలయ్యాయి.వెంటనే క్షతగాత్రులను జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఇద్దరి పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ కు తరలించినట్లు సమాచారం. గాయపడిన వారు పొరండ్ల బాలపెల్లి గ్రామానికి చెందిన వారుగా తెలుస్తోంది.వీరంతా జగిత్యాల పట్టణంలో దుర్గాదేవి శోభయాత్రకు వస్తుండగా హనుమాజిపేట లోకి రాగానే ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి అదుపుతప్పిన ఆటో మూడు పల్టీలు కొట్టినట్టు స్థానికులు చెబుతున్నారు.

# దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్



**నేటి సాక్షి మిర్యాలగూడ రూరల్ సెప్టెంబర్ 22 :** మిర్యాలగూడ మండలం యాదగిరి పల్లి గ్రామంలోని దుర్గా మాత దేవాలయం నందు దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం మొదటి రోజు ఉత్సవంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ దేవీ నవరాత్రి ఉత్సవాలను నియోజకవర్గం ప్రజలు శాంతి సామరస్యంతో జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాయం ఉపేందర్ రెడ్డి గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వరి పొలాలను పరిశీలించిన ఏఓ వాణి



**నేటి సాక్షి పాలేరు , సెప్టెంబర్ 22:** కూసుమంచి మండలం ఎర్రగడ్డ తండా శివారు గ్రామం దుబ్బతండా గ్రామాలలో మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి సోమవారం వరి పొలాలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రస్తుతం వరిలో బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు ఆశిస్తున్నట్లు గమనించడం జరిగిందనీ, తెగులు ఆశించినప్పుడు ఆకుల పైన పసుపు రంగు మచ్చలు ఏర్పడి, అంచుల వెంబడి అలల మాదిరిగా ఎండిపోవడం జరుగుతుందనీ, ఈ తెగులు లక్షణాలు గమనించిన వెంటనే పైపాటుగా నత్రజని ఎరువును వేయడం తాత్కాలికంగా నిలిపివేయాలనీ సూచించారు.ఈ తెగులు పూర్తిగా నివారించడానికి ఎలాంటి మందులు లేవు అని రైతులు గమనించాలనీ, ఈ తెగులు లక్షణాలు తొలిదశలో గమనించినట్లైతే కొంతవరకు వ్యాప్తిని నివారించడానికి ప్లాంటమైసిన్ లేదా పోషమైసిన్ 0.2 గ్రా లేదా అగ్రీమైసిన్ 0.4 గ్రా లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలనీ సూచించారు. అలాగే వరి పంట పూతదశలో ఉన్నప్పుడు కాపర్ శిలీంధ్రనాశినులను పిచికారి చేయరాదనీ,ముఖ్యంగా ఈ తెగులు సమగ్ర యాజమాన్య చర్యలలో భాగంగా అఖరి దఫాగా పొటాష్ ఎరువును ఎకరానికి 15-20 కిలోలు వేయాలనీ, పొలంలో పాత నీరు తీసి కొత్తనీరు పెట్టడం చేపట్టాలనీ ,ఈవిధంగా చేయడం ద్వారా ఈ తెగులును అరికట్టవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.